
REGISTER No. M. 1118. చందా సం॥ 1-కి రూ. 24-0-0. విడిపత్రిక 1-కి 0-1-6.





ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. 3|90|2 Telephone No. 2544

సంపుటము ౧౭ Vol. 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 21-వ తేదీ మంగళవారము
MADRAS, TUESDAY, 21th JANUARY 1930.
శ్రీ శుక్లనామ సంవత్సర పుష్యమాస బహుళ సప్తమి

సంచిక ౨౪౫ No. 245

చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరినెల 21-వ తేది మంగళవారము

1. ధాన్యములు.

బియ్యములు			
ముడుము బియ్యము ,, వ 45 కలవి రు 12 8 0		13 4 0	
కుసుములు ,, డిటో 42	,, 13 8 0	14 0 0	
కిచ్చిలి ,, డిటో 46	,, 16 0 0	17 0 0	
రాయలు రా. 164 బస్తా 1-కి	,, 11 0 0	12 00	
మద్రాసు ,,	,, 19 0 0	20 0 0	

2. ధాన్యము పప్పులు

కందులు బస్తా 1-కి ర 208	,, 16 0 0	10 7 0
పెసలు ,, డిటో	,, 17 0 0	19 0 0
సెనగలు ,, డిటో	,, 14 0 0	16 0 0
మినుములు ,, డిటో	,, 17 8 0	18 0 0
ఉలవలు ,, × 195	,, 8 4 0	8 8 0

3. నూనెవస్తువులు

కొబ్బరినూనె రా 1-కి	,, 110 0 0	118 0 0
వేరుశెనగ ము 1-కి	,, 14 0 0	19 0 0
నువ్వులనూనె రా 1-కి	,, 41 0 0	43-0-0
వేరుశెనగనూనె గానుగ రా 1-కి రు.95 మిల్లునూనె 92		
ఆముదము రా 1-కి	101 0 0	103 0 0

4. చిల్లరవస్తువులు

పాలకట్టు రా 1-కి	108 0 0	110 0 0
ధనియాలు ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరు) రా 1-కి	98 0 0	112 0 0
ఉల్లిపాయలు ,, రా 1-కి	28 0 0	42 0 0
ముద్దపాయకాలిన ... మణుగు 1-కి రు 40	45	
బెల్లము రా 1-కి	రు 28 0 0	49 0 0
ఆవాలు ,, బస్తా 1-కి	,, 24 1 0	24 4 0
చింతపండు రా 1-కి	,, 28 0 0	38 0 0

5. ఇతరము

కర్పూరము రా 1-కి	,, 80 0 0	81 0 0
...	,, 28 0 0	31 0 0
పత్తి	,, 28 0 0	31 0 0

6. నూలు

నెం 20 తెల్ల సీనాంబరా టి	రు 7 12 0
నెం 6 ,, కలారి	,, 4 9 0
నెం 24 ,, లాలి	,, 5 10 0
నెం 40 జార్జి 10 బె	,, 10 0 0
నెం 20½ రెడ్ జెడ్	,, 6 14 0
నెం 40 లాలి	,, 8 14 0
నెం 4 రెడ్డి ఐ టీ	,, 4 6 0
44 కాంటో	,, 5 2 8

7. లోహములు

కంచు 100 తులం 1-కి	రు 50 8 0	రు 52 0 0
ఇత్తడి తులం 1-కి	,, 21 18 0	22 00
వెండి 1-కి		18 8 7
ఇత్తడి రా 1-కి	,, 245 0 0	247-0-0
ఇనుము రా 1-కి	,, 330 0-0	332 0-0

8. బంగారము

ఆర్జి తేలు ... బంగారము

తులా 1-కి ...	47 0 0
,, ... 1 59	1 30 0
,, 14 ...	1 10 6
,, 25 ...	1 9 0
,, ...	1 2 8
,, 1 ...	1 9 0
కర్పూరం ... (ఒక్కటికి)	4 4 0
... 3 2	1 0 0
8 5 4	1 2 0

చూడామణి

గ్రంథకర్త పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు, పిఠాపురము

ఇది పంతులుగారిచే వ్రాయబడిన 18వ నాటకము. చరిత్రాత్మకము. అనేకములగు కలవు. ఇందు శ్రీ రాజ్యమునకు రాణియగు పద్మావతి ప్రధానపాత్ర. కార్తికాదిపతియగు విన యాదిత్యుడు కథానాయకుడు. విజయాదిత్యుడు దిగ్విజయమునకు బయలుదేరి తన అధిపత్యము నంగీకరించ ... ము కావలెనని పద్మావతికడకు దూతనంపెను. ఆమె పరాధీనత ... నిరాకరించెను ... మంత్రి ... సేనా ... దుర్గమును ... వేసి ... నిర్మించి ... సేనలతో ... వచ్చి వారు ... భావించి వారికి ... ఆ రాణి ... సుఖముగా ముగిసినది. ఇందు మహారాణి ... ప్రకటనీయము లు. వెల రు 0-12-0 అణాలు.

మాలతీమాలనాటకము

గ్రంథకర్త పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు, పిఠాపురం

ఇది పంతులుగారిచే వ్రాయబడిన 20 వ నాటకము. ఇది నాలుగంకములు గల సన్నినాటక. శ్రీ పిఠాపురము యువరాజా గారి వివాహమహోత్సవమున ప్రదర్శింపబడుటకై వ్రాయబడెను. గాన నిది శ్రీయుత రాజాగారికే కృతి యియ్యబడెను. ఇది యొక శృంగార రసప్రధాన నాటకము. అనురూపసౌందర్యవంతులును ... ప్రేమపాశ ... వారి ... వివాహము చేయుటయే యిందలి కథాభాగము. దీనిని ఒక రూపాయి. రాయసం ... మహారాజు జగన్నాథ ప్రభువు ... చంద్రశేఖరరావు పతుకు, వర్తకం కలదు.

వేదము వేంకటరాయశాస్త్రిగారి గ్రంథములు

మేఘసందేశము వ్యాఖ్యతో	రు. 2-8-0
ఆముక్తమాల్యద వ్యాఖ్యతో	,, 8-0-0
శృంగారనైషధము ,, ,,	,, 6-0-0
ప్రతాపరుద్రీయనాటకము	,, 1-4-0
నాగానంద నాటకము	,, 1-0-0
... చూడామణి 9 ఉల్లాసములు	,, 1-0-0
... 8 ...	,, 6-0-0

కొల్లాయమయోమారు: వేంకటరాయశాస్త్రి, 4 మల్లీ కేశ్వ కేల్ఫి. జి. టి. మద్రాసు. అని వ్రాయవలెను.

శ్రీ సనాతన గ్రంథమాల

శ్రీ రామాయణసారము, శ్రీ నిరోషధరత్నావళి, శ్రీరామ కృష్ణ ... పోషించు ... ఇది ... గ్రంథములు ... వాడుకలు.

ఒక్కొక్కటి 50 పుటలకు తగ్గని పుస్తకములు రెండేసి నెల లకొకటి ప్రకటింపబడును.

సంవత్సరమునకు 800 పుటలకు మైగా గల అమూల్యములు. సంవత్సరచందా, పోస్టేజి సహా రూ. 1—0—0

1 ప్రచురణము. కృష్ణాష్టమి తత్త్వము (శ్రీరామ తీర్థ స్వామి ... యిది)

2 ప్రచురణము. మృత్యుంజయము (గొర్రెలక్ష్మ ... రము)

మొదటి గ్రంథము ... ప్రతులు ... పాయి, ... ఉండుటకు ... లకు ... వేయబడును.

నమూనాకొరకు ఒకొక్కటికి 0-2-6 ... పంపిన బడుయువ్వును.

శ్రీ సనాతనగ్రంథమాల మేనేజరు, శ్రీరామ ... via ... కర్నూలు జిల్లా.

శ్రీశైలయాత్ర

పెద్దచెరువు సత్రము

శ్రీశైల మాంధ్రదేశమునందు పురాతనమైన సుప్రసిద్ధ క్షేత్రము. శ్రీశైలయాత్ర చేయుటకు ప్రజలు అరణ్యముల మధ్యగా ప్రయాణము చేయవలసిన విధము యాత్రకు చేసిన వారలకు విదితము. అరణ్యమార్గమునందు యాత్రికులు అన్నము నీరు లేక చాల శ్రమపడుచుండుట. అట్టి శ్రమను కొంతవరకు నివారించుటకు శ్రీశైలముకు దక్షిణద్వారమార్గమునందు న్న పెద్దచెరువు దగ్గర బ్రహ్మశ్రీ గాడేపల్లి అప్పయ్యశాస్త్రి గారను వారిచే కట్టబడి ... అన్నసత్రము పెట్టి యాత్రికులకు సకలోపచారములు చేయుచున్నారు. పదిమైళ్ళ నడచి 12 గంటలకు యాత్రికులు పెద్దచెరువు చేరునప్పటికి ఆకలి బాధతో ... వారికి ... చెంబెడు నీళ్ళు ఇచ్చె ... వారు నిజముగను పుణ్యాత్ములు. ఆకలిచే మలమలమాడుచు వచ్చినవారు శ్రీమంతులైనను అరణ్యమధ్యమును చేయగల దేవ యున్న ... అట్టిస్థితిలో అన్నదానము చేయువారి సంతృప్తి ... ధర్మకర్తలు ... పుణ్యాత్ములు యథాశక్తిని సహాయముచేసి అన్నదానపుణ్యమును కట్టుకొనుట పర మార్గము. సహాయము చేయదలచిన ధర్మాత్ములు క్రింది చిరునామకు వారి సహాయమును పంపుటకు కోరుచున్నాము.

గాడేపల్లి - అప్పయ్యశాస్త్రి,

ఆత్మకూరుపోస్టు, కర్నూలుజిల్లా.

నోటీసు

బెజవాడ గాంధీనగరములో నివేశనస్థలములు

పుల్లయ్యగారు ఎస్టేటువారికి చెందిన ... నస్థలములు సుమారు రు 8-0 లు ... మైళ్ళ ... వేలము ... 20-1-30 తేదీమొదలు ప్రతి దినం ఉదయం 7 ఘంటలమొదలు 11 ఘంటలవరకు, సాయంత్రము 4 గంటలమొదలు 6 ఘంటలవరకు ... వేలం వేయబడును.

ముఖ్యగమనిక:— ఇతర వివరము లు తెలిసికొనగోరు వారు, దేవగిరి ... కృష్ణమూర్తిగారు, ... బెజవాడ వద్ద తెలిసికొనవచ్చును.

పుల్లయ్యగారు ఎస్టేటు, } అంగర లక్ష్మీపతిరావు,

మే ... } కెర్ సర్ అపీసరు.

మలేరియా

ఇకను భయములేదు! ... భయములేదు!!

... ... రోగములకు ...

... గలదు. ... ఏనుమాటలకు ... అమృత ... మందు. ... డాక్టరులు ... రకరకముల ... ఇవి ... మాత్రము ... నివారణము!! ... 10 మాత్రలు రు. 1-0-0. 50 మాత్రలు రు. 4-0-0.

99-1 దగ్గు మాత్రలు 211

ఒక్కొక్క మాత్రకే గుణము! ... రు. 1-0-4 ... వివరములకు ...

2 బాలసుధ (రిజిష్టర్డు)

మద్రాసు, వరంగల్, బెజవాడ, మొదలుపట్టణములయందలి ధర్మవైద్యశాలలయందు సుమారు 10 వేలమంది పసిబిడ్డలకు వాడబడి అమోఘమైన గుణము నిచ్చియున్నది. ... సీసా 1 కి రు 1-0-0. 135

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి, బెజవాడ.

...తణుకు తాలూకా ఆదిమాంధ్రుల మహాసభ

మారుటేరులో 11 తేదీని జరుగుట

అధ్యక్షులు

కొట్టుముక్కల వెంకన్నగారి ఉపన్యాసము

మనస్థితి

ఈశ్వరసృష్టిలో మనము కడుహీనులుగా నెంచబడుచున్నాము. హిందూమతమునందు కలియుట్టుకొని యిరుగుటకును మనమును మానవులమే అనిపించుకొనుటకు వాక్కు లేనివారమై యున్నాము. మన మొనర్చిన పాపమేమి? మనలో ననేకులు తిన తిండి కట్టుబట్ట వుండ నిల్లు లేక అన్నమో రామచంద్రా యని అహోరాత్రములు పరితపించువారు అనేకులు కలరు. ఇందువిషయమై మనము విలపించిన ప్రయోజనము లేదు. మన పూర్వప్రదేశము స్మరించుకొని గర్వింపవచ్చును గాని అంతమాత్రముతో మన అభివృద్ధి కలుగజాలదు. అభివృద్ధిగాంచుటకు రెండే మార్గములు గలవు. మనలను నాశము చేయుచున్న సాంఘిక దురాచారములను రద్దు చేయవలయును. మేడిపండువలె మంచివారమువలె ఇతరులు మనలను హింసించుచున్నారని చెప్పిన నమ్మరు. ఏపనికి బడితే ఆపనికి ఒకపర్యాయము దుముకునది మన సంఘము. పర్వతమును రాతిబండలను పిండిగా చేయుచు బలము గల మన సంఘము పిరికిపందలై బానిసలై యితరులచే ఆగ్రహించబడుచున్నా రనుటలో వాడు విశ్వాసము లేదు. 1 మనలోనుండు మద్యపానదురభ్యాసములను, 2 శుభాశుభ కార్యములందు చేయు దుబారాఖర్చులను కట్టిపెట్టుడు. అవియే మన కొంపలను గూల్చి నాశనము చేయుచున్నవి. మీకు వచ్చిన ఆదాయముతో ఇట్టి కార్యములను కొనసాగించికొనుడు. హిందూ మతములో బహుకాలమునుండి వున్నప్పటికి మనలను వారు తమ యిష్టము వచ్చిన పేర్లతో పిలుచుచున్నారు. దుసలము మాలలని పంకరలని అంటరానివారని యుట్టరనివాళ్లు మని పెద్దకులమువారు ఆరి కొన్నాళ్లు పంచములనిరి. నేడు వారి కృపచేత ఆదిమాంధ్రుల మాచున్నారు. పేరు పేరుగ చెప్పితే గవర్నమెంటు అట్లు పిలుచుచున్నారు. నిజము విచారించిన ఈ పేర్లలో సంబంధించినది లేదుగా యీ దేశమునకు ఆదిమవాసులము. ఈ దేశమును మొదట పాలించినది మనము. మనయొక్క పూర్వచరిత్ర ఎరిగిన వారికి చెప్పనక్కరలేదు. మనము యిశ్వరుని ప్రథమ సంతానమనియు కొన్ని కారణములవలన శాపగ్రస్తులమైతిమనియు పురాణములు చెప్పుచున్నవి. ఈశ్వరసంతానమగుటచే మన పుట్టుక శబ్దము హిమాలర్, హిమాలయ నివాసులు అను శబ్దమే పెద్దమాలయను శబ్దముగా కరింపబడి వాడుకలో నుండుటయే గాక హిమగిరినివాసియగు ఈశ్వరుని కంఠమున ధరించిన కంఠమాలయును గౌరవపదమునకు దిగజారుటచేతను పూర్వము హిమాలయ దేశమున నివసించి, ఆప్రాంతమును పాలించిన మాలమహర్షి రాజాయను బిరుదుపొందిన హిమగిరి క్షత్రియులు అని శాస్త్రరీత్యా సొప్పుచున్నవి.

లింగాబట్టెయములో వ్యాసకులనిరి అనగా వ్యాసాలకిల సంతానమనిరి. స్వపాకుడనగా క్షత్రియునకు పుట్టెను. క్షత్రియునివాడు క్షత్రియస్త్రీకి పుట్టెను. మనము క్షత్రియస్త్రీకే జన్మించినవార మగుటచేత సూర్యచంద్రవంశస్థుల మూలపురుషుడైన, వేదవ్యాసులవారు, మనపితామహుడు వారి జననీ జనకులు, సత్యవతి పరాశరుడు మనవలకులు వీరి సంతానమైన కురు పాండవులు చంద్రవంశస్థులు మనక్షత్రియమాతయైన కుంతీదేవిని ఉత్సవములద్వారా జ్ఞప్తికి తెచ్చుచున్నాము. పూర్వము వారిచ్చేంద్రుని కాశీపట్నములో కొనువారు లేకపోలేదు గాని క్షత్రియుడిగను యుక్తయుక్తులు కొన్న ఎట్టి యిక్కట్టులు పెట్టినోయిగ, వనకులసుడు అయిన రుద్రభూపతిరాజును, మన పితామహుడైన విశ్వామిత్రులవారు ప్రేరేపించిరి. పూర్వము కేరళ, చోళ, కీటక మొదలగు దేశములేలిన బ్రాహ్మణ మంత్రులను ఏర్పరుచుకొనిన ప్రఖ్యాతి పురుషులు, సింధానిధులును అనువారు మహారాజులు, ఛత్రపతి శివాజీ మహారాజులయొక్క అత్యంత ప్రేమాస్పదులై రాయిగడ దంపలిపురము జయించి, మహా శూరాగ్రేసరుడని వాసికెక్కిన శివాజీ మన కులజుడు పరాశర వాల్మీకాది ఋషులనున్నూ, పన్నిద్దరాళ్వార్లలోని తిరుప్పాణి శూళ్వార్లు మంగత్యాళ్వార్లు అనుమహాభక్తులకునిలయమై అనంతకీర్తి, అనసూయ, మొదలగుపతివ్రతాశిరోమణులకు ఆకరమై ప్రపంచమునకు ఆదర్శపూర్వకముగా నుండునది మన సంఘముగాన సోదరులారా! అట్టి పౌరుష శౌర్యములు వహించుటకు పూర్వులకు తగుకు మనముతగము. ఏలయన మన పూర్వులకుగల పాతివ్రత్యము కవిత్వము శౌర్యము ఏకమత్యము జ్ఞానము, సత్ప్రవర్తన దేశాభిమానము జాత్యభిమానము నేడు మనలో నశించినది. వీరి సంతతులమై చిన్న శాఖలుగల పరగాను మల నవలంబించు వారలమై విద్యాహీనులమై పరస్పర విరోధులమై, కడు ప్రాగుదోరులమై దైవమును మరచి, పాప భీతి లేనివారమై చెడిపోయి యున్నాము. మనజాతి వేల్పుంచినది. ఆంగ్లజాతి నాయకులందరు మన సంస్కారమునకై పాటుపడుచున్నారు. దొరతనమువారు మన కళాశాలలలో ప్రత్యేక వాక్కులనిచ్చి అపారమైన సేవ చేయుచున్నారు. దొరతనము వారు మనకొరకు లేబరు డిపార్టుమెంటును నెలకొల్పి యున్నారు. శాసన సభలలో ప్రత్యేక నామినేషనులు దయచేసిరి. రహదారులలోను బావులు సత్రములు, పాఠశాలలు మొదలగు సర్వజనోపకారములగు సంఘములలోనను ప్రవేశించుటకు వారి సైంకరము అభినందించుచున్నారు. హిందూసంఘము లెక్కలేని నిగ్రహములగా మున్నను, అన్నిజాతులకంటె మనము ఏమియాతక తిరుగ పందు లేక, అస్పృశ్యులుగా నెంచబడుచున్నాము. ఇతరులతోపాటు తిరుగవలయునంటే నిన్న ఏకమత్య సంఘములు నెలకొల్పి ద్వేషాలు తగాయిదాలు మాపుచేసి, ఏకమత్యముతో వేరుపురుగులను కృత్రిమములుంకములను తీసివేయవలెను. ఆదిమాంధ్రసంఘము లభివృద్ధిగాంచవలెను సంఘములద్వారా కొంతనిధి ప్రోగుచేసి పాఠశాలలకు విద్యావంతులుగా చేయవలెను. మనము తరచుగా జిల్లాసభలు తాలూకాసభలు చేయుచున్నాము. మనపశ్చిమగోదావరిజిల్లా ఆదిమాంధ్రసంఘము నెలకొల్పి రిజిష్టరీ చేయించి అన్నివిధముల మనజాతి యింత అభివృద్ధిలోనికి వచ్చుటకన మనముందరమును మేల్కొలుపుటకును, ముఖ్యకారకులైన మన జిల్లా సంఘాధ్యక్షులును పశ్చిమగోదావరిజిల్లా విద్యాశాఖాధికారియు సంఘాధ్యక్షులును, మన నాయకశిఖామణియునగు, ఎల్లారాజు శ్రీ ఇయ్యనుగారి వరాలశెట్టి దేశంముదుగారిని అభివందించుచున్నాము. మన ఆదిమాంధ్రుల అభివృద్ధికొరకు అఖండమైన ప్రబోధము చేయుచున్న మారాజా శ్రీ మెల్లంకి కృష్ణమూర్తి పంతులుగారు అపారమైన దీనసేవ మహునజాలము వీరితోపాటు మన జిల్లా సంఘ కార్యదర్శిగారగు, శ్రీయుత రాయుడు గంగయ్యగారు మనకొరకు పాటుపడుచున్నారు. వీరికి మనజాతి నిమిత్తము సేవచేయు సంఘ నాయకులకు మన సంఘనాయకులకు నా హృదయ పూర్వక వందనము లర్పించుచున్నాను.

శ్రీకృష్ణాశ్రమము, గుంటూరు

శ్రీకృష్ణాశ్రమము [illegible] ఆంధ్రపత్రికా రాజములో కొంతకాలమునుండి అప్పుడప్పుడు ప్రకటింపబడిన విషయములు [illegible] గుంటూరు [illegible] సంగతులు [illegible] తెలియుట [illegible] విషయములు [illegible]

బహుకాలమునుండి [illegible] 198 సంవత్సరమున నేను తెనాలి తాలూకా [illegible] గ్రామమున [illegible] హనుమంతరావుగారు [illegible] నేను చాలా సంతోషించి [illegible] సాహాయ్యము చేయు [illegible] 100 [illegible] శ్రీకృష్ణాశ్రమము [illegible] 1925 లో నేను [illegible] గుంటూరులో [illegible] శ్రీ [illegible] 1925 లో [illegible] గుంటూరు [illegible]

1927 లో నేను [illegible] గుంటూరు వచ్చి [illegible] హనుమంతరావుగారు వచ్చి ఈ యుద్యమములో [illegible] డిసెంబరు [illegible]

తరువాత హనుమంతరావుగారు [illegible]

అంగీకరించినట్లు తోచినది. "ఆశ్రమవాసులకు కేవల విద్యయే గాక పారిశ్రామిక విద్య నేర్పుట యత్యావశ్యకము. అవకాశమును బట్టి మృదంగము, కమ్మరము, చిత్రముపని, వ్యవసాయము మొదలగు ఏర్పాటు చేయవలెను. [illegible] గారిని [illegible] ఉపకరించు విధానము చేయవలెను" అంటిరి. [illegible] గ్రంథము [illegible] [illegible] ఆయుర్వేదము [illegible] భూమి యుండుటచేతను [illegible] వ్యవసాయ [illegible] కు అవకాశము కలిగినది. శ్రీ [illegible] గారిచ్చిన వేయిరూపాయలకు తగిన పారిశ్రామిక [illegible] నేర్పుటకు తగిన సామాను [illegible] ప్రయత్నము [illegible] విద్యార్థులకు ప్రతిదినము [illegible] గంటల [illegible] నాలుగు గంటలు [illegible] విద్య [illegible] యుండవలెననియు, ఒక గంట సనాతన ధర్మమునకు [illegible] గింపవలెననియు, చెప్పితిని. [illegible] ఆశ్రమవాసులు [illegible] పనిచేసి స్నానానంతరము [illegible] స్థాపించు శ్రీ కృష్ణాలయమున భగవన్నామ సహస్ర [illegible] గూర్చుండ వలెననియు నేను భగవద్గీత కొంతకాలమువరకు బోధింతుననియు చెప్పితిని. శ్రీ కృష్ణాలయ నిర్మాణమునకు [illegible] [illegible] ఏర్పాటు జరిగెను. నేను, [illegible] రావుగారును [illegible] శ్రీ [illegible] గారు ఆలయము నిమిత్తము [illegible] రూపాయలు [illegible] శ్రీ నరసింహ [illegible] గారు నాలుగు [illegible] రూ 60 [illegible] శ్రీ [illegible] రామకృష్ణ [illegible] గారు ప్రతిమల [illegible] రూ 50 ఇచ్చుటయే గాక అవసరమునుబట్టి దేవాలయమునకు [illegible] తరువాత [illegible] [illegible] తయారైనవి

హనుమంతరావుగారు కోరినప్రకారము ఉభయులము కలిసి పట్టణములో చాలమంది పెద్దమనుష్యుల దగ్గరకు వెళ్లుచుందువారము. పరిణం కోటయ్యనాయుడుగారు, ఉప్పుటూరు పున్నారావుగారు, రేకపల్లె భాస్కరరావుగారు, మూని రంగనాయకులుగారు మొదలయినవారి దగ్గరకును, ఫిరంగిపురములో ఉన్న సుబ్రం వీరయ్య శ్రేష్ఠిగారి కొరకును, ఒకసారి చీరాలగ్రామము లకును ఆశ్రమ భవనహాయము నిమిత్తము వెళ్లితిమి. ఒకటిరెండు పర్యాయము పేము ఉభయులమును, రెండుపర్యాయములు నేను స్వయముగాను తెనాలి తాలూకాబోర్డు ప్రెసిడెంటు శ్రీ సరాజు రామయ్యగారి వద్దకు వెళ్లి పెదపాలెములో ఉన్న ఆశ్రమస్థలము భవనము తాలూకాబోర్డు స్కూలుకు కొనువిషయములో మాట్లాడితిమి.

అప్పటికి ఆశ్రమవిషయములు సరిగా ఉన్నది లేనిది చూడుకొని ఉన్నలోపములు సవరించి క్రమపద్ధతులలో నుంచుటకు మేనేజింగు కమిటీలో నేనుకూడ ఉండుట మంచిదని చెప్పగా నెలకు రూపాయి చొప్పున చందా యిచ్చినయెడల వెంటనే మిమ్ము కమిటీలో సభ్యునిగ చేర్చుకొందుమని హనుమంతరావుగారు అనిరి. అంగీకరించి, నేను జనవరినుండి చందా యిచ్చుచుంటిని.

బాకీ యెక్కువ అగుటచేత ఖాతాదారు సరిగ ధాన్యమిచ్చుట లేదనియు, మంచి ఖాతా ఏర్పాటు చేయుడనియు, ఆయన కోరగా శ్రీబుస్సు శ్రీరాములుగారి కొట్టులో నాపేరనే ఖాతా ఏర్పాటుచేసితిని. చిల్లరఖర్చులకై డబ్బు చాలా యిబ్బంది కలుగుచుండునని ఆయన చెప్పగా శ్రీమూని రంగనాయకులు గారివద్ద సంవత్సరము మొత్తముమీద మూడువందల రూపాయలకు మించకుండ, వడ్డీ లేకుండ అప్పుగా అప్పుడప్పుడు ఇచ్చునట్లు ఏర్పాటు చేసితిని. ఆ మొత్తమంతయు నాకు చెప్పకుండ హనుమంతరావుగారు ఒక్కసారే తెచ్చుకొని తరువాత నాతో చెప్పినారు.

శ్రీ కలెక్టరుగారితోను, ఇప్పటికివచ్చిన లేబరుకమీషనరుగారితోను, కొన్ని సంగతులు మాటాడుదని హనుమంతరావుగారిని నన్ను కోరగా ఆశ్రమము ప్రారంభించినప్పటినుండి లెక్కలు అన్నియు చూచినగాని చెప్పుటకు వీలుపడదంటిని.

అప్పటినుండి మేనేజింగుకమిటీ సభ్యుని చేయుదునని చెప్పుచు హనుమంతరావుగారు కాలయాపన చేయుచువచ్చినారు. 1928 ఏప్రిల్ ప్రారంభమున జరిగినసభకు నాకు నోటీసు పంపినారు. ఆసభలో నా విషయములు చర్చకు ఉండుటచేత స్వవిషయమని ఆసభకు వెళ్లలేదు. ఆవరకే వర్కరుగామాత్రము చేసి, నన్ను, శ్రీమాన్ వింజమూరి భావనాచార్యులుగారిని శ్రీ కోట లక్ష్మయ్యనాయుడుగారి అప్పటి విషయములో డెప్యూటేషనుగా ఏర్పాటుచేసినారు. తర్వాత కొద్దిరోజులకు మరియొకసభ జరిగినట్లు తెలిసినది. నాకు నోటీసురాలేదు. పిమ్మట కొలదిరోజులకే హనుమంతరావుగారు కొట్టు ఖాతా చీటీకొరకు రాగా, నాకు క్రిందటిమీటింగుకు మీరు నోటీసు ఎందుకు పంపలేదని అడిగితిని. "పన్నెండు మాసముల చందా పూర్తిగా ఇచ్చిననే కాని సభ్యత్వమునకు అవకాశము లేదేమో యని అనుమానముతోచి పంపలేదు. ఈవారి కమిటీసభలో నిర్ధారణ చేయింతును" అని చెప్పినారు. "వెనుకటిసభలో ఈ సంశయము ఏలతీర్చుకొనలేదు? అవసరమయినయెడల చందా అంతయు ఒకసారే ఏలపుచ్చుకొనగూడదు?" అని నేను అడుగగా, ఆయన సరియయిన సమాధానము చెప్పలేదు. "మూడు మాసములు యీవిధముగా గడిపితిరి. ఖాతాకొట్టులో నా పేర అయిదువందల రూపాయలకుపయిగా బాకీ అయినది. ఇకముందు చీటీయిచ్చుటకు వీలులేదు" అని చెప్పినప్పటికి మహాగ్రహముతోడను తిరస్కారభావముతోడను వారు వెడలిపోయినారు.

నేను శ్రద్ధవహించి పనిచేయుచున్నను ఆయన నన్ను ఏ విషయములోను అంతర్యములోనికి తీసుకొన్నట్టు కనబడలేదు. తన భావమరదిని మూపరింటెండెంటు పనిలోనుండి తీసివేయుటలో కాని, క్రొత్తగా మరియొకరిని నియమించుటలో కాని, కొందరుపాధ్యాయులకు నోటీసులిచ్చుటలో కాని ఆయన నాతో సంప్రతించి యుండలేదు. ప్రతిమాసము శ్రీ కలెక్టరు గారికి పంపు లెక్కలలో ఏదో లోపము ఉండగా శ్రీ కలెక్టరుగారు సంజాయిషీ అడిగినప్పుడు శ్రీ భావనాచార్యులుగారి దగ్గరకు వెళ్లి ఏదో వ్రాయించినట్లు నాతో ఆచార్యులుగారే చెప్పుట సంభవించినది. ఇవియు మరికొన్ని విషయములను బట్టి చూడగా హనుమంతరావు గారు నన్ను అంతర్యములోనికి తీసుకొనుట కిష్టము లేనట్లు తోచినది. అందువలన నెలచీటీముగ చీటి యివ్వనని చెప్పవలసి వచ్చినది. అదివరలో చాల తరుచుగ మాయింటికి వచ్చుచుండు హనుమంతరావుగారు నాటినుండి వచ్చుట మానిరి.

నేను ఏప్రిల్ చందాకూడా ఇచ్చితిని. మేనెల చందాకు రసీదు యిచ్చి నాయింటికి ఆయన పంపుమనిద్యార్థిని పంపినారు. "మీటింగు చేసి ఏల సందేహము నివారణచేయలేదు" అని నేను ప్రశ్నించి వ్రాయగ, మీటింగు కాలేదని ప్రత్యుత్తరము వచ్చినది. దానిమీద నేను "సందేహ నివారణచేసి యావత్తునందా అడిగిగాని, మీరు శ్రీ డి వెంకయ్యగారు అయినట్లు నన్ను మినహాయించినగాని సభ్యుని చేసియుండలేదు. ఈ యేకపక్షబాధపత్యమున్న సంస్థకు చందాయిచ్చుట నాకిష్టములేదు. ఇదివరలో నేను ఇచ్చిన చందా తిరిగి పంపుడు" అని మరల వ్రాసితిని. ఈ సంగతులన్నియు ఆరసీదు వెనుకభాగమున కనబడగలవు. ప్రత్యుత్తరము ఏమియు రానందున రెండుమూడుమాసములు చూచి నా దగ్గరనున్న ఆలయము లెక్క మిగత చిల్లరపయికము నగయారాలు వారి భావమరదిద్వార రసీదుపుచ్చుకొని పంపివేసితిని.

పట్టణములో కొందరు పెద్దమనుష్యులు "మీరు కృష్ణాశ్రమము విషయమయి ఏమియు శ్రద్ధ తీసుకొనుటలేదని హనుమంతరావుగారు చెప్పుచున్నారు. ఎందుచేత?" అని నన్ను అడుగుచుండునపుడు "నేను శ్రద్ధపుచ్చుకొనక పోవుటకాదు వారికిష్టములేదు" అని చెప్పవలసి వచ్చుచుండెడిది. ఈ పరిస్థితులు కమిటీ ముఖ్యసభ్యులయిన భావనాచార్యులుగారితోను ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారితోను చెప్పితిని. ఒకానొక సందర్భమున గోలపల్లి కొండ వెంకటప్పయ్య పంతులుగారితోను చెప్పితిని.

మేనెల చివరలో, హుజూరు సిరస్తాదారుగారు అయిన శ్రీ రుస్తుం సింగుగారు "హనుమంతరావుగారు నెలకు అరవై రూపాయల జీతము తీసుకొనుచున్నట్లు వారి గుమాస్తా కాజీపల్లి నరసింహముగారు చెప్పినారు. మీకు తెలియునా?" అని నన్ను అడుగగా నాకు తెలియదని చెప్పితిని. ఆశ్రమ స్కూలు హెడ్మాస్టరు దేవరకొండ శేషయ్యశాస్త్రిగారు మరొకనాడు నాతో హనుమంతరావుగారు జీతము తీసుకొనుచున్నారని తెలిసినది. ఇదివరకు మాకెవరికి యీసంగతి తెలియదు, అన్నారు. నేనొకసారి భావనాచార్యులుగారిని ఈ విషయము అడుగగా "సంఘము రిజిస్టరు అయిన తరువాత ఎవరు జీతము శాంక్షను చేయలేదు. శ్రీ ఆర్ సింధేగారి సహాయప్రకారము పెదపాలెములో నున్నప్పటినుండి పుచ్చుకొనుచున్నట్టు విన్నాను" అని చెప్పినారు.

ఏప్రిల్ ప్రథమములో "మినిట్సు" పుస్తకము నేను చూచుట సంభవించినది. సంఘము రిజిస్టరు అయినది మొదలు నాటివరకు మూడు మీటింగులే జరిగినవి. 1926 సంవత్సరములో ఒకటియు, 1927 లో లెక్కలు ఆడిటుకు పంపవలసినదని మరియొకటియు, 1928 లో ఒకటియు మొత్తము మూడు సభలు జరిగినట్లు కనబడినది. ఇందువల్ల ఉపనిబంధనలు లేనట్లును, మేనేజింగు కమిటీవారి అజమాయిషీ లేనట్లును, హనుమంతరావుగారు స్వేచ్ఛానుసారముగ వ్యవహారములు జరుపుచున్నట్లును తోచినది.

1929 సెప్టెంబరులో శ్రీ తెలికిచెర్ల రామమూర్తిపంతులుగారు ఒకనాడు నాదగ్గరకువచ్చి "ఆశ్రమపరిస్థితులు బాగుగాలేవు. తమకు కొన్ని విషయములు తెలియునట. మేనేజిమెంటు సంగతియేమి?" అని అడిగినారు. "1928 ఏప్రిలువరకు హనుమంతరావుగారితో కలిసిపనిచేయుటకు నాలుగునెలలు ప్రయత్నము చేసినాను. వారి కిష్టము లేదని మానుకొన్నాను. ఇప్పటికి పదహారు మాసములయినది. అప్పట్లో వారెన్నడు నాకు లెక్కలు చూపలేదు. స్వయముగ నాకేమియు తెలియదు. కాని, ఉత్సాహముతో పనిచేయు నన్ను దూరముగా నుంచుటనుబట్టియు, మరికొన్ని సందర్భములనుబట్టియు, అంతలో లోపము ఉండవలెనని యూహించుచుండు నెడల కొంతకాలమునకు ఆశ్రమము చెడునను కొంటిని" అని చెప్పితిని.

ఏయేవిషయములలో లోపములుండునని తమ యూహ అని వారు నన్నడుగగా, "మీరులోపములు సవరించవలెనని ప్రయత్నించవలెనేకాని అనవసరముగ పత్రికాముఖమున బహిరంగము చేయకూడదు" అని కొన్ని సంగతులు చెప్పితిని. వారు వానిని ప్రశ్నరూపముగ వ్రాసుకొన్నారు.

ఆప్రశ్నలకు జవాబురాలేదని తరువాత తెలిసినది. శ్రీరామమూర్తిగారు అప్పుడప్పుడు నాదగ్గరకు వచ్చుచు, తాము చేయు సక్రమాందోళన నాకు తెలుపుచున్నారు. ఆశ్రమకులపతి శ్రీశివశంకరశాస్త్రిగారుకూడ అక్కడి పరిస్థితులు నాకు తెలిపినారు. హెడ్మాస్టరుగనున్న సంగావీరరాఘవయ్యగారును అక్కడి స్థితిగతులను, తమకు జరిగిన కష్టమును నాతో చెప్పినారు.

శ్రీరామమూర్తిగారు ప్రథమమున నాదగ్గరకు వచ్చినప్పుడు "తాము మెంబరుగాచేరి దీనిని సక్రమపద్ధతిలో నెలకొల్పకూడదా?" అని కోరగా "ఈస్థితిలో వచ్చి చేయుటకు నాకిష్టము లేదు. మీరు పరిస్థితులుబాగుచేసి సరియయినమార్గములోనికి తెచ్చినపిమ్మట, మేనేజింగు కమిటీవారు కోరినయెడల, ఆవరకే వర్కరుగ పనిచేయుటకు నాకభ్యంతరము లేదు" అంటిని.

నాలుగు మాసములనుండి రామమూర్తిగారెంత ప్రయత్నము చేయుచున్నను వారిప్రశ్నలకు జవాబులు వచ్చిగాని, లెక్కల పుస్తకములు బహిరంగము అయిగాని, మేనేజిమెంటు సక్రమముగ నున్నదని సరియొకవిధమున నిర్ధారణ అయిగాని ఉండలేదు. పైగా బ్రహ్మసమాజము వారు అనగా సంఘసాధారణ సభ్యులుగా నున్న సబ్ జడ్జి శ్రీ కళ్యాణస్వామిగారు మొదలయిన పెద్దలు ఆశ్రమమును బ్రహ్మసమాజములోనికి చేర్చవలెనని ప్రయత్నించుచున్నారని దుష్ప్రచారము జరుగుచున్నది. నేను బ్రహ్మసమాజసభ్యుడను కాను. కేవలము వైదికుడను. శ్రీ రామమూర్తి

గారు ప్రథమమునకే వచ్చు ఆశ్రమవాసులుగా రమ్మని కోరుట చేత బ్రహ్మచర్యాశ్రమమునకు దీనితో సంబంధము లేదని స్పష్టమగు చున్నది శ్రీ రామమూర్తిగారు చేయుచున్న ఆందోళనమునకు తాత్పర్యము ఆశ్రమము బాగుచేయుటయే అని నేను విశ్వసించుచున్నాను

ఈమధ్య కొద్దికాలక్రిందట శ్రీ రామమూర్తిగారు “కాము మెంబరుగ చేరి ఆందోళనలో పాల్గొన్న చేగాని దుష్ట ప్రచారము పోయి ఆశ్రమము బాగుపడ”దని చెప్పగా, మెంబరు అగుట ఇట్టిస్థితిలో నాకిష్టము లేక, నాకు తెలిసినంతవరకు యీ యథార్థమును ప్రకటించుచున్నాను

ఆశ్రమము పెదపాలెములో స్థాపించినది మొదలు లెక్కలు తనిఖీచేయుంచి రిపోర్టు బహిరంగము చేసి, పక్రమమయిన మేనేజిమెంటు ఏర్పాటుచేసినగాని ప్రజలకు విశ్వాసము కలిగి, ఆశ్రమము బాగుపడదు. మొదటినుండి పనిచేసిన సాంబమూర్తి రావుగారు సక్రమమయిన మేనేజిమెంటుకు లోబడి ఆశ్రమమునకు ఎక్కువ ఖ్యాతి ఏల తీసికొనిరాకూడదో నాకు తెలియకున్నది

గుంటూరు వ॥ బ్రహ్మయ్య

వాతావరణస్థితి

1930 సం॥ జనవరి నెల 21-వ తేది మంగళవారము

ముఖ్యస్థలములు	గత 24 గంటలలో అత్యధికోష్ణము	గత 24 గంటలలో అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	జనవరి 1-వ తేదినుండి వర్షము	సాధారణమునకు హెచ్చుతగ్గులు
గోపాల్ పూర్	81	68		0	— 0 2
విశాఖపట్టణము	81	71		0	— 0 8
కాకినాడ	85	70		0	— 0 1
మచిలీపట్టణము	84	69		0	— 0 2
కర్నూలు	94	67		0	— 0 1
బళ్లారి	92	60		0	— 0 1
అనంతపూర్	.	..		0 1	0
కడప	91	70		0 4	+ 0 1
నెల్లూరు	87	70	.	0 1	— 1
మద్రాసు	84	71	.	1 5	+ 0 4
కడలూరు	85	70		8 5	+ 7 4
వెల్లూరు	85	67	.	1 4	0
సేలము	92	69		0 2	0
కోయంబత్తూరు	89	69	.	0 8	— 0 1
తిరుచినాపల్లి	88	67		1 5	+ 1 0
నాగపట్టణము	84	77		18 8	+ 12 4
మధుర	88	71		0 6	+ 0 2
పాంబన్	83	74		4 3	+ 2 8
పాలంకోట			.	0 7	— 0 4
తిరువేంద్రము	84	72		0 6	+ 0 1
కొచ్చిన్	87	77		0 3	— 0 3
కాలికట్టు	91	78		0	— 0 8
మంగళూరు	87	72		0 1	0
బెంగుళూరు	88	65		0 2	+ 0 1
మెర్కారా	88	58		0 1	+ 0 1
కొడైకెనాల్	63	47		1 7	— 0 9
కూనూర్	72	50		1 9	

సర్కారులు.—రాత్రి వేడిమి 3 మొదలు 5 డిగ్రీలు ఎక్కువ

దక్కను —కర్నూలులో శీతోష్ణస్థితి 5 డిగ్రీలు ఎక్కువ

కర్నాటకము —రాత్రివేడిమి మొదలు 4 డిగ్రీలు ఎక్కువ

ఎ. ఎ. నారాయణయ్యరు,
సహాయ వాతావరణ శాస్త్రజ్ఞుడు

చెన్నపురి శాసనసభ

సప్లిమెంటరీ గ్రాంటులపై చర్చ

నిన్న భోజనానంతరము శాసనసభ సమావేశమైనపిదప సప్లిమెంటరీ గ్రాంటులపై చర్చ ప్రారంభింపబడెను

అభివృద్ధిశాఖా డిమాండు

వెటరినరీ శాఖకు టీకాలువేయు ద్రవ్యములను కొనగలందులకు రు 40,300 లు గ్రాంటు ఒసంగబడవలెనని గౌ॥ అభివృద్ధిశాఖామంత్రిగా రుపపాదించిరి ఉపపాదన ఆమోదింపబడెను

ఆన్నామలై “సింకోనా” కాఫీ, టీ, తోటలందు నూపరింటెండెంటునకు కార్యాలయభవనము నిర్మించుటకై రు 19,050 లు గ్రాంటు చేయబడవలెనని లామెంబరుగారు ఉపపాదించిరి

ఆర్ నాగన్నగౌడగారు ఉపపాదన నాక్షేపించుచు పెద్దపెద్ద వేతనములు దీయుచున్న ప్రభుత్వోద్యోగులకు కార్యాలయభవనములు కట్టియిచ్చెడి అభ్యాసమును ప్రభుత్వమువారికపై విరమించుకొనవలెననియు, తిరిగి యింతవరకు గూడ చెడకపెట్టవలసిన అవసర మెంతమాత్రమును లేదనియు, వేతనమే చాలుననియు పల్కిరి

శ్రీ ఏ రంగనాథముదలియారుగారు మాట్లాడుచు గతసంవత్సరముగూడ ఈ సమస్య చర్చింపబడెననియు, ఇంత త్వరలో ప్రత్యేక గ్రాంటుగ దీనిని సభవారి యెదుటకి గొనివచ్చుట కాధారము లేదనియు, మరియు నీ యుద్యోగి కార్యాలయోద్యోగి యని చెప్పబడలేదనియు, ప్రభుత్వమువారింకను సభ్యులకనేక విషయములు తెలియబరచవలసి యున్నారనియు పల్కిరి

వి మునిస్వామి పిళ్లెగారు గ్రాంటును బలపరచుచు అన్నామలై వంటి నిర్జన ప్రదేశములందు ప్రభుత్వోద్యోగులకు వసతిగృహములు నిర్మించు టావశ్యకమని పల్కిరి గౌ॥ లామెంబరుగారు సమాధానము నొసంగుచు ఇండ్లు వసింప లేని ప్రదేశములందు ప్రభుత్వ సేవకులకిట్టి వసతులు గల్పించు టావశ్యకమని పల్కిరి పిదప గ్రాంటు ఆమోదింపబడెను

చెన్నపురిలో క్రుడ్డివారికి పాఠశాలకుగాను రు2,00,000 లును, కర్నాటికు మేపురుమిల్లుల కొసంగిన ఋణములలో వసూలుకాబడని బాకీలను రద్దుచేయుటకై రు 3, 87, 186 లును మొత్తము రు 5,87,186 లు గ్రాంటు ఒసంగబడవలెనని గౌ॥ యం ఆర్ సేతురత్నం అయ్యరుగా రుపపాదించిరి

గ్రాంటు ఆమోదింపబడెను

“ప్రభుత్వోద్యోగము చేసి గతించినవారిపై నాధారపడియుండు పేదవారల సహాయార్థమై వారికొసంగుటకుగాను రు 15,000 లు గ్రాంటు చేయబడవలెనని గౌ॥ కాంప్రెబెల్ గా రుపపాదన గావించిరి

ఉపపాదన ఆమోదింపబడెను.

1920 సం॥పు మదరాసు టౌను - ప్లానింగు చట్టమునకు సవరణబిల్లు

గౌ॥ యన్ ముత్తయ్య ముదలియారుగారు 1920 సం॥ మదరాసు టౌను-ప్లానింగు చట్టమునకు సవరణబిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక సమర్పించి, ఉపసంఘమువారిచే సవరింపబడిన రీతిని బిల్లు చర్చింపబడవలెనని యుపపాదించిరి ఉపపాదన ఆమోదింపబడెను పిదప ఒక్కొక క్లాజుగా బిల్లు అంతయు స్వల్పమార్పులతో ఆమోదింపబడెను పిదప బిల్లు చట్టముగా నామోదింపబడెను

జిల్లా మ్యునిసిపాలిటీల సవరణబిల్లు

1920 సం॥ పు జిల్లా మ్యునిసిపాలిటీల చట్టమునకు సవరణబిల్లుపై సెలెక్టుకమిటీ నివేదికను సమర్పించి, సెలెక్టుకమిటీ వారిచే సవరింపబడిన తీరున బిల్లు చర్చింపబడవలెనని గౌ॥ స్థానిక స్వపరిపాలనా మంత్రిగా రుపపాదించిరి

క్లాజులపై సవరణలు చర్చింపబడుచుండ శ్రీ ఏ రంగనాథముదలియారుగారి బిల్లుపై చర్చను నేటికి నిలిపియుంచి, రేపు ఉదయము ప్రారంభింపబడునని ఉపపాదన గావించిరి

ప్రభుత్వపక్షమున గౌ॥ సర్ ఉస్మాన్ సాహెబుగారు ఉపపాదన నెదిరించిరి

పిదప ఉపపాదనపై సమ్మతులు నైకొనగా 18 అనుకూలురు 36 ప్రతికూలురతో ఓడింపబడెను

అంతట కొన్ని సవరణలు చర్చింపబడెను.

స్థానిక స్వపరిపాలనాశాఖ

దక్షిణ యిండియా రైల్వేకంపెనీ రైలుమార్గముపై వంతెనలు నిర్మించుటకును, మంగళూరు, మైసూరు ట్రంకు రోడ్డునకు రిపేయిరులకుగాను దక్షిణ కనరాజిల్లా వారికి ధన మొసంగుటకును, దక్షిణకనరాజిల్లాబోర్డు వరదలవల్ల మునకైన రిపేరులకుగాను కొసంగుటకును మొత్తము రు 300 ల లోకల్ గ్రాంటు నొసంగవలసినదిగా స్థానికపరిపాలనాశాఖా మంత్రిగా రుపపాదించిరి

లాడుసార్థ్ గోయింకా, జె ఏ సల్డానాగార్లు ఉపపాదన నాక్షేపించుచు మదరాసునందు దక్షిణ యిండియా రైల్వే రైలుపై వంతెనలను నిర్మించు టావశ్యకమేయైనను కార్పొరేషను వారు చేయవలసిన పనులకు వ్యయమును ప్రభుత్వమువారేల భరింపవలెననియు, కార్పొరేషనువారు తమ పరిపాలనను సక్రమముగ నిర్వహించుటలేదనియు, వారికి సహాయము చేయరాదనియు పల్కిరి

మరికొందరు సభ్యులు మాట్లాడినపిదప గ్రాంటు ఆమోదింపబడెను

విశాఖపట్టణము కింగ్ జార్జి ఆసుపత్రికి యంత్రములు ఖర్చునకును, మదరాసు జనరల్ ఆస్పత్రి భవనమునకు రంగు వేయుటకును, జనరల్ ఆస్పత్రినంతెను పెడల్పుచేయుటకును, రు 800 లు టోకన్ డిమాండు క్రింద ఒసంగబడవలెనని గౌ॥ సేతురత్నం అయ్యరుగా రుపపాదించిరి

గ్రాంటు ఆమోదింపబడెను

శాసనసభాభవనమున పోలీసుబందోబస్తు

అధ్యక్షునిపై భరిని ప్రభుత్వమువారు ఆక్షేపించుట

ఢిల్లీ, జనవరి 20 — భారతశాసనసభా సమావేశము ప్రారంభము కాగానే, సభాభవనమును సంరక్షించుటకై ప్రభుత్వమువారు గావించిన పోలీసు బందోబస్తు ఏర్పాటులను ఆక్షేపించుచు గౌ॥ అధ్యక్షులు గారొక ప్రకటన గావించిరి ఈ విషయమై సభలోని ప్రభుత్వమువారి అభిప్రాయములను తెలుపగౌ॥ హోం మెంబరుగారు ప్రయత్నించిరి గాని అధ్యక్షుడు వారికిని అవకాశ మివ్వలేదు అందుచే ప్రభుత్వమువారి అభిప్రాయములను ప్రత్యేకముగ ప్రకటించుట అవసరమగుచున్నది భారత శాసనసభ్యులను, సభకువచ్చు ప్రేక్షకులను సంరక్షించు బాధ్యత స్థానిక ప్రభుత్వమువారిది చట్టముల ననుసరించి వీరపడియున్న ఈ బాధ్యతను స్థానిక ప్రభుత్వమువారు నిర్వహింపవలసి వచ్చినప్పుడు వారి అధికారమునకు ఎట్టి విఘాతమును ఉండగూడదు. కడచిన ఢిల్లీ సమావేశమునందు జరిగిన బాంబు ప్రయోగము ఈ అధికారావశ్యకతను నిరూపించుచున్నది సభాభవనములోనికి ప్రేక్షకులను రానిచ్చు విషయమై గవర్నరు జెనరలుగారి అనుమతితో ఉత్తరువులను గావింపబడిన రూల్సుల ననుసరించి అధ్యక్షునకు అధికారము గలదు. కాని దీనివల్ల శాసనసభ్యులను ప్రేక్షకులను సంరక్షించు విషయమై ప్రభుత్వమువారికి గల బాధ్యతకు విఘాతము కలుగుటకు వీలులేదు. శాసనసభా భవనమును సంరక్షించు ఏర్పాటుల విషయమై కూడ తనకే సంపూర్ణాధికార మున్నదని అధ్యక్షులు ప్రకటించుచున్నారు. చట్టము ననుసరించి అధ్యక్షునికిట్టి అధికారము లేదు. ప్రభుత్వమువారు తమ బాధ్యతలను నిర్వహింపవలసిన ఈ అధికారమును వదలుకొనజాలరు అయినను ప్రభుత్వమువారు శాసనసభాధ్యక్షుని గౌరవాధికారములను సంరక్షించుటకై పోలీసు ఏర్పాటుల గావించువిషయమున అధ్యక్షుని సలహా పుచ్చుకొనిరేయ ప్రవర్తింప సంకల్పించుకొనిరి పోలీసు బందోబస్తువిషయమై ఢిల్లీ చీఫ్ కమిషనరు అధ్యక్షునితో సంప్రతించి మాట్లాడెను సభాభవనములోనికి వచ్చు ప్రేక్షకుల టిక్కెట్టులను పరిశీలించుట, గ్యాలరీలయందు ఉద్యోగోచిత దుస్తులను ధరించిన పోలీసువారిని కాపలాపెట్టుట ముఖ్యమని చీఫ్ కమిషనరుగారు సూచించిరి తెరములను పట్టుకొనుటకు ఉద్యోగదుస్తులతో పోలీసువారిని కాపలాపెట్టుట అవసరమని చీఫ్ కమిషనరుగారు అభిప్రాయపడిరి ఆ అభిప్రాయముతో ఇండియాప్రభుత్వమువారు ఏకీభవించిరి ఇట్టి పరిస్థితులలో ఇండియాప్రభుత్వమువారు తమ బాధ్యతలను నిర్వహించుటకై తగు ఏర్పాటులను గావింపవలసివచ్చెను ఈవిషయమై అవసరమైన ఉత్తరువులను ఇండియాప్రభుత్వమువారు ఢిల్లీ చీఫ్ కమిషనరుకు పంపిరి ఇట్టి సంరక్షణోపసంఘమువారు గావించిన సూచనలను ఉపసంఘపు అధ్యక్షులగు గౌ॥ హోం మెంబరుగారు అంగీకరించలేదు ఈనివేదికపై అధ్యక్షుడు ప్రకటించిన ఉత్తరువులు ఇంతవరకు ఇండియాప్రభుత్వమువారికి అందలేదు అంతేకాక అధ్యక్షుడు ఉత్తరువులను గావించువిషయమున తనకు అధికారము లేని ఉత్తరువులను గావించిరి 1861 సంవత్సరపు పోలీసుచట్టము ననుసరించి పోలీసువారిద్వారా ప్రభుత్వమువారు తమ బాధ్యతలను నిర్వహింపవలసియున్నది గ్యాలరీలలో ఉద్యోగదుస్తులను ధరించిన పోలీసువారు యుండగూడదని అధ్యక్షుడు తీవ్రముగ ఆక్షేపించుచున్నారుకాని, దుస్తులను ధరించిన పోలీసువారు గ్యాలరీలయం దుండుట క్రొత్తవిషయము కాదు

(ఇంకావున్నది)

చెన్న పురిశాసనసభ

మలబారు కౌలుదారీబిల్లుపై చర్చ

జనవరి 21— చెన్నపురి శాసనసభ నేటిఉదయము 11 గంటలకు రాజా బి॥ సి వి యస్ నరసింహరాజాగారి అగ్ర తక్రింద సమావేశమైనపుడు ప్రశ్నోత్తరానంతరము మలబారు కౌలుదారీబిల్లుపై చర్చజరుపబడెను నిన్నటివలెనే శ్రీ సత్తార, ఉప్పిసాహెబుగార్లిరువురు మాత్రమే కాంగ్రెసు పక్షసభ్యుల స్థానములందు కూర్చుండియుండిరి ప్రశ్నోత్తర సమయమునందె ప్రశ్నలైనగాని ఉపప్రశ్నలంతగా అడుగబడలేదు ప్రేక్షకుల గ్యాలరీలోకూడ నగ్గిరెగురుకు తప్ప మిగతమంతయు ఖాళీగానే యుండెను

మలబారు కౌలుదారీబిల్లు

పిదప మలబారు కౌలుదారీబిల్లుపై గవర్నరుగారిచే శిఫార్సుచేయబడిన సవరణలు సభవారిచే చర్చింపబడెను

స్వల్పములగు సవరణలు కొన్ని ఎట్టి చర్చలేకయే ఆమోదింపబడెను

"12 వ క్లాజునకు పిదప ఈ క్రింది క్రొత్తక్లాజు నొకదానిని చేర్చవలెను" అను సవరణ ప్రతికూలపక్ష సభ్యుల పెక్కండ్రచే తీవ్రముగ ఆక్షేపింపబడెను

సవరణ

12 వ క్లాజునకు పిదప నీ క్రొత్త క్లాజును చేర్చవలెను

18 (1) భూభాగమందు ఎప్పుడైనను, వ్రాతమూలకమగు నోటీసు నొసంగి (ఏ) భూమిపై ఒకసంవత్సరపు మక్తాను అడ్వాన్సుగా చెల్లింపుమనుటకును (బి) లేక ఆ మక్తాకు తగిన హామియిచ్చుటకును, లేక (సి) అడ్వాన్సుమొత్తములో కొంతభాగమును మాత్రము చెల్లించి మిగతదానికి సెక్యూరిటీయొసంగుటకును వెరుంపట్టాదారును కోరవచ్చును

2) ఈ నోటీసు నొసంగిన 6 మాసముల లోపల వెరుంపట్టాదారు అడ్వాన్సు చెల్లించుటగాని, హామీనొసంగుటగాని చేయజాలనిపక్షమున భూభాగమందు కోర్టువారికి దరఖాస్తు పెట్టుకొని 1 వ క్లాజులో వివరించినవిధముగా మూడువిధముల అడ్వాన్సుగాని, సెక్యూరిటీగాని రాబట్టుకొనవచ్చును

(3) భూభాగమునుండి అట్టి దరఖాస్తు వచ్చిన పిదప, 2 వ సబ్‌క్లాజులోని షరతులను నెరవేర్చలేదని వెరుంపట్టాదారు చెల్లింపలేదని కోర్టువారు తృప్తిచెందవలెను. ముదపై సూచించినవిధముగా మూడువిధములలో నేదియునగు అడ్వాన్సునుగాని, సెక్యూరిటీగాని, చెల్లించుటకు నియమితకాలములో వ్యవసాయదారునకు ఉత్తరువులు గావింపవచ్చును

(4 వ్యవసాయదారుడైన వెరుంపట్టాదారు సంవత్సర మక్తాయందు కొంతభాగము భూభాగమందుకు చెల్లించియున్న సదర్కములో 1-2-3 క్లాజ్ సెక్షనులు, మిగత చెల్లింపవలసిన బాకీకి వర్తించును

(5) భూభాగమందు నోటీసుయిచ్చిన పిమ్మటగాని అంతకుముందుగాగాని, చెల్లింపబడిన అడ్వాన్సుడబ్బుపై 100 కి 6 చొప్పున వడ్డీ యొసంగబడును

పై సవరణను ఏ రంగనాథమొదలియారు, హమీద్‌ఖాను, ఉప్పిసాహెబుగార్లు ఆక్షేపించుచు రాఘవయ్య కమిటీయందట్టి సెక్యూరిటీయొసంగబడుటకుగాని, అడ్వాన్సు చెల్లింపబడుటకుగాని పాత్రులెవ్వరును కోరియుండలేదనియు, జమీందారులవలన యుద్ధకారణముగ కావింపగలరు, వెరుంపట్టాదారులును మిక్కిలి బాధలనందుచుండిరనియు, ఈ సవరణవలన జమీందారులకు మరింత నిరంకుశాధికారము లభించుననియు, వ్యవసాయదారుల స్థితి యీ సవరణవలన మరింతదుర్భరముగా జేయురాదనియు పల్కిరి

దివాన్ బహదూర్ ఆ మునిస్వామినాయుడ్‌గారు సవరణను ఆక్షేపించుచు ఈ సవరణయొక్క అవసరము లేకయే జమీందారు తనమక్తాను రాబట్టుకొనుటకు బిల్లునందు అధికారమొసంగబడియేయున్నదనియు, ఈ సెక్యూరిటీ నొక్కి చెప్పవలెను పేదలగు వ్యవసాయదారు లెక్కుడు కష్టనష్టముల పాలయ్యెదరనియు పల్కిరి.

కె ఏ నల్లశివాగారుకూడ సవరణను ఆక్షేపించుచు ఇట్టి శిక్షలు కానందారులు, వెరుంపట్టాదారుల క్షేమమునకే ప్రవేశపెట్టబడెనని చెప్పుట అసత్యమనియు, వెరుంపట్టాదారు లిట్టి షరతుల నెన్నడును కోరియుండలేదనియు పల్కిరి

సర్ ఏ. పి. పాత్రోగారు సవరణను బలపరచుచు సెక్యూరిటీ చెల్లించుపద్ధతి నూతనముగాదనియు, సెలెక్టు కమిటీయందు, సమ్మరీ ప్రొసీజరు, సెక్యూరిటీ విధానము రెండును చర్చింపబడెననియు, కాని ఈ రెంటియందును సెక్యూరిటీ చెల్లించుపద్ధతియే నిరపాయకరమైనదనియు, వ్యవసాయదారునకు భూమిపై సెంటిమెంటుగలదో, భూభాగమందునకును అంతశ్శ్రద్ధ, అంటిపెట్టు కలదనియు, కావున భూభాగమందు తనమక్తాను రాబట్టుకొనుటకుగల హక్కును సంరక్షింపవలెననియు, ఈ సెక్యూరిటీ చెల్లించువిధానము మలబారులో అమలులో నున్నదనియు పల్కిరి.

సంపూర్ణస్వరాజ్య వాసరోత్సవము

26-1-1930 వ తేది ఆదివారమునాడు జరుగవలెను

గాంధిమహాత్ముని ఆదేశము

జాతీయపతాకమును లేవనెత్తవలయును - కాంగ్రెసుతీర్మానము నామోదింపవలయును

1 6-4-1919 ని జరిగిన సభలను జ్ఞాపకమునకు తెచ్చుకొనుచు నాటి యుత్సాహమే మరల ప్రజలలో ప్రబలునట్లు జేయగోరెను

2 సభలకు ప్రజలు వేలకొలదిగా వచ్చుటకు యింటింటికిని పోయి పిలువవలెను. కరపత్రములను పంచిపెట్టవలెను డప్పులు మున్నగు వాద్యములను ప్రయోగించుచు చాటింపులు చేయించవలెను.

3 నూలు వడకుట, ఖద్దరును విక్రయించుట, మద్యవిక్రయము, మద్యపానము అనుచితములని బోధించుట, అస్పృశ్యులకు సహాయము చేయుట మున్నగు నిర్మాణకార్యములను జరిగింపవలెను.

4 ఉపన్యాసము లేవియు నవసరము లేదు గాంధిమహాత్మునిచే వ్రాయబడి భారత కాంగ్రెసు కార్యసంఘముచే నామోదింపబడి యీనెల 18 తేదని ఆంధ్రపత్రికలో అనుబంధము 4 పేజీలో ప్రకటింపబడిన తీర్మానమును మాత్రమే ప్రతి సభలోను ఆమోదింపవలెను

ఇప్పటినుండియు క్రొత్త సంవత్సరమునకు కాంగ్రెసు సభ్యులను చేర్చు మొదలవలెను

సి రాజగోపాలాచారి

యస్. అర్జునసామి ఉడయారుగారు మాట్లాడుచు ప్రభుత్వమువారు ఈ విషయములో పట్టపక్షపాతమును వహించుటలేదనియు, వ్యవసాయదారు మక్తాను చెల్లించజాలనిచో మక్తాను భూభాగమందు వారిన్యాయమగు భూమిని తొలగించు నిరంకుశాధికారమును తీసివేయుటకుగాను ఈ సెక్యూరిటీ లేక, అడ్వాన్సు చెల్లించుపద్ధతిని ప్రవేశపెట్టిరనియు, కావున నీ సవరణను బలపరుపదగుననియు పల్కిరి

గో కామ్రేడ్‌గారు సర్ఫ్ నూనమొసంగి పిదప సవరణ వోటుకు పెట్టబడి ఆమోదింపబడెను

పోలు మీద నగా ఎర్ అనుకూలముగ 47 ప్రతికూలముగ పడుచున సవరణ ఆమోదింపబడెను

పెంతల సభ్యులు ఫలితముల కొరకు సభను వదలిరి

యస్. ఐ. ఏ. ఏ. టెన్నిసు పందెములు

నిన్నటిపోటీలు

యస్ ఐ ఏ ఏ సంఘమువారి యాజమాన్యమున జరుగుచున్న టెన్నిసు పందెములలో నిన్న మూడుపోటీలు జరిగెను పురుషుల డబుల్సు పోటీలు రెండుజరిగెను స్త్రీల సింగిల్సు పోటీ యొకటి జరిగెను ఇంతవరకు జరిగిన ఆటలన్నియు సామాన్యముగనే యుండెను నిన్న సాయంకాలము టి బి బాలగోపాల్, యస్ వెంకటరావుగార్లు అతిసులభముగా పంగనూరు జమీందారు, బాలకృష్ణగార్లను ఓడించిరి ఈ ఆట చాల నిస్సారముగనుండెను బాలగోపాల్ వెంకట్రావుగార్ల ఆటపై బుద్ధియీ పోటీయందు ప్రకాశించుటకు అవకాశమే కలుగకపోయెను యం నారాయణ్ వెంకట్రామన్‌గార్లు, యం ఇ నైగల్ తోన్సు, ఆర్ వి క్యాతిక్‌గార్లను నోడించిరి నైగల్ తోన్సుగారు అంతమంచిఆటకన్న గుమాడ ఆటయందు చాలా ఉత్సాహముతో తమ నేర్పు చూపించి ఆడుట చాల ప్రశంసనీయముగా నుండెను ఇక తక్కువ ప్రథమ కాలము వారిలో మిస్ గ్రాహాముగారు మిస్ వాషింగ్‌టన్‌గారిని సులభముగా ఓడింపగలిగెను.

నిన్నటి ఫలితములు

పురుషుల డబుల్సు

టి బి బాలగోపాల్, యస్ వెంకటరావుగార్లు పంగనూరు జమీందారు, బాలకృష్ణగార్లను నోడించిరి 6-1, 6-1

యం నారాయణ్, వెంకటరామన్‌గార్లు ఆర్ వి క్యాతిక్, యం ఇ నైగల్ తోన్సుగార్లను నోడించిరి 6-2, 6-4

స్త్రీల సింగిల్సు

మిస్ గ్రాహాముగారు, మిస్ వాషింగ్‌టన్‌గారిని ఓడించిరి 6 2, 6 2

నేటి ఆటలు

పురుషుల డబుల్సు

యం నారాయణ్, వెంకటరామన్‌గార్లు సి కే లక్ష్మణ్, యం వెంకటరామానుజులుగార్లతో ఆడెదరు సి యస్ నటరాజన్ జట్టు, యస్. కృష్ణమూర్తి జట్టుతో ఆడును.

సి కే ముద్దెన, యం. ఆర్ నారాయణస్వామిగార్లు యం. వెంకటనారాయణరావు జట్టుతో ఆడెదరు.

రాఘవేంద్రరావుగారి యాక్షేపణపై సభ్యుని నిర్ణయము

"సభకు రమ్మని ఎవ్వరినిగాని బలవంత పెట్టజాలను"

నాగపూరు, జన 20 — కాంగ్రెసువారి యాదేశానుసారముగా శ్రీయుతులు చంద్రగోపాల మిస్రా, ఎన్ పై దేవతలేగార్లు తమ శాసనసభా సభ్యత్వములకు రాజీనామా నొసంగియున్నారు కాని, దేవతలేగారు మాత్రము స్వతంత్రసభ్యునిగా ఎన్నికడుతనగా ప్రకటించెదరు

ఇండియా ప్రభుత్వశాసనములోని లోటు

మధ్య పరగణాల శాసనసభలో నేడు ప్రశ్నోత్తరములు ముగిసిన వెంటనే, ఇదివరకు శ్రీయుత రఘువేంద్రరావుగారు కొనివచ్చిన పట్ట సంబంధమగు ఆక్షేపణపై సభ్యుడు తన నిర్ణయము నొసంగిరి గౌరవనీయులగు తంబీగారింకను శాసనసభా సభ్యులవునుగా, కారా యను ప్రశ్న వచ్చుండనిచ్చినచో, ప్రస్తుత సందిగ్ధావస్థను బోలిన పరిణామమునకు ఇండియా ప్రభుత్వ శాసన మెట్టి యేర్పాటును సూచించి యుండలేదు ఒకవేళ తంబీగారింకను శాసనసభా సభ్యులైయుండినను, అధికార సభ్యునిగాని, ప్రభుత్వ నియమిత సభ్యునిగాని, ప్రజాప్రతినిధియైన సభ్యునిగాని సభకు హాజరవుమని బలవంత పెట్టుటకు కర్తవ్యమని పట్టితుదకారము నొసంగబడియుండలేదు కాన, నా కిదిమొదలు నద్యక్షునకట్టి అధికారము లేదు శాసనసభ సమావేశమైయున్న తరిదినములలో ప్రభుత్వసభ్యులు కొన్నిసమయములందు హాజరుగా యుండలేదు అట్టి సమయములందు తరుగుట వారినసులు నిర్వర్తించుచుండిరి ఇందువలన శాసనసభా కార్యములకు కలిగిన భంగమేదియు లేదు సభవారి సంతమాత్రమువనే సభ్యులైనట్టి సభవారి తొలగించునదియు నింతవరకు గౌరవమైనదిగా వర్తించెనని అడుగవలెను కారణము లేదు

అసెంబ్లీలో జరిగిన వృత్తాంతము

భారత శాసనసభలో నొక యవసరమున భారతదేశాధిపతి హాజరవలేదు (అప్పు డధ్యక్షులగు పటేలుగారు తమ యభిప్రాయమును ప్రకటించియుండిరి). ఈ సంగతిని చేర్కొని, తంబీగారిని తిరిగి చేర్చుకొనియుండరాదని అధ్యక్షుడు పలికిరి కావున, అనవసరమైన ప్రశ్న యుత్పన్నము కారాదు

గవర్నరుగారిని గురించి జాగ్రత్తగా మాట్లాడుము

సభ్యులు లోకజ్ఞానముంచుకొనవలెను. తంబీగారు శాసనసభా సభ్యులైనను, కాకపోయినను గవర్నరు పదవి నధిష్ఠించియున్నారలు అయినప్పటికిని బంధనములు సాంప్రదాయమువారికి కలదు ఆధారము - ఇండియా ప్రభుత్వశాసనము - 91 వ విభాగము) శాసనసభా నిబంధనలను వచించిన వారి ప్రవర్తన నాక్షేపించుటకే సభ్యునికి వలనుపడదు. శాసనసభయొక్క ప్రతిష్ఠను కాపాడుట తను ధర్మము కావున, ఆ నిబంధనల నధ్యక్షులములలో పెట్టెదను

పిమ్మట అనధికారులు గొనివచ్చిన తీర్మానములను, సవరణలను సభవారు చర్చించిరి (అ ప్రె)

భారత శాసనసభా కార్యక్రమము

బాంబులవలన హాని కలుగనందుకు రాజప్రతినిధిని సభవారభినందించుట

—o—

జనీవా అంతర్జాతీయసభవారి సలహాలను సభవా రంగీకరించకుండుట

ప్రశ్నోత్తరములు

ఢిల్లీ, జనవరి 20.— యీరోజు భారతశాసనసభ ఉదయము 11 గంటలకు సమావేశమయ్యెను. సభ్యులను, ప్రేక్షకులను పోలీసులగా నేయుండిరి. సభా ప్రారంభమున శాసనసభాధ్యక్షునిపై దిఢ్ఫీలో కలుసుకొనవారు, భారత ప్రభుత్వమువారును కలసి తన ఉత్తరములకు వ్యతిరేకముగా భారతశాసన సభాంగణము నందు నిషేధించిరని యుక్త ప్రకటనమును గావించెను. ఆంగ్లపార్లమెంటుసభా సాంప్రదాయముల ననుసరించి భారతశాసన సభాంగణమునందు అధ్యక్షుని యధికారమే పరమప్రమాణమని అధ్యక్షుడు వడిడెను. ప్రభుత్వమువారిచే కాపలాయుంచిన పోలీసులను పంపివేయుటకై పర్యాయా ఉద్యోగుల గాలరీలు తప్ప ప్రేక్షకుల గాలరీలన్నిటిలోని ప్రేక్షకులందరును బయటకు వెడలిపోవలసినదని అధ్యక్షుడు ఆజ్ఞాపించెను. తదయాజ్ఞలను పరిశీలించుటకై శాసనసభవారి మార్షలును (రక్షకాధికారిని) అధ్యక్షుడు పురమాయించెను. అధ్యక్షుని యాజ్ఞలను శిరసావహించి ఆయధికారి తన సహాయాధికారులతో ప్రేక్షకుల వంటరము పోలీసువారితో సహా పంపివేసెను.

సాయంకాలము లేదో చెప్పబోగా తాను ఉత్తరువులు జారీచేసెను గనుక ఆ ఉత్తరువులను విముక్తించుటకు వీలులేదని చెప్పెను. పిదపవారి సభాకార్యక్రమము ప్రారంభమయ్యెను.

ప్రశ్నోత్తరములు

రాతివాదుల నిచ్చిన కాంగ్రెసు సభ్యుల డుగవలసిన ప్రశ్నలు వదిలివేయబడెను.

ఠాకూర్ దాసు భార్గవాగారి ప్రశ్నకు ప్రత్యుత్తరము నిచ్చుచు 'అంకిల్ షామ్' అను గ్రంథము అమెరికా సంయుక్తరాష్ట్రముల కష్టమ్సు శాఖచే నంగీకరింపబడి న్యూయార్కు నగరమున అమ్మకమగుచున్నదని చెప్పెను.

ట్రేడ్ కమిషనరుల నియామకము

హాంకాంగు, మిలన్, న్యూయార్కు నగరములయందు భారతదేశముయొక్క వాణిజ్యమును కాపాడు ఉద్యోగస్థుల నియామకము విషయములో ఇండియా హైకమిషనరుతో సంప్రదించిన పిమ్మటనే నిశ్చయము చేయబడెనని వి. దాసుగారి ప్రశ్నకు ప్రత్యుత్తరము నొసంగబడెను. ఈ విషయమై తుదినిర్ణయము త్వరలో జరుగును.

ఇంపీరియల్ బ్యాంకు వ్యవహారము

ప్రస్తుతము అమలులోనున్న ఒడంబడికను రద్దు చేయుటకు భారత ప్రభుత్వమువారుగాని, ఇంపీరియల్ బ్యాంకువారుగాని 1930 సం॥ జనవరి 27 తారీఖు లోగా ఒక సంవత్సరము నోటీసు యివ్వవచ్చునని సర్ జార్జి షుస్టరుగారు చెప్పిరి. ఇంకను బ్యాంకువారు నోటీసుయివ్వలేదు ప్రస్తుతము నోటీసును భారత ప్రభుత్వమువారు నిశ్చయించలేదు బ్యాంకింగ్ విచారణసంఘము, హైటన్ కమిషను నివేదికలను కడపక పూర్వము ఏదినిర్ణయమును గావించుట చాలకష్టము ఇంపీరియల్ బ్యాంకు ఆక్టును సవరించుటకు ప్రస్తుతము తమకు ఉద్దేశ్యము లేదని వారనిరి.

సివిల్ వైమానికయానము

ఆర్. ఎ. యుఫ్ అను పద యుద్ధముకై యేర్పడినది. సివిల్ వైమానిక యానముతో సంబంధించిన ఆపాయముకలిగిన సమయములో వ్వనమును కొందరికి ఇచ్చెనుగాని, అవసరమొక్కటైన కాదని చెప్పి సింప్సనుకు ప్రత్యుత్తరమిచ్చుచు అక్కడ కొన్నటి యుగ యుంగు గారు చెప్పిరి.

భారతప్రభుత్వమునకు వ్యతిరేకముగా ఆంగ్లదేశములో ప్రచారము

ఆంగ్లదేశములో గల్గైయ ప్రభుత్వోద్యోగీయులు భారత ప్రభుత్వమువార యాశయములకు విరుద్ధముగా ప్రచారము గావించుచు హర్బిలాస్ శారదాగారి ప్రశ్నలడుగగా సర్ జేమ్సు క్రెరార్ గారిట్లు చెప్పిరి:—గవర్నమెంటు సర్వేసుల ప్రభుత్వోద్యోగులు లభ్యపడవలసిన నిబంధనలు, లోబడియుండగా ప్రభుత్వమును వ్యతిరేకించుచుండుట, ప్రభుత్వాధికారమును ప్రతిఘటించుట యుద్యోగ గొప్ప తప్పిదములగుచుండు సర్క్యులర్ ప్రత్యేకముగా వారిపేర్లను తీసివేయు సభ్యులు గలిగియున్నారు. భారతదేశములో పనిచేసి యున్నవారు పెన్షను పుచ్చుకొని ఆంగ్ల పత్రికలలో వ్రాసినవ్రాతలు సముచిత పర్యవసానములకు కారణభూతములు కావచ్చును.

అసామ్ బెంగాల్ రైల్వే

1931 సం॥ డిసెంబరు 31 తారీఖున కాంట్రాక్టు అయిపోయిన తరువాత అసామ్ బెంగాల్ రైల్వేను ప్రభుత్వమువారు స్వంతముగా నడుపుటకు ఆలోచనలు జరుగుచున్నవని అజీజ్ గారి ప్రశ్నకు పార్సన్సు గారు ప్రత్యుత్తరమిచ్చిరి

రాజప్రతినిధిని అభినందించుట

ప్రశ్నోత్తరములైన తరువాత సభాధ్యక్షుని యనుమతిని బడసి యుల్లాబసెంగ్ గారు యీ క్రింది తీర్మానమును గావించిరి —"ఢిల్లీకి సమీపమున తమ రైలును బద్దలు చేయవలెనని చేసిన నీచప్రయత్నములో సహాయము పొందక భగవదనుగ్రహముచే సురక్షితముగా నుండిన ఇర్విన్ ప్రభువును ప్రభ్వినియు యీ సభవారు మనఃపూర్వకముగా నభినందించుచున్నారు. మరియు నీ దుష్కార్యమును సభవారు తీవ్రముగా ఖండించుచున్నారు"

ఈ తీర్మానము నుపపాదించుచు సుప్రసిద్ధశాంతిస్థాపకులు హమ్బర్, రామ్సేమాక్డొనాల్డుగార్లతో ఇర్విన్ ప్రభువు సమానుడని భావించి త్రిభాషాసించగలదని యుల్లాబసెంగుగారు చెప్పిరి ప్రస్తుత రాజ్యాంగ విధానమును ఖండించుచు అరాజకత్వమునుకూడ ఖండించుట సభవారిధర్మమై యున్నదని వారు చెప్పిరి

సర్ జేమ్సు క్రెరార్

ఈ తీర్మానము నామోదించుట తన కర్తవ్యమని సంప్రదాయక పద్ధతియని, ఇర్విన్ ప్రభువు వచ్చిన అసంఖ్యాకములగు తంతివార్తలు ప్రత్యుత్తరమొసంగుచు నిట్టి దుండగీండ్రు దేశద్రోహులని రాజప్రతినిధియే వ్యక్తముచేసెననియు క్రెరార్ గారు చెప్పిరి. ఇట్టి హీనకార్యములను చేసినవారిని పట్టుకొని దండించుటయందు తమ పరిశోధకులు విని యోగింపబడుదురని వారు చెప్పిరి (వార్తము)

మాల్వీ యాకూబ్

శాసనసభోపాధ్యక్షుడు మౌల్వీ మహమ్మద్ యాకూబుగారు తీర్మానమును బలపరచుచు, గిబ్సన్ ప్రభువుతప్ప నింకే రాజప్రతినిధియు ఇర్విన్ ప్రభువుతో సమానము కాడని చెప్పెను

జుల్ఫికర్ అలీఖాన్

రాజప్రతినిధి కేదైన నపాయము జరిగిన భారతప్రజలందరికిని అప్రతిష్ట వచ్చియుండెడిదని జుల్ఫికర్ అలీఖాన్ గారు చెప్పిరి.

పండిత మదనమోహన మాలవ్యా, సర్ డార్సీ లిండ్సే గారలు తీర్మానమును వినకను బలపరచినపిమ్మట శాసనసభాధ్యక్షుడు తన మనఃపూర్వకముగు సానుభూతిని తెలియజేసెను ఆటుపిమ్మట తీర్మానము అంగీకరింపబడెను.

గవర్నరు జనరలు ఆమోదించిన బిల్లులు

అనంతరము శాసనసభ వారు ఆమోదించి రాజప్రతినిధి యంగీకారమును బడసినబిల్లుల పట్టికను అధ్యక్షుడు చదివెను.

సెలెక్టు కమిటీ రిపోర్టు

ఇన్ కంటు ప్రీమియర్స్ బిల్లునుగూర్చి సెలెక్టు కమిటీవారి నివేదికను టి. యల్. మిత్తరుగారు సభవారికి నివేదించిరి. అపాయకరమగు మందుపస్తువుల బిల్లును విచారించుటకు సంఘములో సర్. యఫ్. హాజ్ గారు నియమింపబడిరి కంటోన్మెంట్సు అకామిడేషన్ బిల్లును విచారించుటకు యేర్పడిన సెలెక్టుకమిటీలో సర్ హమ్మోర్, కేల్కారు గారలు నియమింపబడిరి ట్రాన్సఫర్ ఆఫ్ ప్రాపర్టి బిల్లు సవరణ పత్రమును టి. యల్. మిత్తరుగారు ప్రతిపాదించిరి.

జనీవా కన్వెన్షనును ఆమోదింపకుండుట

తరువాత సర్ బి యన్ మిత్రాగారు యీ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి

"పదునాలుగవ అంతర్జాతీయ కార్మిక సభలో కార్మికులయందు కనీసపు కూలి నిర్ణయించుటకు చేసిన సలహాలను చిత్తు కన్వెన్షను (రాష్ట్రకన్వెన్షను) ను ఈ సభవారు విచారించిరి కాని చిత్తు కన్వెన్షనును అంగీకరింపరాదని ఈ సలహాలనుకూడ అంగీకరింపరాదనియు గవర్నరు జనరలు గారికి సిఫారసు చేయుచున్నారు."

సవరణ

పండిత హృదయనాథ కుంజ్రూగారు 'భారత కార్మిక సమస్యా విచారణ సంఘము ఇండియన్ లేబరు కమిషను, నివేదికను సమర్పించువరకు అనుకూలను తీర్మానములో చేర్చవలసినదని సవరణను ప్రతిపాదించిరి.

ఈ సవరణను ప్రతిపాదించుచు పండితు డిట్లు చెప్పెను. ఈ కన్వెన్షనును అంతర్జాతీయ లేబరు సభవారు అంగీకరించి యున్నప్పటికిని ఇది భారతదేశములో ఇంతవరకు అంగీకరింపబడలేదు. ఈకన్వెన్షను అంగీకరించుట చాల కష్టము కలదు. దానిని అంగీకరించినచో 10 సంవత్సరములవరకు దానికి మార్పు లుగాని, కలుపుటలుగాని చేయుట వీలులేదు ఈదేశమునందలి కార్మికపరిస్థితులను విచారించుటకు లేబరుకమిషను ఏర్పాటు గావింపబడెను ఇప్పుడు జనీవాకన్వెన్షనును అంగీకరించినచో 10 సంవత్సరములవరకు లేబరుకమిషను సిఫారసులను అమలులో పెట్టుటకు వీలులేదు కావున లేబరుకమిషను నివేదించువరకు జనీవా అంతర్జాతీయ సభవారు చేసిన సలహాలను అంగీకరింపరాదని కోరుచున్నాను.

తీర్మానమునకు ప్రతిఘటన

అనంతరము తీర్మానమును, సవరణనుకూడ ప్రతిఘటించుచు లేబరుకమిషను సిఫారసులకును జనీవాసభవారి సిఫారసులకును సంబంధము లేదని మాటిన్ చౌదరీగారు చెప్పిరి.

మాల్వీ షఫీదావూదీగారు మాటిన్ చౌదరీగారితో కలసి తీర్మానమును ప్రతిఘటించుచు జనీవా కన్వెన్షనును సమర్థించిరి

తీర్మానమును వోటుకు పెట్టవలెనని మాటిన్ చౌదరీగారు బలవంతపెట్టగా వోట్లు పుచ్చుకొనబడెను

పండిత హృదయనాథ కుంజ్రూగారిచే సవరింపబడిన భూపేంద్రనాథ మైత్రాగారి తీర్మానము ఆమోదింపబడెను. 47 గురు అనుకూలురు, 3 రు ప్రతికూలురు. జాతీయవాదులలో చాలమంది ప్రభుత్వమువారితో కలసి వోటు చేసిరి. సెంట్రల్ ముస్లిమ్ పార్టీలో సభ్యులు తటస్థముగా నుండిరి

సభ అంతటితో విరమింపబడెను మరల రేపు సమావేశమగును. (అ. ప్రెస్.)

అభిశంసనతీర్మానము

ఢిల్లీ, జనవరి 21.— నేటిదినము భారతశాసనసభ సమావేశము కాగానే అధ్యక్షునిపై విశ్వాసరాహిత్యమును సూచించుటకై అడ్జర్నమెంటు తీర్మానముపపాదింప ఆగరు మూరుగారు నోటీసు ఇచ్చిరి ప్రభుత్వపు ఎగ్జిక్యూటివు కౌన్సిలు సభ్యుల సమావేశము జరిగినదనియు వారు ఆ తీర్మానము విషయమై చర్చ జరిపి రనియు తెలియుచున్నది అందుపై ఆగరు మూర్ గారు తీర్మానము నుపసంహరించుకొనిరి అ. ప్రె

గాంధిమహాత్ముని పటమును వెల్లడించుట

అమెరికా దేశీయుడగు మేయరు మానసుగారు మహాత్ముని ప్రశంసించుట

చిత్తరాలో దేశబంధు మెమోరియల్ హైస్కూలు భవనమున జరిగిన ఆహారశాల వార్షికసభలో గాంధి మహాత్ముని పటమును వెల్లడింపవలెనని కార్యనిర్వాహకులు దేశసందర్శనార్థము అమెరికానుండి భారతదేశమునకు వచ్చిన మేయరు మానసుగారిని కోరిరి. "ఏసుక్రీస్తుగారు బోధించిరి కాని అప్రయుక్త ఉపదేశముల నెవరును నకంప చేయగలిగియుండలేదు. అయితే ప్రస్తుతకాలమున ప్రపంచమునందు మనసంఘమున గంభీరవిశ్వాసముగల మహాపురుషుని (గాంధి మహాత్ముడు) జీవితమును, మానవులును శత్రులనుకూడ బాధింపవచ్చురు, లేక చెరసాలలో బంధింపవచ్చును కాని, ఆతని ఉపదేశములను వారు నశింపచేయజాలరు అని ప్రపంచమునందంతటను వ్యాపించుటవలననే ప్రపంచమునందుగల ఖ్యాతి మంతయును వలసిందని అహింసాతత్వమును శాశ్వత కాలమునకలదు" అని మేయరు మానసుగారు నుడివిరి (ఫ్రీ ప్రెస్)

ఇన్సూరెన్సు చెన్నపుర ఏజంట్లు — రాజా కంపెనీ 201, హైకోర్టు రోడ్డు, మదరాసు వీరు పంపిన పాంఫిలెటుబుక్కుని ప్రశంసాపత్రముల పుస్తకమును స్వీకరించితిమి. ఈ పాంఫిలెటుబుక్కు కోరినవారికి ఉచితముగా వియ్యబడును. ఈ పుస్తకములో చాలమంది ప్రముఖులు యీ మిల్కు ఫుడ్సును ప్రశంసించుచు వ్రాసిన ప్రశంసాపత్రములును స్టానాకారము మీద పిక్చర్లి చక్కగా ముద్రింపబడెను. చాలమంది ప్రసిద్ధ డాక్టరులు వ్రాసిన ప్రశంసాపత్రములు కూడ నిందుగలవు శిశువు లావు, మేకపాలతోగాని, లేక కల్తీలేని పశువుపాలతో పాలు మొదలగువానితో కలిపిన్నగ్లిపాలకు సమానముగును. ఇవి వాడి చాలిన్నపిల్లలకు పాలిచ్చిన పిల్లలకు కలుగునట్టి మలబద్ధకము, అజీర్ణము, వాంతులు, ఈడ్పుజ్వరము మొదలగు వ్యాధులను ఆటంకపరచి మంచి ఆకలిని, ఆరోగ్యమును గలిగించునట్టి హెల్త్ ఫుడ్స్ (ఫుడ్సు) డక్స్ లాన్, హాదరాబాదునగరమున సుప్రసిద్ధులగు ఇన్స్టిట్యూట్ యూన్యుఫాక్చరింగు కంపెనివారిచే తయారు చేయబడినవి.

బెంగాలు కాంగ్రెసు ఎన్నికల తగాదా

మోతీలాలు నెహ్రూగారి తీర్పు

బెంగాలు కాంగ్రెసువారు ఐకమత్యమును వహింపవలెనని వారుకోరుట

అలహాబాదు, జన 20 — బెంగాలు ఎన్నికల తగాదా విషయములో శ్రీ పండిత మోతీలాల్ నెహ్రూగారు తమ తీర్పు నొసంగియున్నారు. దీనికి సంబంధించిన విచారణలో దర్యాప్తు చేయబడిన యంశముల నన్నింటిని వారు పూర్తిగా చర్చించుచున్నారు. మిడ్నాపూరు, డార్జిలింగుల జరిగిన ఎన్నికల వారు ధ్రువపరచి, చిట్టగాంగువారిచే నెన్నుకొనబడిన ప్రతినిధులలో నెనమండుగురి ఎన్నికను రద్దుపరచిరి. మరియు వంగరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిచే నియమితుడైన బోగ్రాసభ్యుని సభ్యత్వమును కూడా రద్దుపరచిరి కావున, వంగరాష్ట్ర కాంగ్రెసు సంఘములో తొమ్మిది ఖాళీస్థలము లేర్పడినవి వీనికి మామూలు ప్రకారం ఎన్నికలు జరుగును.

కార్యనిర్వాహక సంఘమువారు దస్తావేజుల సృష్టించిరని నిరూపింపబడలేదు.

వంగరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘమువారు కొన్ని దస్తావేజుల సృష్టించియుండిరని వారిపై గొనిరాబడిన నేరమును విమర్శించుచు, పండితు లిట్లు నుడువుచున్నారు:— "సక్రమమైనవి కావని నుడువబడు దస్తావేజులన్నియు సృష్టింపబడినవని నిర్ణయించుటకు ప్రబలమైనట్టియు, నమ్మదగినట్టియు సాక్ష్యముండవలయును. అటువంటి సాక్ష్యమేమియు గొనిరాబడియుండలేదనియే నాయభిప్రాయము. ఎన్నికలు సక్రమమార్గమున నడుపబడలేదను యనుమాన లేశమే కలిగినదని నుడువవచ్చునుగాని, అంతకుమించి యేమి చెప్పుటకును వనుపడదు"

చిట్టగాంగులో దుండగీండ్ర చర్య

చిట్టగాంగునందు జరిగియుండిన సభగూర్చి చర్చించుచు, శ్రీ పండిత మోతీలాల్ నెహ్రూగారిట్లు నుడువుచున్నారు:- సెప్టెంబరు 21 వ తేదీనాడు చిట్టగాంగు సభలో జరిగియుండిన ట్లు మరియెచటను, ఏ కాంగ్రెసుసభలోను యింత యసహ్యకరముగ నల్లరి జరిగియుండలేదు. కాంగ్రెసుతో నెట్టి సంబంధమును లేని దుండగీండ్రే దీనికి ముఖ్యకారకు లనుటలో నెట్టి సందియము లేదు. కాని కాంగ్రెసు వాదులలోనే కొందరు దుండగీండ్రను సభకు తోడ్కొనిరాక పోయినను, వారిని ప్రోత్సహించిరనుట తథ్యము. ఈ దర్యాప్తుకు సంబంధించినంత వఱకు యీ సంభవమును గురించి యింతకన్న నెక్కుడు విమర్శించుట యనవసరము. కాని, ప్రస్తుత స్థితిగతులగురించి, ఈ జిల్లాలోని కాంగ్రెసువాదు లందరు జిల్లా కాంగ్రెసు సంఘమును చక్కగా పునఃప్రతిష్ఠ చేసెదరని నమ్ముచున్నాను

"ఈవిభేదము లంతమొందవలయును"

తుదిపలుకుగా పండితు లీయాశయమును వెల్లడించుచున్నారు:— "ఈ దర్యాప్తును జరుపుటలో నాకు తోడ్పడిన వారికందరికి నా కృతజ్ఞత, గడచిన కొద్ది కాలములో సంభవించియుండిన విషాద వృత్తాంతము నిక మరచిపోవుదురుగాక. ఇటీవల కొన్ని సంవత్సరములుగా వంగదేశమున వ్యాపించు కాంగ్రెసువాదులలో ప్రబలియున్న పక్షము లంతరించి, వారందరు దేశమునకేకాక భారతదేశముయొక్క లక్ష్యముకొరకై కలిసి పనిచేయుదురుగాక, వంగదేశమునకే కాక భారతదేశమున కంతకును యదృష్టదినములు వచ్చినట్లే యగును. నేను ఎన్నిక తగాదా పరిష్కరించుటకు నుంగు నాయుదర్శితము నకు పనికివచ్చునని నమ్మెదను". (ఫ్రీ ప్రె)

పోలీసు సోదాలు

కలకత్తా, జనవరి 20 — పోలీసువారు నేటిదినము స్వాధీన పత్రికా కార్యాలయమును సోదాచేసి కాంగ్రెసు వంటి ప్రతులను కొన్నిటిని తీసికొనిపోయిరి. రాజద్రోహ నేరముపై పత్రికా సంపాదకుని అరెస్టుచేసిరి

నీతిబాహ్యమగు గ్రంథము లున్నవనుసందేహముపై నేటిదినము పోలీసువారు బరోడా ఏజన్సీ పబ్లిషర్సు కార్యాలయము సోదాచేసిరి. (ఫ్రీ ప్రె)

శాసనసభ్యులను కాంగ్రెసుసభ్యుల రాజీనామాలు

భారతశాసనసభ (అసెంబ్లీ)

శ్రీయుత సత్యేంద్రచంద్ర మిత్రగారు రాజీనామా నిచ్చిరి భారత శాసనసభ 31-7-1930 వరకు విరమింపబడదని రాజప్రతినిధి ప్రకటించెను
అసాము శాసనసభలో 7 గురు రాజీనామా నిచ్చిరి
ప్రియలాలు శ్యాంనోహంద్రనాలు చౌదరి, యోగీంద్రకిశోర చౌదరిగార్లు రాజీనామా నిచ్చిరి. వీరితో కలసి మొత్తము 7 గురు రాజీనామాల నిచ్చిరి

సంయుక్తరాష్ట్రముల శాసనసభ

చౌదరీ ధర్మసింగసింగుగారు రాజీనామా నిచ్చిరి.

పండిత సీతాకంఠవాపుగారు

"ఈనెల 18-వ తేదీని సభజరుగునరకు రాజీనామా నియ్యరాదని లాహోరులో నన్నుకోరుటచే నే నింతవరకు వేచియుంటినిగాని నేను కాంగ్రెసు ప్రతినిధిగా నెన్నుకొనబడినందున నేను రాజీనామానియ్యకతప్పదు కావున నేను కాలయాపన చేయుటకు నవకాశముండు నేమియును నాకు కనబడుటలేదు" అని దాసుగారు ప్రకటించిరి.

భారత సిక్కుసంఘసభ - శాసనసభలకు రాజీనామాలు

కాంగ్రెసువారి తీర్మానము ననుసరించి సిక్కులుకూడ రాజీనామాలను పంపవలెనా ? అను విషయమును పరిష్కరించుటకు త్వరలోనే భారతసిక్కుసంఘసభ జరుగును

(ఫ్రీ ప్రెస్)

లాహోరు కాంగ్రెసు తీర్మానములు

పారిసు నగరమునందలి భారతీయుల నామోదించుట

"2-1-1930 వ తేదీని పారిసునగరమునందలి భారతీయు లందరును సమావేశమై సంపూర్ణ స్వరాజ్యమును బడయుటకు సర్వశక్తులను వినియోగించి పనిచేయునట్లు లాహోరు కాంగ్రెసు సభవారు చేసిన దృఢప్రతిజ్ఞను యీసభవారు మనఃపూర్వకముగా నామోదించుచున్నారు బ్రిటిషు సామ్రాజ్యవాదులు మాట నిలకడలేకుండ నుండుటచే భారతీయుల గౌరవ ప్రతిష్ఠలకును పవిత్రతకు వారి జోక్యమువలన సంపూర్ణ స్వరాజ్యప్రకటనమే సముచితమనికూడ నీసభవారు నమ్ముచున్నారు" అను తీర్మానము నామోదించిరి అని పారిసు నగరమునుండి భారతకాంగ్రెసు కార్యాలయమునకు తంతివార్త పంపబడెను. (ఫ్రీ ప్రె)

పంజాబులో సంపూర్ణస్వరాజ్య వాసరోత్సవము

రాష్ట్రమునందంతటను యేర్పాటులు

ఈ ఉత్సవము యీనెల 26 వ తేదీ ఆదివారమునాడు జయప్రదముగా జరుపుటకు పంజాబులో మంచి యేర్పాటులు చేయుచున్నారు. ఈనెల 19 వ తేదీ నాడు మంగళము లాహోరులో భారత కాంగ్రెసు సన్మానసంఘ కార్యాలయమునకు వాలంటీరులసభ జరిగినది "ఈ ఉత్సవము జయప్రదముగా జరుపుటకు వాలంటీరులు నగరకాంగ్రెసు సంఘమునకు తోడ్పడవలెను ప్రచారముకొరకు యీనెలలో గాను చాల ఊరేగింపు నడుపవలెను ఈనెల 23 వ తేదీని మొదటి ఊరేగింపు జరుపవలెను వాలంటీరులు పలు యూనిఫారములో నాయూరేగింపులో పాల్గొనవలెను వాలంటీరు లందరు ప్రతినిమను ఊరేగింపులో పాల్గొనుచుండవలెను రాష్ట్రమునందంతటను వాలంటీరు దళములు ఈ కార్యములందరి కాంగ్రెసు సంఘములకు తోడ్పడి ఉత్సవమును జయప్రదముగా కొనసాగింపవలెను" అను తీర్మానము లాసభలో నామోదింపబడెను

బహిరంగసభ

19 వ తేదీని బహిరంగసభకూడ జరిగినది సంపూర్ణస్వరాజ్యవాసరమున అందరునుకూడ పాల్గొనవలెనని పలువురు ఆసభలో నుపన్యసించిరి

మండలములలో యేర్పాటులు

మాంటుగొమరీ, హోషియార్పూరు, అమృతసరు లూధియానా, ముల్తాను మండలము లన్నిటిలోనుకూడ యేర్పాటు లన్నియును చాల చురుకుగా జరుగుచున్నది.

మహమ్మదీయులుగూడ ఉత్సవములో పాల్గొనవలెను

మహమ్మదీయనాయకుల ప్రకటన

ఈ ఉత్సవమున పంజాబు రాష్ట్రమునందలి మహమ్మదీయు లందరునుకూడ మనఃపూర్వకముగా పాల్గొనవలెనని భారతవాసుల పరాధీనతనుండి తొలగించుటకు పనిచేయుటయే మహమ్మదీయులకు ముఖ్యకర్తవ్యమైయున్నది మనోరథము సిద్ధించుటకు వలయునట్టి త్యాగములొనరించుటకు మహమ్మదీయులుగూడ సంసిద్ధులు కావలెను. ఈ విషయమున నిరర సంఘములకు మహమ్మదీయ సంఘమే స్వరాజ్య సేనాముఖమున నిలువవలెను ఏకాంతస్థలములలో కూర్చుండి నట్టి ప్రార్థనలు నలుపువారికంటె వైర్యసాహసములతో కష్టములకధికముగా గురియైనవారికే దుల్లహుడు అధికముగు లభము బడయుచుండుట ప్రసిద్ధము అని మౌలానా అబ్దుల్ ఖాదర్ ఖుసూరి, మౌలానా జాఫరు అలీఖాను, మౌలానా అబ్దుల్ రహమ, అతుల్ సాబఖారీ, మౌలానా ఎస్. హెచ్. హసముద్దీను మౌలానా మహమ్మదుబ్దుల్లా (లూధియానా) గార్లు ప్రకటించిరి.

అఖిలభారత ట్రేడుయూనియను కాంగ్రెసు

కార్యసంఘ సమావేశము

జెమ్షెడ్పూరు, జనవరి 20 — ఆదివారము ఉదయము 9-30 గంటలకు మహారాష్ట్రమండల భవనమున అఖిలభారత ట్రేడు యూనియను కాంగ్రెసు కార్యసంఘ సమావేశము ప్రారంభమయ్యెను. సుభాస్ చంద్రబోసుగారు అధ్యక్షతవహించిరి. బూపనదత్తు, కాలిసేను, ముదిసేను, షర్తిదు సరుదత్ సింగు, కల్యాణి, దేశపాండిగార్లు ఈ సభకు వచ్చియుండిరి. నిన్నటిదినము ప్రధానసమస్యలపై తీవ్రముగు చర్చజరిగెను కాని యెట్టి నిర్ణయము గావింపబడలేదు నేటిదినము ఉదయము 9 గంటలకు మరల సభ జరుగును.

(ఫ్రీ ప్రెస్)



పటేలు : ప్రభుత్వము

భారతశాసనసభా గౌరవమును కాపాడుటలో నేమి, అధ్యక్షపదవీ గౌరవమును కాపాడుటలో నేమి, పటేలుగారిని మించినవా రింకొకరు గనుపింపరు. ఉత్తమ పార్లమెంటరీ సాంప్రదాయముల ననుసరించుటలో, వీరు ఇంగ్లండును గూడ మార్గదర్శకు లయిరి. కాని, వీరివైఖరి అధికారవర్గ సాంప్రదాయములలో పెరిగిన వారికి కంటకముగ నున్నది. భారతశాసనసభలో పార్లమెంటు సభా సాంప్రదాయములు పెరుగుట వీరి కిష్టము లేదు. భారతశాసనసభకు ప్రత్యేకకార్యాలయ మేర్పడు నిమిత్తము పటేలుగారు చేసినప్రయత్నములకు అధికారవర్గము అడ్డుపడెను గాని, పటేలుగారిసంకల్పము నెగ్గెను. భారతశాసనసభలో భద్రమునిమిత్తమై చేసెడి ఏర్పాటులను, అధ్యక్షుని యనుమతితో గావింపవలయు ననుట, సామాన్యధర్మము. పార్లమెంటు సభలో నిట్లనే జరుగుచున్నది. శాసనసభా భవనమువెలుపల పోలీసువా రెట్టి ఏర్పాటుల గావించినను, లోపల మాత్రము అధ్యక్షుని యనుమతి లేనిది, ఎట్టి ఏర్పాటుల గావింపగూడ దనుట న్యాయముగ నున్నది. ఈ విషయమును విచారించుట కేర్పడిన వాచ్ వార్డు కమిటీవా రిటులనే భావించిరి. పటేలుగారీ కమిటీ నిర్ణయము ననుసరింపదలచిరి. కాని అధ్యక్షునియనుమతి లేకనే పోలీసు కమిషనరుగారు పోలీసువారిని గ్యాలరీలలోను మందిరమునందును నిలుపుటయు, ప్రభుత్వమువారు వీరిచర్యను ఆమోదించుటయు జూడ, అధ్యక్షపదవి మర్యాదలను వీరింకను గ్రహింపలేదని విదితమగును.

పార్లమెంటరీ సాంప్రదాయములలో పెరిగిన ఇర్విను ప్రభువుగారయినను, అధికారవిజృంభణము నరికట్టనియెడల, భారతశాసనసభకు తీరని యవమానము గలుగును. కాంగ్రెసు పక్షమువారు శాసనసభలను బహిష్కరించుటతో, వీని గౌరవ మిదివరకే క్షీణించెను. అధ్యక్షునిగౌరవము గూడ నామమాత్రము గావింపబడునో, వీనియం దెవరికిని లక్ష్య ముండజాలదు. భారతశాసనసభను ప్రజలు సామాన్యముగ ప్రవేశించెడి ప్రదేశముక్రింద నెంచి, పోలీసువారు తమయధికారమును చలాయింపజాలరు. వాచ్ వార్డు కమిటీవా రిందు కంగీకరింపలేదు. హోం మెంబరును, కమిటీ అధ్యక్షులు నగు క్రేరారుగారు, భిన్నాభిప్రాయమును ప్రకటించినను, భారతశాసనసభను ప్రజలు సామాన్యముగ ప్రవేశించెడి ప్రదేశమని తెలిపియుండలేదు. అధ్యక్షులు గోష్ఠిచో, గ్యాలరీలలో యూనిఫారము లేని పోలీసు లొక రిద్దరు కూర్చుండవచ్చునని మాత్రము పైకమిటీవారు సూచించిరి. పార్లమెంటు సభలో గూడ నిట్టి యాచారమే అమలునం దున్నది. అధ్యక్షుని యధికారమును పోలీసువారు త్రోసికొంచుటచే, గ్యాలరీలలో నున్నవారి నందరను పటేలుగారు పంపివేయ వలసివచ్చెను. ఇందువలన కొందరు ప్రేక్షకుల కిబ్బంది గలిగినను వారికి వేరు ప్రతిక్రియ లేకపోయెను. క్రేరారుగారు పోలీసువారిని పంపివేయకుండ నాటంకపరచుట కేదియో ప్రస్తావింపదలచిరి గాని, వీలు లేకపోయెను. ఇండియా ప్రభుత్వమువా రీవిషయమై ప్రకటన గావించిరి ప్రభుత్వమువారు శాసనసభారక్షణకు బాధ్యులనియు, అధ్యక్షుని కిట్టి అధికారము లేదనియు, ఢిల్లీ ఛీఫ్ కమిషనరుగారి కోర్కెను ప్రభుత్వమువారు గౌరవింపవలసివచ్చె ననియు, వాచ్ వార్డు కమిటీ సిఫార్సులను హోంమెంబరుగా రంగీకరింపలేదనియు, ఇండియా ప్రభుత్వ ప్రకటనము దెలుపుచున్నది. భారత శాసనసభాధ్యక్షుని గౌరవము నిది భంగపరచుచున్నదని చెప్పవచ్చును. భారతశాసనసభవారి సిబ్బందియే, ఆంతరంగిక రక్షణపు ఏర్పాటుల గావింపవలయునని, వాచి అండు వార్డు కమిటీవారు నిరూపించిరి. పార్లమెంటుసభలోను ఇటులనే జరుగుచున్నది. ఇట్టి స్థితిలో ప్రభుత్వమువారు పోలీసువారి చర్యను సమర్థించి, అధ్యక్షుని చర్యను ఖండించిన రీతి, ప్రాజ్ఞులకు విశ్వాసము గలిగింపజాలదు. భారత శాసనసభలో నిలిచియున్న జాతీయ పక్ష సభ్యులు అధ్యక్ష పీఠ గౌరవమును కాపాడుటకు పట్టుదల జూపెదరని నమ్మెదము. ప్రెసిడెంటు పటేలుగారిపై ప్రభుత్వమువారు అభిశంసన తీర్మానము దెచ్చెదో, జాతీయపక్షమువారు తమ శాసనసభ్యత్వములకు రాజీనామా నిచ్చుటకును, పటేలుగారియండ నిలుచుటకును నిశ్చయించిరని వార్తలు దెలుపుచున్నవి. శాసనసభాగౌరవమును కాపాడుటకై యావచ్ఛక్తిని ధారబోయుచున్న పటేలుగారి గౌరవమునకు భంగము కలుగుచున్నపుడు, శాసనసభ్యులు నలుపదగిన కనీస ధర్మము తమ సభ్యత్వములకు రాజీనామా నిచ్చుటయే యని చెప్పవచ్చును. ముం దేమి జరుగునో చూడవలయును. శాసనసభ చారిత్రమున పటేలుగారి నామము సువర్ణాక్షరములతో లిఖింపబడక మానదు. శాసనసభలో వి. జె. పటేలుగారు అధికారవర్గనిరంకుశత్వము నెదుర్చుచుండ, వీరిసోదరు లగు వల్లభాయి పటేలుగారు శాసనసభకు వెలుపల దీని నెదుర్చుచున్నారు. ఇరువురు సోదరులును, ప్రజాస్వాతంత్ర్య రక్షణకై భిన్నప్రదేశముల నుండి పాటుబడుచు, దేశమాతకు అనుంగుపుత్రులై వెలయుచున్నారు. ఈసోదరద్వయము దేశస్వాతంత్ర్యసిద్ధికై పాటుపడుటకు, పరమేశ్వరుడు వీరికి ఆయురారోగ్యముల నొసగు గాక!

బెంగాలు కాంగ్రెసు వివాదనిర్ణయము

దేశస్వాతంత్ర్యమునకై యావచ్ఛక్తిని వినియోగింప సమకట్టిన కాంగ్రెసుసభ్యులమధ్య వివాదములు చెలరేగుట, మిగుల శోచనీయము. రాజకీయవ్యవహారములలో ముందడుగు వైచెడి వంగదేశమునం దిట్టి కలహములు దేశపురోభివృద్ధికి ప్రతిబంధకముగ పరిణమించినవి. వంగదేశవివాదము లాహోరు కాంగ్రెసు సభలో విశేషప్రాముఖ్యము బడసెను. దీని నిమిత్తమై కాంగ్రెసు సంఘసభ విశేషకాలము గడుపవలసివచ్చెను. ఇంతకు పూర్వము పండిత మోతీలాల్ నెహ్రూగారు డాక్టరు పట్టాభిసీతారామయ్య గారిని, వివాదసందర్భములను విచారించి రిపోర్టు బంపు నిమిత్తము కలకత్తా కంపియుండిరి. వీరి రిపోర్టును నెహ్రూగారు పరిశీలించి అంత్యనిర్ణయము గావింపవలసి యుండెను. కాని, ఒకపక్షమువారు సీతారామయ్యగారిపై పక్షపాత నిందారోపణలమోపి, నక్రమ విచారణ కడ్డు గలిగించిరి. సీతారామయ్యగారిని నిందించుటలో, వీరు పరోక్షముగ కాంగ్రెసునిందకే గడంగిరి. ఇట్టి దుస్థితిసమయమున, నెహ్రూగారే వంగదేశ వివాదమును స్వయముగ విచారించుటకు సమకట్టిరి. లాహోరు కాంగ్రెసుసభ గడచిన పిమ్మట, వీరు విచారించెద మనిరి కాంగ్రెసుసభ ముగియగనే, నెహ్రూగారు కలకత్తాకు బోయి విచారణసలిపి, తమ నిర్ణయము నిపుడు ప్రచురించిరి. వీరు సిల్హెట్టు, మాల్దలిండు ఎన్నికలను స్థిరపరచి, చిటగాంగుకు సంబంధించిన ఎనిమిది మంది సభ్యుల ఎన్నికలను రద్దుజేసిరి. జోగ్రాసభ్యుని ఎన్నికనుగూడ రద్దుజేసిరి. ఇందువలన, వంగరాష్ట్ర కాంగ్రెసు సంఘమునందు తొమ్మిదిఖాళీ లేర్పడును. వీనిని మున్ముందు నింపవలయును నెహ్రూగారి నిర్ణయమునకు బెంగాలు కాంగ్రెసు సభ్యులు కట్టుబడి, యింతటితో తమవివాదములను మానుకొందు రని నమ్మెదము. వివాదమునకు సంబంధించిన ఇరుపక్షములవారును సామాన్యులు గారు. ఒకపక్షమునకు సుప్రసిద్ధనాయకు లగు సేనగుప్తగారు నాయకులు. రెండవ పక్షమునకు దేశారాధనతత్పరు లగు సుభాష చంద్రబోసుగారు నాయకులు. ప్రస్తుత సందిగ్ధ సమయమున నిట్టి ప్రముఖుల మధ్య వివాదములు చెలరేగుచో, కాంగ్రెసు ప్రచారమున కెంత నష్టము వాటిల్లునో యూహింపవచ్చును. సెప్టెంబరు నెలలో జరిగిన కాంగ్రెసుసభలో జరిగిన కొట్లాట మిగుల అవమానకరమని, నెహ్రూగారు నిరసించిరి. ఇకముందు వంగదేశమున కాంగ్రెసు సంఘైక్యతకు ఎట్టి భంగము వాటిల్లకుండు గాక యనియు, కాంగ్రెసు కక్షలింతటితో సంతరించి దేశస్వాతంత్ర్యసిద్ధికై కాంగ్రెసుసభ్యు లెల్లరును కలసి పనిచేసెదరు గాక యనియు, పండిత మోతీలాల్ నెహ్రూగారితోపాటు దేశక్షేమము గోరువా రందరును ఆశింపక మానరు.

బర్కెన్ హెడ్డు ప్రభువు దేశభాషాపత్రికలు

బర్కెన్ హెడ్డు ప్రభువు హిందూదేశమునందలి దేశభాషాపత్రికలపై మండిపడుట వింత గాదు. దేశభాషాపత్రికల మూలమున, దేశస్వాతంత్ర్యసందేశము జనసామాన్యమునందు వ్యాప్తమగుచున్నది. కుగ్రామములవారు గూడ స్వరాజ్య సందేశమును గ్రహించుచున్నారు. స్వాతంత్ర్యసంపాదనాసక్తిని జూపుచున్నారు. జనసామాన్యమునకు తామే ట్రస్టీలమనియు సంరక్షకులమనియు గర్వోక్తుల బలుకుచుండెడి బర్కెన్ హెడ్డు ప్రభువుగారు, ప్రజలు

తమ ప్రగల్భముల నంగీకరింపనందుకు విచారపడుట సహజము. దేశభాషాపత్రికలే వీరి గర్వోక్తులకు ముఖ్యప్రతిబంధకముగనున్నవి. 'ఏమియు చేత గాకున్న వెక్కిరింపు' మను సామెతవిధమున, దేశభాషా పత్రికా నిర్వాహకులు ప్రపంచమునం దెల్ల విద్యావిహీనులని, బర్కెన్ హెడ్డు ప్రభువుగారు గర్జించి, 'శేషంకోపేన పూరయేత్' అను సామెత ననుసరించిరి. దేశభాషాపత్రికలను నిర్వహించిన వారిలో, లోకమాన్యతిలకు, మహాత్మాగాంధి, దేశబంధుదాసు, లాలాలజపతిరాయి, మున్నగు నాయక శ్రేష్ఠులు గలరని, బర్కెన్ హెడ్డు ప్రభువుగారు గ్రహింపవలయును. వీరికి చదువు రాదని, బర్కెన్ హెడ్డు ప్రభువుగా రయినను దెలుప సాహసింపజాలరు. హిందూదేశము పరాధీనస్థితిలో నుండుటచే, దేశభాషాపత్రికలకు తగినంత ప్రోత్సాహము గలుగకున్నను, స్వాతంత్ర్యసిద్ధికి పిమ్మట, దేశభాషా పత్రికలే ప్రధానస్థాన మాక్రమింపకమానవు. అట్టి సమయమున, దేశభాషలలోనే, పరిపాలన వ్యవహారము లన్నియు జరుగును. శాసనసభావ్యవహారములు వీనియందే కొనసాగును. విద్య దేశభాషలందే గఱపబడును. అట్టి సమయమున విద్యానిరతు లెల్లరను దేశభాషాపత్రికలనే ఆదరింపవలసివచ్చును. బర్కెన్ హెడ్డు ప్రభువుగారి దూషణలు దేశభాషాపత్రికల నేమాత్రము నిరుత్సాహ పరుపజాలవు. బర్కెన్ హెడ్డు ప్రభువుగారే ఇండియా మంత్రిగ నుండుట తటస్థించినచో, వీ రీసరికి దేశభాషాపత్రికల నన్నిటిని అణచివైచి యుందురు. వారు తమ కట్టి యవకాశము లభింపనందుకు వీ రెంత గుందుచున్నారో యూహింపవచ్చును.

గోశ్చెను ప్రభువు ద్వంద్వప్రభుత్వము

మద్రాసుగవర్నరుగ బనిచేసిన గోశ్చెనుప్రభువు ద్వంద్వప్రభుత్వముగూర్చి యిటీవల గావించిన ప్రసంగమును జూచిన, చెన్నరాజధానిలోగూడ, ద్వంద్వపరిపాలన మపజయము గాంచెనని, స్పష్టమగును. ప్రజలకు పరిపాలనబాధ్యతను నేర్పుటకు, ద్వంద్వపరిపాలనము నెలకొల్పబడెను. కాని, తదుద్దేశము నిది యొనరగ దని, గోశ్చెను ప్రభువుగారు స్పష్టపరచిరి. ఇట్టి నిరర్థకవిధానమును ప్రజ లెంతవరకు నిర్వహించిరో కనుగొనుటకై సైమను కమిషనును బంపుట యెంత పరిహాసాస్పదమో యూహింపవచ్చును. ద్వంద్వపరిపాలనమును నిర్వహించుటలో జూపబడిన నేర్పుపై భావిసంస్కరణవిధానమును నిర్ణయించుట యెంత అవివేకమో కనుగొనవచ్చును. ఆచరణయోగ్యము గాని విధానమును కొనసాగించుట కెటుల సాధ్యమగును? ద్వంద్వపరిపాలనము బాధ్యతను నేర్పుటకు మారుగ, సాంఘిక వైషమ్యములను మనఃస్పర్థలను పురికొల్పెను. ప్రాజ్ఞులును, దేశభక్తవరులును, పరిపాలన వ్యవహారములందు పాల్గొనుటకు ముందుకు రారయిరని, గోశ్చెను ప్రభువుగారు చెప్పిన విషయమును, గమనించుట యవసరము. ఇంతవరకు నెలకొల్పబడిన మంత్రివర్గపు సామర్థ్యము నిదమూలమున గ్రహింపవచ్చును. క్రమముతో గూడిన యిట్టిస్థితి తొలగునంతవరకు, సమర్థు లెవరును పరిపాలనమునందు జోక్యము కలుగజేసికొన రని, గోశ్చెను ప్రభువుగారు గ్రహించిరి. విల్లింగ్డను ప్రభువుగారు నియమించిన సాంఘిక మంత్రివర్గములు ప్రారంభదశలో లాభించినను, పిమ్మట వీనిప్రయోజన మంతరించె ననియు, రాజకీయసూత్రములపై పక్షము లేర్పడుట యవసరమనియు, గోశ్చెను ప్రభువుగారు, తేటపరచిరి. వీరు పరిపాలనా ప్రారంభ సమయముననే యిట్టి హితవు నొసగినప్పటికిని వీరి యభిప్రాయము మారలేదని, స్పష్టమగుచున్నది. సంపూర్ణ బాధ్యతతో గూడిన పరిపాలనము నొసగి, క్రమముతో గూడిన బాటకములను తొలగింపవలయునని, గోశ్చెనుప్రభువుగారు గోరుచున్నారు. వీరి యభిప్రాయము అమూల్యమయిన దనుటకు సందియము లేదు.

కనీసవేతనములు

కార్మిక వివాదముల సందర్భమున కనీసవేతనములను నిర్ణయించు నిమిత్తము జెనీవాలో జరిగిన అంతర్జాతీయసభలో ఏర్పాటు గావింపబడెను. భారత దేశ మీ సమావేశమునందు పాల్గొనినందులకు ఫలముగ, భారతకార్మికుల కట్టి సౌకర్యములు చేకూరుట యవసరముగదా. కాని, ఇండియా ప్రభుత్వమువా రింతవరకు దీని నామోదింపరయిరి. సర్ భూపేంద్రనాథ మిత్రగారు దీనిని ఆమోదింపగూడదని భారతశాసనసభలో ప్రతిపాదించిరి. వీరు దెలిపిన కారణములు నిస్సారముగ నున్నవి. విట్లీ కమిషను సిఫార్సులను ప్రభుత్వమువారు విచారించువరకు, జెనీవా ఒడంబడికను ఆమోదింపగూడ దని, వీరు చాటిరి. విట్లీ కమిషను విచారణ ముగిసి, దాని సిఫార్సులు వెలువడునప్పటికి పది సంవత్సరము లయినను పట్టును. ప్రభుత్వమువారు వీనిపై చర్య దీసికొనుటకు మరికొంతకాలము పట్టును. అంతవరకును కార్మికుల కుపశాంతి గలుగగూడదా? పండిత హృదయనాథ కుంజ్రూగారు ప్రతిపాదించిన సవరణ సమంజసముగ నున్నది జెనీవా ఒడంబడికను ప్రభుత్వమువా రామోదించి, విట్లీ కమిషను సిఫార్సులకు పిమ్మట దీనిని అవసరమగుచో సవరింపవచ్చునని, కుంజ్రూగారి సవరణ దెలుపుచున్నది ప్రభుత్వ సభ్యు లగు మిత్రాగారు కుంజ్రూగారిసవరణ నామోదించుట సమంజసముగ నున్నది. అంతర్జాతీయ సభలలో హిందూదేశము పాల్గొనినపుడు, ఆసభల వలన గలుగు లాభమును కోల్పోవుటకన్నను అవివేకము వేరుండజాలదు.

వంగ దేశమంత్రివర్గము

వంగ దేశమునందు మరల మంత్రివర్గము నెలకొల్పబడెను. వెనుకటి యనుభవములు గవర్నరుగారిని నిరుత్సాహపరుపలేదు. ఈమా రయినను, మంత్రివర్గము కొంతకాలము నిలుచునా యను ప్రశ్న గలదు. కేవల సాంఘికమంత్రివర్గము వంగదేశమున కవమానకరమనియు, దీనిని సాధ్యమగ నంత త్వరలో తొలగింపవలయు ననియు, వంగరాష్ట్ర హిందూ సభవారు ప్రకటించుచున్నారు. జిల్లా హిందూసభలవారు తమ అభ్యర్థులను రాబోవు ఎన్నికలకు నిలిపి, ఇప్పు డేర్పడినసభాస్థలను వారితో నింపి, మంత్రివర్గమును ఓడింపవలయునని, వీరు గోరుచున్నారు. వీరి శపథము నెరవేరి, వీరి అభ్యర్థులకు విజయము గలుగునో, మంత్రివర్గము త్వరలో అంతరించిన వింత గలుగజాలదు. ద్వంద్వపరిపాలనమునకు, వంగదేశమునం దేమాత్రము అనుకూలపరిస్థితులు లేవని పలుమార్లు తేటపడెను. మరియొకమా రీ సంగతి విదితము గాకమానదు.

మధ్యరాష్ట్రశాసనసభ - తాంబీగారి ప్రశ్న

మధ్యరాష్ట్రముల గవర్నరుగ నియమితు లయిన తాంబీగారు, శాసనసభ్యులగుదురా కారా? అట్లు వీరు శాసనసభకు హాజరుగాకుండుట అవమానముగాదా యని, రాఘవేంద్రరావుగా రిదివర కొక సందేహమును వెలిబుచ్చిరి. వీరివాదముప్రకారము, సార్వభౌమునిచే నియమింపబడు గవర్నరుగారు శాసనసభ్యులు గాకున్నను, తాత్కాలికపు గవర్నరుగారు శాసనసభ్యులే. శాసనసభాధ్యక్షులు నిన్నటిదినము రాఘవేంద్రరావుగారిప్రశ్నపై తమ నిర్ణయమును తెలిపిరి. తాత్కాలికపు గవర్నరు కయినను, శాశ్వతపు గవర్నరు కుండు సౌకర్యము లుండవలయునని, వీరు నిర్ణయించిరి. అంతియగాని, తాంబీగారు శాసనసభ్య లగుదురా కారా యను ప్రశ్నను, వీరు నిర్ణయింపరయిరి. దీనిని నిర్ణయించుట అవసరమని మాత్రము తోచును.

బాల్డ్వినుగారు హిందూదేశము

గ్లాస్గోవిశ్వవిద్యాలయమునం దుపన్యసించుచు, బ్రిటీషు సామ్రాజ్యమును, బాల్డ్విను గారు శ్లాఘించిరి. సామ్రాజ్యమే, నానారాష్ట్రసంఘ మనిరి. హిందూదేశమునుగూర్చి ముచ్చటించుచు, ఈ దేశ మింకను స్వపరిపాలనా సోపానమున మొదటిమెట్టునందు నిలిచియున్న దని పలికిరి. స్వపరిపాలనాపథము జేరుట కెన్ని మెట్లు దాటవలయునో, ఎంత కాలము గడువవలయునో తెలియదు. చాలకాలము గడువవలయునని, వీరి యుద్దేశ్యముగ గన్పట్టును. కాని, భారతీయులలో నేపక్షమువారును తక్షణ అధినివేశ రాజ్యమునకు కొరవనువిధానము నామోదింప రని, బాల్డ్వినుగారు గ్రహించుట యవసరము. సంపూర్ణ స్వపరిపాలనమునకు ప్రజ లర్హులనియే ఎల్లరు భావించుచున్నారు. బాల్డ్వినుగా రింకను, కన్సర్వేటివుల పూర్వవైఖరిని విడువకున్నారు ఇంపీరియల్ మతమునుండి తప్పించుకొనజాలకున్నారు.

కృష్ణాగోదావరి సెటిల్ మెంటు

ఆర్థిక విచారణ సంఘమువారు, కృష్ణాగోదావరి సెటిల్ మెంటు రేట్లను పెంచుట కట్టి ఆధారములు లేవనియు, సెటిల్ మెంటు ఆఫీసరుగారు కోరిన రీతిని పల్లపు భూములలో రూపాయికి మూడు అణాలను మెరక భూములలో రూపాయికి రెండు అణాలను పెంచుట పనికిరాదనియు, తమ రిపోర్టునందు ఖండితముగ దెలిపినటుల దెలియుచున్నది. వీరి రిపోర్టు న్యాయమయిన దనుటకు సందియము లేదు. ఇందుకు విరుద్ధముగ పన్నులరేట్లు పెంచబడినయెడల, భావికర్తవ్య మేమియో రయితులు నిర్ణయించుకొనక మానరు. అట్టి యవసరము లేకుండ, ప్రభుత్వమువారు ఆర్థికవిచారణ సంఘ సూచనల నామోదించుట వివేక మగును.

హెయిలీగారి చమత్కారము

లక్నో వైద్యశాలలో సంయుక్తరాష్ట్రముల గవర్నరగు హెయిలీగారు ముచ్చటించుచు, ఉపన్యాసముల నిచ్చు అలవాటురోగమా, లేక ఆచారమా యను వివాదమును పేర్కొనిరి. ఇది యొక

రోగమే యగునో, వైద్యపరిశోధనముద్వారా దీనికి తగిన ఔషధమును కనిపెట్టుట యవసరమని, వీరు విద్యార్థులను ఎచ్చరించిరి. వైద్యాలసహాయమును సెయిలీగారు నైకొననక్కరలేదు ప్రకృతియు వారి హస్తములందే కలదు. ఉపన్యాసములు జరుగుటకు వీలు లేకుండ సభలను నిషేధించి, వాగ్బంధన మొనర్చిన చాలును.

విదేశవార్తలు

నౌకాదళ నిర్ణయసభ

లాయిడ్ జార్జిగారు

(వైర్లెస్)

రగ్బీ, జన 20 — నౌకాదళ సభలో ఆయాపక్షముల వారికి భిన్నాభిప్రాయము లుండవచ్చును కాని సభ జయప్రదముగ జరుగుగాక యని గోరుచున్నాను ప్రభుత్వము వారికి బలములేక పోవచ్చును కాని ఈ విషయములో ఆద్యంతము జాతీయ ప్రభుత్వమే బ్రిటిషుజాతి అంతయు తోడ్పడునని లాయిడ్ జార్జి గారు వచించిరి

ఇంతవరకు ప్రభుత్వ లిబరలు కక్షమునకు లాయిడ్ జార్జిగారియందు విశ్వాసము లేదన్న మాట స్పష్టప్రసంగమునకు మించి సమయమున లిబరలుపక్షము ఖండించవేయుచుండగా (శ్రీ) ప్రభుత్వ ఒక్కరితే ఆలోచించిరని ఇరుగలమాలు వినక స్వతంత్రముగ ఆలోచించిరని ఆన కోర్టును చెల్లించెదరని నమ్ముచున్నాననిరి. తమ పక్షము బాధ్యతను వహించిన దనిరి ప్రస్తుతము పార్లమెంటులో లిబరలు పక్షమువారు ఏపనిదుడుకు రాకుండ అడ్డుపడు చున్నారనిరి. ఇంత వరకు తమ పక్షము వారు తమ బాధ్యతను గౌరవముగనే నిర్వహించిరనిరి తమపక్షమువారు స్వతంత్రబుద్ధికలవారినియు తమ స్వాతంత్ర్యమును స్థిరపరుచుకొనెదరనియూ నుడివిరి

బాల్డ్వినుగారు

భారతదేశము

(వైర్లెస్)

"కాలపరిపక్వమైనపుడు భారతదేశము స్వపరిపాలనము బడయగలదు."

రగ్బీ, జనవరి 20 — గ్లాస్గో విశ్వవిద్యాలయమున బాల్డ్వినుగారు లార్డు రెక్టరుపదవిని స్వీకరించినప్పుడిట్లు తెలిపిరి — బ్రిటీషు సామ్రాజ్యములో గలిగిన మార్పులు నేడో రేపో ప్రపంచమంతటను మార్పును కలుగజేయును, గొప్ప డొమినియనుల స్వాతంత్ర్యమును బడసినవి మాతృదేశముతో సమానముగ అన్నివిషయములందును భాగస్వాములుగ డొమినియనులు ప్రభుత్వమువారు యున్నారు వీటన్నిటిని రాజసంబంధము పార్లమెంటు ప్రమేయము లేదు

బ్రిటీషు ఇండియా

స్వపరిపాలనమార్గమున అడుగిడుట కిప్పుడే మొదటియడుగును పెట్టుచున్నది కాలపరిపక్వమైనపుడు స్వపరిపాలనమును బడయగలుగును నాగరకతయందు వాసిగాంచిన జాతులన్నియు శాంతినిగోరుచున్న ప్రపంచములో నేడు గలరు జాతులన్నిటిని ఒక సమితిగ చేయగల్గిరి అందులో బ్రిటిషు సామ్రాజ్యాంతర్గతమగు భాగములన్నియు చేర్పబడినవి. ఆ సామ్రాజ్యము తన జాతుల ప్రతినిధులుగ చేర్చినది. ప్రపంచములో 1/4 వంతులందు ప్రపంచశాంతిని నెలకొల్పినది ప్రపంచములో 1/4 వంతులు ప్రజలు పెత్తనముగా యున్నారు

వవదేశమైనను ఎక్కడను బాధ్యతగలదు. మనలను పాలించుకొనుటయే కాక మనజాతికి చెందని విదేశీయుల కొందరిలో అన్యజాతులవారి కొందరికో మనభావ ఆచారము సాంప్రదాయములకు చెందనివారని మన స్వపరిపాలనపద్ధతులు విస్తరింపజేసికొను టెట్లులో తెలుపవలసియున్నది మనపద్ధతులను ఆయాస్వజాతులవారు తమ ప్రజలకు వర్తింపజేయుటకు వారికి నేర్పించవలసియున్నది.

నౌకాదళ నిర్ణయసభ

రాంజే మక్డొనాల్డుగారే అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి

(వైర్లెస్)

రగ్బీ, జనవరి 21 — నౌకాదళ నిర్ణయసభా ప్రతినిధులు 10 డవునింగువీధిలో గూడి కలటి దినచర్యను గూర్చి చర్చించిరి. రాంజే మక్డొనాల్డుగారినే అధ్యక్షులుగ ఎన్నుకొనిరి. ఉపన్యాసములు సభలో ముగిసినపిదప గురువారముదయమువరకు సభవాయిదా వేయుదురు, అపుడు మరల సెంటుజేమ్సు మందిరమున గూడును బహిరంగముగా ప్రతినిధులందరును ఒకరితో నొకరు ఆలోచించెదరు. గురువారముసభలో ప్రధానకార్యక్రమమును సాగించుటకు ప్రతినిధులందరితో గూడుకొన్న ఒకసంఘమును నియమించెదరు తమతమ దేశములకు కావలసిన వాటిని ప్రతినిధి నాయకులు చెప్పెదరు బకింగుహాంమందిరమున సార్వభౌముడు ప్రతినిధులందరిని ఆహ్వానించెదరు. వారిపనులు జయప్రదములగుగాక యని కోరిరి

పార్లమెంటు మరల సమావేశమగుట

(వైర్లెస్)

రగ్బీ, జనవరి 20 — క్రిస్టమస్ సెలవులతో సమావేశమై ఆగిపోయిన పార్లమెంటుసభ, ప్రభువులు, కామన్సుసభలు రెండును రేపు సమావేశమై పనిని ప్రారంభించును కామన్సుసభలో ముఖ్యమగు పదవులయందున్నవారు రాంజే మక్డొనాల్డుగారు నౌకాదళసభలో నుండుటచే ఫిలిప్ స్నోడెనుగారు కామన్సుసభలో స్థానపోరమును వహించెదరు కీ పాత్రదు హేగ్సభనుండి వచ్చును వచ్చినతక్షణము పార్లమెంటుపనినే ఎత్తుకొనును

మద్రాసులో సంస్కరణములు

గోషన్ ప్రభువు

(రూటరు)

లండన్, జనవరి 20 — ఈస్టిండియా అసోసియేషను సమక్షమున గోషన్ ప్రభువు మద్రాసులో సంస్కరణము లెట్లు పనిచేసినది ఇట్లు తెలిపెను — ద్వంద్వప్రభుత్వ విధానము మద్రాసులో చాల విజయమును గాంచెను కాని ద్వంద్వప్రభుత్వమువలన బాధ్యత పూర్తిమైనది. ఇతడు ద్వంద్వప్రభుత్వము పోగడు దీనిప్రత్యామ్నాయ ఇతర పద్ధతులను జాగ్రత్తగా ఆలోచించిరి. ప్రస్తుతపద్ధతిని తీసివేసి పార్లమెంటు పద్ధతిని ప్రవేశపెట్టవలెనని నిశ్చయించిరి. రాజకీయ పద్ధతుల మీద పార్లమెంటుపరిపాలన ముండవలె ననిరి. రాష్ట్రము లాభమునకు గవర్నరు కార్యనిర్వాహక మంత్రివర్గము మాటను ధిక్కరించుటకు అధికార ముండవలెనను మూలమును, 8 గురు మంత్రు లుండవలెనను ఏర్పాటును ఆలోచించితిని పూర్తిగా ఎక్కువ బాధ్యత గల ప్రభుత్వమును మద్రాసుకీయవలెనంటిని. దానివలన మద్రాసు రాజకీయ నాయకులకు బాధ్యతను గుర్తెరుంగగల్గుటకు మార్గ మేర్పడును ప్రస్తుతము భారతదేశ రాజకీయములు కావరించిన పొగమంచు విడిపోగానే తిరకను తన దేశము లాభమునకును అతడు పాటుపడి నిజపరిస్థితులను గ్రహించుటకు వీలగును రాష్ట్రీయ స్వాతంత్ర్యము నిచ్చిన కేంద్రప్రభుత్వమువారు సివిలు సర్వీసు సహాయమును అవసరమని గ్రహించెదరు రాజప్రతినిధికి తొందరను కలుగజేయకుండ అంతయు నెమ్మదిగ నుండవలెను అపరదర్శక ప్రపంచములను కట్టిపెట్టవలెను

భారతదేశపుసమస్యలు పరిష్కారమగుటకు ఏదో ఒక విధమగు రాష్ట్రీయ స్వాతంత్ర్యము నీయవలెనని ల్యామింగ్టను ప్రభువనెను ద్వంద్వప్రభుత్వము పూర్తిగా విఫలమైనదని సర్ ఆర్థరు నాప్పుగారనిరి. మంత్రులు పూనిన బాధ్యతను స్పష్టముగా తెలిపిరి

సంపూర్ణస్వాతంత్ర్యముతో గూడుకొన్న ప్రభుత్వమే బలవనియు దానికై ప్రయత్నింపవలెననియు బర్ద్వాను మహారాజనెను.

మద్రాసు ప్రభుత్వమువారు తెలుపుటలో చేసిన కూపనల అర్థము లకవని సర్ రెజినాల్డు క్రాడకుగారు సూచించిరి. ఇకను బ్రిటీషువారు అవసరమనిరి.

ఆస్ట్రేలియామార్గముగా పోవు రెండుప్రయాణికులస్టీమరులను పి. ఓ. కంపెనీవారు నిర్మించుట మొదలుపెట్టిరి.

యువరాజు పయనము

[వైర్లెస్]

యువరాజు కేప్టవునునుండి 27 తేదీని బయలుదేరి మరునాడు జోహాన్సుబర్గు చేరును ఫిబ్రవరి మొదటి తేదిని బులవాయో కేగుదురు. వేయిరాలో ఓడ ఎక్కి మంబాసా కేగుదురు.

కేప్టవునులో దిగగానే యువరాజుకు బ్రహ్మరథము పట్టిరి

అఖిల భారత విద్యావిధాన సంస్కరణ మహిళాసమావేశము

సైక్సుప్రభ్వీచే నిన్న బొంబాయిలో ప్రారంభింపబడుట

భారతదేశ మంతటినుండియు 250 ప్రతినిధులు వచ్చుట

బొంబాయి, జన 20.— అఖిల భారత విద్యావిధాన సంస్కరణ 4 వ మహిళా సమావేశము యొక్క ప్రారంభోత్సవమును సైక్సు ప్రభ్వి నేడు గావించెను శ్రీమతి సరోజనీ దేవిగా రధ్యక్షత వహించిరి.

సైక్సుప్రభ్వీ మహోపన్యాసము

స్వరలో రాజకీయ రంగమున గలుగుచున్న మార్పులను గూర్చి మాటలాడుచు, సాంఘిక వ్యవహారములలో యభివృద్ధిగలగనిది రాజకీయములలో యధార్థమగు నభివృద్ధి కలుగుటయసమంజసమని సైక్సుప్రభ్వీమణిగారు స్త్రీలు స్వతంత్రించి సేవావృత్తిలో నైనను ప్రవేశించుట కాక్షేపణ యుండరాదని యామె కోరుచున్నది గ్రామపునర్నిర్మాణ ప్రయత్నములలో స్త్రీలకెక్కుడు సేవచేయుట కవకాశముగలదు. ఈపని భావ్యభివృద్ధికి మిక్కిలి లాభకారి వారు చేయవలసిన పనుల కంతే లేదు. అయినను, భారతమాత గర్భమున జనించి యుండిన అహల్యాబాయి, ఝాన్సీరాణి, భోపాలు బేగములను బోలిన నారీమణుల జీవితములను, భారత మాత పూర్వవైభవమును సంస్మరించి నాయుత్సాహమును పొందవచ్చును. వీరిని బోలిన స్త్రీరత్నముల గాంచిన దేశము నిరుత్సాహ మొందనవసరముగాని యవకాశము లేదు

టాటా ప్రభ్వీగారి స్వాగతోపన్యాసము

ప్రతినిధులకు స్వాగత మొసంగుచు టాటా ప్రభ్వి గడచిన వత్సరమున జరిగినపనిని సింహావలోకన మొనరించిరి. వారి ప్రయత్నములు ఫలించినందుకు కారణాకాసనమే కారణము. హిందూస్థానమునందలి స్త్రీబాలుర యారోగ్యము నభివృద్ధిపరచుటకు మిక్కిలి పనికివచ్చు శాసనమును గావించినందులకు భారత శాసనసభవారిని శారదాగారిని మిక్కిలి నభినందించిరి. విద్యావ్యాప్తికి ప్రతిబంధకముగా నున్న 'పర్దా' యాచారమును తొలగింపవలయునని యామె కోరుచున్నది. (ఫ్రీ ప్రెస్)

హిందూస్థాన మంతటి నుండియు 250 మంది ప్రతినిధులు వచ్చియున్నారు (అ. ప్రె)

వంగరాష్ట్రపు సాంఘికమంత్రి వర్గమును అంతమొందించవలెను

హిందూమహాసభవారి ప్రకటన

కలకత్తా, జనవరి 20:— వంగరాష్ట్రీయ హిందుమహాసభ కార్యదర్శి ఈ క్రింది ప్రకటనను గావించుచున్నారు. వంగరాష్ట్రమున సాంఘిక మంత్రివర్గ మేర్పడుట రాష్ట్రమునకు తగని అవమానకరమగు విషయము. రాష్ట్రీయులు ఈ మంత్రి వర్గమును సహింపరాదు. జరుగనున్న పై ఎన్నికలలో జాతీయపక్షమునకు చేరినవారిని సాంఘిక దురభిమానమునకు విముఖులైనవారిని జిల్లాలందలి హిందుమహాసభలు కావలసినంత యెన్నుకొనవలయునని కోరుచున్నాను. (అ. ప్రె)

అధ్యక్షునిపై అభిశంసనతీర్మానము

ఇండియా ప్రభుత్వమువారు భారతశాసనసభకు అంత్యక్రియలు జరిపెదరా?

25 వ తేదిని రాజప్రతినిధి ఖాళీ గ్యాలరీలకు ఉపన్యసింపవలసి యుండును

ఢిల్లీ, జన 20 — అధ్యక్షుడు కొలదికాలము గావించిన ప్రకటన ననుసరించి ఇండియా ప్రభుత్వమువారు అధ్యక్షునిపై అభిశంసనతీర్మానము తెచ్చిన కాంగ్రెసు బహిష్కరణముచే వచ్చినట్టి శాసనసభకు ఇండియా ప్రభుత్వమువారు అంత్యక్రియలు జరిపినవారగుదురని భారతశాసనసభ్యులలో అధికసంఖ్యాకులు అభిప్రాయపడుచున్నారు. సభాసంరక్షణోప సంఘమువారి నివేదిక ప్రకటనమువల్ల అధ్యక్షునియెడల సానుభూతి అధికమైనది. ఈ నివేదిక ఈనెల 4 వ తేదికి తయారైనను కడచిన వారమునందే అధ్యక్షునకు పంపబడెను. ఈ సూచనలపై తక్షణమే ఉత్తరువులను ప్రకటించి వాటిని సమావేశమునందే అమలునందుంచవలయునన్న ఉద్దేశము అధ్యక్షునకు లేకుండెను. కాని త్వరలో ఉత్తరువులను ప్రకటించిన ఈ సమావేశమునందు వాటిని అమలునందుంచవచ్చునని అధికారులు అధ్యక్షునకు తెలిపిరి. అందుపై అధ్యక్షుడు ఉపసంఘమువారి నివేదికను శ్రద్ధతో పరిశీలించి కొన్ని ఉత్తరువులను గావించిరి. ఢిల్లీ చీఫ్ కమిషనరుగారు, గౌరవ హోం మెంబరుగారు అధ్యక్షుని సందర్శించి గ్యాలరీలయందు పోలీసువారి నుంచుటకు వారు అంగీకరింపవలయునని కోరిరి. కాని భవనములోపల అధ్యక్షుని అధికారమునకు అడ్డు ఉండకూడదని రక్షణోపసంఘమువారు ఏకగ్రీవముగ తీర్మానించియుండిరని అధ్యక్షుడు సూచించినట్లు తెలియుచున్నది. అంతేకాక ఈ సమావేశమునకు ప్రేక్షకుల సంఖ్య మిగుల స్వల్పముగ నుండునని అధ్యక్షుడు తలచెను. ఇప్పటికి 12 మంది ప్రేక్షకుల ప్రాసులను కోరియున్నారు. అందుచే ఉద్యోగస్థులతో పోలీసువారు గ్యాలరీలయందుండుట అవసరమని అధ్యక్షుడు చెప్పెను. సాధారణ దుస్తులు ధరించిన ఒక పోలీసు ఉద్యోగి గ్యాలరీయందుండుటకు మాత్రమే అధ్యక్షుడు అంగీకరించెను.

గ్యాలరీయందు ప్రేక్షకుల నందరివిచ్చి కాపలాదారులద్వార పోలీసువారిని వెలుపలకు పంపు అధికారము నిబంధనల ననుసరించి అధ్యక్షునకు గలదని అనధికారసభ్యులు అభిప్రాయపడుచున్నారు. కాని, అధ్యక్షుడు అట్లుచేయక ప్రేక్షకులను పోలీసువారినికూడ వెలుపలకు పంపిననిచో సభాగౌరవమును నిలువబెట్టు విషయమై అధ్యక్షుడు పట్టుబట్టియున్నను అనవసరముగ అధికారులతో కలహము నకు దారితీయునని భావించుచున్నారు. స్టాండింగు ఆర్డరుల ననుసరించి ప్రేక్షకుల నెవ్వరిని లోపలికి రానివ్వకుండుట అధ్యక్షునకు అధికారము గలదు. ఈ సందిగ్ధస్థితి తొలగవలయునని అధ్యక్షుని సూచనలను ప్రభుత్వమువారు అంగీకరింపవలయును. లేనిచో అధ్యక్షునిపై అభిశంసనతీర్మానము నుపపాదింపవలెను. కాని శాసనసభా గౌరవప్రతిష్ఠలను సంరక్షింపు దీక్షగలవాడై పాటుబడు ఉత్సాహముగల అధ్యక్షునిపై అభిశంసనతీర్మానమును తెచ్చుట చే శాసనసభకు ప్రభుత్వమువారే అంత్యక్రియలు జరిపినట్లగునని సభ్యులలో అధికసంఖ్యాకులు అభిప్రాయపడుచున్నారు. అభిశంసన తీర్మాన ముపపాదింపబడిన అపోజిషను వర్గమువారి సంఖ్య అల్పముగనుండుటచే తీర్మానము నెగ్గిన నెగ్గవచ్చును. ఈ సమస్య తృప్తికరముగ విధముగ పరిష్కరింపబడకున్న శాసనసభాబహిష్కరణోద్యమమునకు బలము కలుగును. కాని ప్రస్తుతము అభిశంసనతీర్మాన మువపాదింప ప్రభుత్వమువారు ఉద్దేశించుచున్నట్లు రూఢివర్తమానము లేదు. ఇర్విను ప్రభువుగారు బొంబాయినుండి తిరిగివచ్చువరకు ఈ సమస్య అట్లే నిలిచియుండును. ఇర్విను ప్రభువుగారే ఢిల్లీయందుండినచో ఇట్టి విపరీతపరిస్థితి యేర్పడియుండెడిదని పలువురు అభిప్రాయపడుచున్నారు. ఇర్విను ప్రభువుగారు 28 వ తేదిని ఢిల్లీ చేరుదురు. అంతవరకు ఇండియా ప్రభుత్వమువారేమియు చేయరని విశ్వసింపబడుచున్నది. 25 వ తేదిలోపుగ ఈ సమస్య పరిష్కారము కాకున్నచో రాజప్రతినిధి ఖాళీగ్యాలరీలనుద్దేశించి ఉపన్యసింపవలసియుండును.

విస్మయకరముగ సభ ప్రారంభమునకు ముందే లాహోరు కాంగ్రెసు తీర్మానమువల్ల యేర్పడిన పరిస్థితుల ననుసరించి అధ్యక్షుడు ఒక ప్రకటన గావింప నుద్దేశించిరనియు, కాని నూతన పరిస్థితి యేర్పడుటచే ఆ ప్రకటన గావింపలేదనియు తెలియుచున్నది. (ఫ్రీ ప్రెస్)

శాసనసభల బహిష్కారము

మద్రాసుకాంగ్రెసు శాసనసభ్యుల తీర్మానము

మద్రాసుకాంగ్రెసు శాసనసభ్యులు దురిలవిన్న మధ్యాహ్నము శ్రీ యస్. రామరావుగారి నూదుల అంగడిలో సమావేశమై సభ్యులెల్లరు తక్షణమే తమసభ్యత్వములకు రాజీనామాల నొసగవలెననియు ఆ రాజీనామాలు మార్చి 17వ తేదీనుండి అమలులోవచ్చునటుల కోరుచు రాజీనామాలనొసగవలెనని తీర్మానించిరి. ఈతీర్మానమునను సరించి యీ క్రింది సభ్యులు గవర్నరుకు రాజీనామాలనొసగుచున్నారు. శ్రీయుతులు యస్. సత్యమూర్తి, జి. హరిసర్వోత్తమరావు, సి. యస్. గోవిందరాజు మొదలియారు, బషీర్ అహమ్మద్ సయ్యద్, సి. వెంకటరంగం నాయుడు, టి. ఆదినారాయణ చెట్టియార్ కృష్ణస్వామి నాయకర్, పి. ఆంజనేయులు, విశ్వనాథదాస్, బి. ఎన్. సుబ్బయ్య, సి. మరువదసంపిళ్ల, వి. నారాయణరాజు. బి. వెంకటరత్నంగార్లు.

శ్రీ కూర్మ వెంకట, నారాయణరాజు, వి. వెంకటరత్నంగార్లు తమరాజీనామాలు తక్షణమే అమలులో వచ్చునటుల రాజీనామాలనొసగిరి కాంగ్రెసుమహాసభ శాసనసభలబహిష్కారమును నిర్ణయించియున్నను శ్రీయుతులు సుబ్బరాయలు గారు సభ్యత్వమునకు రాజీనామాల నిచ్చుటకు ఇష్టపడలేదు. శ్రీయుత మరుదేవం పిళ్లగారు వారి రాజీనామా తక్షణమే అమలులో వచ్చునటుల రాజీనామానొసగుచున్నారు. వీరు మరల ఎన్నికయగుటకు పోటీ చేయుదురా యను విషయమును మాత్రము నిర్ణయించకయున్నారు.

శ్రీ కీర్తిశేషులయిన చెన్నపురాడి భగవంతరావుగారు

బెజవాడ, జనవరి 23 — అనేకగ్రంథములను రచియించి ప్రసిద్ధిగాంచియుండిన విమర్శకుడును, సంగీతవిద్వాంసుడును అగు శ్రీ భగవంతరావు పంతులుగారు గడచిన రెండుసంవత్సరములనుండి బాధపడుచుండి 18-1-30 తేది శనివారం రాత్రి 8 గంటలకు పరలోకగతులయిరని వ్రాయుటకు చింతించుచున్నాము. గడచిన 3 సంవత్సరములనుండియు భగవంతరావుగారు తెనాలిలో నివసించుచుండిరి. ... (బెజవాడ విలేఖరి.)

దాసబోధ

ఆత్మోపదేశ బోధిని. 530 పుటలు.

శ్రీ శివాజీ చక్రవర్తి గురువర్యుడును, బ్రహ్మనిష్ఠుడును లోకోద్ధారకుడునగు శ్రీ సమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తేట తెనుగు భాషాంతరము. శ్రీ శివాజీ తన ఉభయకాలముల నిత్యము పఠించిన పవిత్ర గ్రంథము. ఇది మానవధర్మములు, లోకోద్ధారణము - వేదాంత రహస్యములు పరమార్థ విషయములు మున్నగు ముఖ్యాంశములు గల ప్రతి యొకరు అనుభవింపదగినది. శ్రీ లోకమాన్య తిలకు మహాత్మాగాంధి మున్నగు ప్రముఖులు నిత్యము పఠించిన పవిత్ర గ్రంథము. ... యున్నది. చిత్రపటములు గలవు. ... వెల 1 ప్రతికి పోస్టేజికాక రు 4.

దొరుకుచోటు.—

కాకతీయ గ్రంథమాల - నందిగామ.

అసెంబ్లీ భవన సంరక్షణాధికార మెవరిది?

పోలీసువారే అధికారులా? అసెంబ్లీసభాపరివారమే అధికారము వహించవలయునా?

ఈ అధికారనిర్ణయము చేయుటకై నియమింపబడిన కమిటీవారి రిపోర్టులోని విశేషములు

అసెంబ్లీభవన సంరక్షణాధికారనిర్ణయము చేయుటకై యీ క్రిందివారు కమిటీసభ్యులుగా నియమింపబడియుండిరి.

(1) సర్ జేమ్సు క్రెరారుగారు (2) మాల్వీ మహమ్మదు యాకూబుగారు, (3) కే. సి. రాయిగారు, (4) ఏ. హెచ్. గజ్నవీగారు, (5) ఇ. యల్. ప్రైసుగారు, (6) కే. సి. నియోగీగారు, (7) యం. యస్. అనీగారు, (8) ఏ. రంగస్వామి అయ్యంగారు, (9) గయాప్రసాదుసింగుగారు

ఈ కమిటీ నియమింపబడుటకు ముందుగా గత సంవత్సరము సెప్టెంబరునెల 8 తేదీని అసెంబ్లీ సభాధ్యక్షులగు పటేలుగారు తమ అభిప్రాయము నిట్లు ప్రకటించియుండిరి:— "అనుమానాస్పదులైనట్టియు సభామందిరము లోనికి వచ్చుటకు అనర్హులైనట్టియు మనుష్యులను సభామందిరములోనికి రాకుండ మనము చేయదగు కట్టుదిట్టములన్నియు మనము చేయవలయును. కాని, మనము ఏర్పరచెడి నిబంధనలవల్ల సభ్యులకైనట్టి యితర ప్రేక్షకజనులకైనను కీర్తిహానిగాను అమర్యాదగాను, అవమానమును కలుగకూడదు"

ప్రధానవిషయమును మనస్సులో నుంచుకొని కమిటీవారు తమ నిర్ణయములను చేయవలయునని పటేలుగారు ముందుగా హెచ్చరించియుండిరి.

ఇంగ్లాండులో పార్లమెంటుభవనములోనున్న కామన్సు సభాభవన సంరక్షణ విషయములో నెట్టి పద్ధతి యవలంబింపబడుచున్నదో తెలియజేయవలసినదిగా కోరుచు పటేలుగారు కామన్సు సభా కార్యాలయోద్యోగికొక లేఖను వ్రాసిరి. పటేలుగారు వ్రాసిన యుత్తరమునకు ఆ కామన్సు సభాకార్యాలయమునుండి యీ క్రిందరీతిగా ప్రత్యుత్తరము వచ్చెను.

"లండను నగర పోలీసుపటాలమునకు చెందిన పోలీసుకనిస్టేబిళ్లు కామన్సు సభా మందిరములోని ప్రేక్షకజనము కూర్చుండెడి గ్యాలరీలకు పోవు ముఖ్యద్వారములవద్ద మాత్రము కాపుండెదరు. మందిరములోనున్న గ్యాలరీలవద్దమాత్రము సార్జంటు అధికారమునకు లోబడి వర్తించెడి ప్రతీహారులే మెలకువతో పహరా యిచ్చుచుందురు. సభామందిరముయొక్క రక్షణకొరకై పరిసర ప్రాంగణములను ప్రక్కగదులను కనిపెట్టి యిద్దరు దౌవారికులు వర్తించుచుందురు. వీరు సార్జంటుగారి యాజ్ఞానువర్తులై యుందురు.

సభా భవనమునకు వెలుపలనున్న యావరణములోని ప్రదేశములన్నిటిని మాత్రము పోలీసు భటులు కాపాడుచుందురు. ఉద్యోగ లాంఛన వేషమును ధరించక సామాన్యపు దుస్తులను ధరించిన ప్రచ్ఛన్న పోలీసు భటుడొక్కడు మాత్రమే ప్రేక్షకులు కూర్చుండెడి గ్యాలరీయందు కూర్చుండియుండును. సభామందిరములో యితడొక్కడు తప్ప పోలీసు కాపుద్యోగు లెవరును కూర్చుండరు.

1900 సంవత్సరములో నొకమారు పోలీసుభటులు సభామందిరములోనికి సభ జరుగుచుండగా వచ్చియుండిరి. అటు తరువాత నింతవరకును తిరిగి మరెప్పుడును పోలీసుభటులు సభామందిరములోనికి రావలసినయవసరము కలుగలేదు. ఆ సందర్భములోనైనను, ఐరిషు జాతీయవాదులను సభలోనుండి వెడలగొట్టుటకై వారు సభామందిరములోనికి రావలసివచ్చెను. అప్పటినుండియు సభాధ్యక్షున కొక నూతనాధికార మొసంగబడెను. సభలో కలవర మేదైన కలిగినప్పుడు సభను అవసరమైన యెడల అంతటితో నిలిపివేయుటకు సభాధ్యక్షునకు అధికార మొసగబడెను. సభాభవనముయొక్క ఆవరణలోనైనను, మందిరములోనైనను పోలీసు అధికారులు సభాధ్యక్షుని అధికారమునకు లోబడియే వర్తించవలెను. సభాధ్యక్షుడు తన ఉత్తరువులను సభామందిర పరివారనాయకుడగు సార్జంటుగారికి తెలియజేయును. ఈ సార్జంటు సదరు ఉత్తరువులను పోలీసు ఇనస్పెక్టరుకు తెలియజేయును. పోలీసు ఇనస్పెక్టరు తన పోలీసుభటులద్వారా సదరు ఉత్తరువులను అమలుపరచును. ఈ పోలీసుభటులు లండను నగర పోలీసు శాఖోద్యోగిచే నియమింపబడుదురు. వారి సభాభవనమువద్ద పహరాయిచ్చినందులకు వారి కివ్వవలసిన ప్రతిఫలము కామన్సుసభవారు అంగీకరించినమీదట ఇవ్వబడును."

ఈ కమిటీవారు గత సెప్టెంబరు నెల 10 తేదీని నవంబరునెల 18, 19, 20 తేదీలయందును సమావేశమై విచారణ సల్పిరి:— ఈ కమిటీవారు అసెంబ్లీ సభా కార్యాలయ కార్యదర్శియగు యస్. సి. గుప్తాగారి సాక్ష్యమును ఢిల్లీ పోలీసు సూపరింటెండెంటుగారగు జెఫ్రీసుగారి సాక్ష్యమును గైకొనిరి. కామన్సుసభా కార్యాలయోద్యోగి డాక్టరు 18 తేదీని వ్రాసిన లేఖనుకూడ పరిశీలించిరి. ఈ కమిటీవారు తమ నివేదికను యీ డిసెంబరు నెల 4 తేదిని ప్రకటించిరి.

ఈ నివేదికయందు నమోదు చేయబడిన తీర్మానములకు భిన్నాభిప్రాయులైన కమిటీ సభ్యులు అయిదుగురు తమ ప్రత్యేక భిన్నాభిప్రాయములను నివేదికతో పొందుపరచిరి. ఆ భిన్నాభిప్రాయు లెవరనగా:—1. సర్ జేమ్సు క్రెరారుగారు, 2 కే. సి. నియోగిగారు, 3 ఇ. యల్. ప్రైసుగారు, 4 కే. సి. రాయిగారు, 5. గయాప్రసాదు సింగుగారు.

ఈ కమిటీ సభ్యులు చేసిన చర్చలో యీ క్రింది విషయములు ఆయా కమిటీ సభ్యులచే సూచింపబడెను.

అనీగారు చెప్పినదేమనగా: మధ్య పరగణాల శాసనసభయందు ప్రేక్షకులు సభాభవనములోనికి వచ్చుటకై టిక్కెట్లు ఒసంగబడుననియు, కాని, యీటిక్కెట్లను శాసనసభ్యులే తమకుతోచిన ప్రేక్షకుల కొసంగుచుందురనియు ఒక్కొక్క సభ్యుడు అట్టి టిక్కెట్లను రెండు లేక మూడింటిని మించి పెట్టుట కధికారమైయున్నాడనియు అట్టి టిక్కెట్లను సన్నిహితులకే యివ్వవలసిన బాధ్యత శాసనసభ్యులే వహించియున్నారనియు చెప్పిరి.

రంగస్వామి అయ్యంగారిట్లు చెప్పిరి. పార్లమెంటుయొక్క కామన్సుసభలోనికి రాగోరెడి ప్రేక్షకులకు టిక్కెట్లు కామన్సుసభ్యులచే నొసంగబడుచున్నవి. కాని, పోలీసువారు ఎట్టి ప్రమేయమును కలుగజేసికొనుట లేదు.

అసెంబ్లీ సభా కార్యాలయ కార్యదర్శియగు గుప్తాగారిట్లు చెప్పిరి - ప్రేక్షకులుగా అసెంబ్లీ సభకు రాదలచినవారు టిక్కెట్టుకొరకు రెండు రోజులు ముందుగా దరఖాస్తు చేసికొనవలయునని విధించుటవల్ల, ఆయా దరఖాస్తుదారులలో అనర్హులైన దుండగీడులుగాని దురాత్ములుగాని ఎవరైన యున్నయెడల పోలీసువారు ఆ దరఖాస్తులను పరిశీలించి ఆయా పేర్లుగలవారిని గుర్తించి అనర్హులైన వారిని అసెంబ్లీ సభాకార్యాలయమువారికి ఎరింగించెదరు. ఇట్లు పోలీసువారు తెలియజేయగలందులకై రెండు రోజుల వ్యవధి యుండవలయును. పోలీసువారు అనర్హులైన వారెవరో నిర్ణయించి తెలియజేయుదురే గాని, టిక్కెట్లు యిచ్చు విషయములో వారెట్టి అధికారమును చూపింపజాలరు.

రంగస్వామి అయ్యంగారిట్లు చెప్పిరి—కామన్సు సభలోనికి వచ్చెడి ప్రేక్షకులు తాము సభలో నెట్టి అల్లరిని చేయమని ఒడంబడిక చేయుటకుగాను అందుకొరకేర్పరుపబడిన రిజిష్టరులో సంతకము చేసిన పిమ్మటనే లోనికి ప్రవేశింతురు. అంతియగాని సంతకములు చేసినవారిని గుర్తించుటకై అనంతరము ఉద్దేశింపబడుట లేదు.

గజ్నవీగారిట్లు చెప్పిరి:—స్టేటు కౌన్సిలు సభలోనికి వచ్చెడి ప్రేక్షకులు లోనికి ప్రవేశించునప్పుడును, తిరిగి వెలుపలకు పోవునప్పుడునుకూడ సంతకములు చేయుచున్నారు. బంగాళా శాసనసభలోనికి వచ్చెడి ప్రేక్షకుడు బయటికివెళ్లి తిరిగివచ్చిన ప్రతిమారును సంతకము చేయుచున్నాడు. ప్రేక్షకుడు బయటికిపోయి తిరిగి రావలెనని తలంచినప్పుడు గేటువద్దనుండెడి సార్జంటు టిక్కెట్టు వెనుకవైపున సంతకముచేసి తిరుగుటకు పోనిచ్చును.

ఢిల్లీ పోలీసు సూపరింటెండెంటు జెఫ్రీసుగా రిట్లు సాక్ష్యమిచ్చిరి —అసెంబ్లీసభాభవనము నిర్మించినప్పుడు సభాభవనములోనికి సులభముగా జనులు ప్రవేశించుటకు వీలుండునట్లుగ భవనమును నిర్మింపవలసినదిగా ఇంజనీయరులకు ఆజ్ఞయొసంగబడెను. అందువల్ల ఇప్పుడా భవనములోనికి ప్రవేశము సులభసాధ్యమగుటచే ద్వారములయొద్ద యుండుట కష్టసాధ్యమైనది. సభామందిరములోను, ఆవరణలోను కూడ పోలీసువారికే పహరా అధికార మొసంగవలెను. ప్రేక్షక సమూహము లుండు గ్యాలరీలయందే మాత్రము పోలీసు ఉద్యోగులు కూర్చుండుట అవసరమైయున్నది. పోలీసువారు సభాధ్యక్షునకు యాజ్ఞానువర్తులై యుండవలెను. కాని, వారు చేయవలసినదిగా కోరిన పనిని యుక్తముగా నిర్వర్తించెదరు. పోలీసువారు జిల్లా మేజిస్ట్రేటుగారి ఉత్తరువుల ప్రకారమే వ్యవహరింపగలరు.

రంగస్వామి అయ్యంగారిట్లు వాదించిరి —పోలీసువారు సభామందిరములోనికి కావలసినదిగా కోరబడినప్పుడే రావలయును. కాని, సర్వస్వతంత్రులై లోపలగాని వెలుపలగాని యిష్టవచ్చిన రీతిగా అధికారమును చెలాయింపరాదు. సభాధ్యక్షుని ఆజ్ఞాబద్ధులై యుండవలెను. సభాభవనమునకు కావలసిన పహరాకొరకై స్వతంత్రపరివారమును సభాకార్యాలయమువారికే మరింత హెచ్చుచేయుదగును.

అనీగారిట్లు వాదించిరి.—సభాభవనముయొక్క ఆవరణలో పోలీసువారు అధికార బాధ్యతలుగల్గి యుండవలెను. సభామందిరములో సభాకార్యాలయమువారి స్వంతపరివారము అధికారము కల్గియుండవలెను. సభాధ్యక్షుని కోరికప్రకారమే పోలీసువారు సభాభవనములోనికి రాదగును.

నియోగీగారు అనీగారితో ఏకీభవించిరి. ప్రేక్షకుల గ్యాలరీలకు పోవు మెట్లవరకుమాత్రమే పోలీసువారి అధికారప్రదేశమును నిర్ణయింపవలెను. పోలీసువారు సభాధ్యక్షుని యాజ్ఞలచే నిర్వహింపవలయునని ఉత్తరువు జారీచేయవలయును.

మాల్వీ మహమ్మదు యాకూబు గారిట్లు చెప్పిరి:— అసెంబ్లీ సభాపరివారమే ప్రేక్షకజనము సర్దుబాటు చేయుచు, ప్రేక్షకజన ప్రవేశనిర్గమనములను కట్టుదిట్టము చేయుచుండుట యుక్తముగాదు. పోలీసువారు సర్వసామాన్యముగా సభాధ్యక్షుని యాజ్ఞల ననువర్తింపవలయునని పోలీసువారికి తెలియజేయవలెను.

సశేషము

లాహోరు కుట్ర కేసు

రాజకీయనిర్బంధితుల దుస్థితి యింకను మారలేదు

భగత్‌సింగుగారి తంతి

లాహోరు, జనవరి 20—అప్రూవరు మనమోహన బెనర్జి నేడు మరల యుద్ధపరీక్ష చేయబడెను. నిందితులతరఫునవాదించుచున్న న్యాయవాది ప్రశ్నకు జవాబొసంగుచు, ప్రస్తుతప్రభుత్వముయొక్క స్థానమును గమించియు ప్రభుత్వమును బోలిన ప్రభుత్వమును నెలకొల్పుట తమ కోర్కెయై యుండెనని బెనర్జి నుడివెను.

తామసమేల?

పలవాయిదానంతరము తిరుగా విచారణప్రారంభమయినప్పుడు ఇండియా ప్రభుత్వహోం మెంబరునకు పంపు నిమిత్తము కోర్టువారిచేతికి భగత్‌సింగారీ క్రింద సూచింపబడిన తంతినిచ్చిరి:— "రాష్ట్రప్రభుత్వములవారి జెయిలు పరిపాలనా నివేదికలను తాము పరిశీలించుచుంటిమని ఇండియాప్రభుత్వమువారు యీ తీరిగా తెలిపిన మీదటనే, లాహోరు కుట్రకేసులో నిర్బంధింపబడినవారలును, ఇతర రాజకీయ నిర్బంధితులును తమనిరాహార వ్రతమును భంగమొనరించుకొనిరి. సమాధానమో ముగిసినది. కాని ప్రభుత్వమువారే చర్యలను గైకొనియుండలేదు. నేటికిని రాజకీయ నిర్బంధితులు క్రూరముగనే బాధపడుచున్నారు. కావున, ఒకవారములోపుగా ప్రభుత్వమువారి యాఖరునిర్ణయమును మాకు తెలుపకోరెదము".

అంతిమభర్చుల విందితులే భరింతురని భగత్ సింగుగారు నుడివిరి.

(ఫ్రీ ప్రె)

సుప్రసిద్ధ గాయకురాలు మిస్ గోహర్‌జాన్‌గారు దివంగతులగుట

మిస్ గోహర్‌జాన్‌గారు కలకత్తా సుప్రసిద్ధ గాయకురాలు గత శుక్రవారమునాడు నిమోనియావలన చనిపోయిరి. ఈమె కొద్దికాలమునుండి మైసూరు రాజభవనమున గాయకురాలుగ నెలకు 500 రూ॥ వేతనమును బడయుచు మైసూరునందే నివసించుచుండెను. ఈమె యిటీవల వివాహమాడిన తనభర్తతో వియోగమునకు పాల్పడి చనిపోయెను.

రాకపోకలు —శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు నిన్నరాత్రి కాకినాడకు వెళ్లిరి.

శ్రీయుత వి. ఆర్. రెడ్డిగారు నిన్నరాత్రి విజయవాడకు వెళ్లిరి.

రా. బ. సి. యస్. రత్నసభాపతి మొదలియారుగారు కోయంబత్తూరునుండి నేటి ఉదయమున మద్రాసుకు వచ్చిరి.

---

4 వ దక్షిణయిండియా అమెచూర్ టెన్నిసు ఛాంపియనుషిప్ పందెములు-గుంటూరు

టెన్నిసు పోటీలు రాబోవు ఫిబ్రవరి 16 వ తారీఖునుండి గుంటూరులో జరుగును. పందెములందు పోటీచేయ దలచినవారు ప్రవేశదరఖాస్తులు 4-2-30 తేది సాయంకాలము 6 గంటలలోపుగ, గౌరవ సంయుక్త కార్యదర్శులకు చేరునట్లు పంపుకొనవలెను. డబుల్సుకు ప్రవేశరుసుము 8 రూ॥ సింగిల్సు ప్రవేశరుసుము 5 రూ॥.

ఈస్టరన్ కన్‌ఫెక్షనరిమార్టు 16 ఆదియప్ప నాయకవీధి, మద్రాసు—పైకంపెనీవారు పంపిన సుందరమైన త్రివర్ణ రాధాకృష్ణ క్యాలండరు మా కార్యాలయము చేరినది. వారిచే ఆరెంజి, క్రీం, చాకిలెట్స్, జింజరు మున్నగు అనేకవిధములైన పెప్పరమెంట్లు తయారుచేయబడుచున్నట్లును, భారతదేశపు పరిశ్రమలకు ప్రోత్సాహమొసగవలసినట్లును ముద్రించబడినది. ఇతర వ్యాపారస్థులకు పై విలాసమునకు వ్రాయవలెను.

గ్రంథాలయము, పెడన

ప్రథమ వార్షికోత్సవము

"సమదర్శిని" పత్రికాధిపులు శ్రీయుత పింజల సుబ్రహ్మణ్యము శ్రేష్ఠిగారి అధ్యక్షోపన్యాసము

"ఇదంకవిభ్యః పూర్వేభ్యో నమోవాకం ప్రశాస్మహే వన్దేమహి చతాంవాణీం అమృతా మాత్మనః కలాం."—భవభూతి

మహాజనులారా !

నేటి యీ సమావేశముయొక్క అధ్యక్షపదవిని నా కొసంగి గౌరవించిన మీ సహృదయతకు నేను వందనములు. ఇందులకీ భాండాగార కార్యనిర్వాహకవర్గమువారియెడ నే నెంతయు కృతజ్ఞుడను ఈ మహాభాగ్యమును స్వీకరింప ఏదాది క్రిందటనే వచ్చి ప్రసంగించినను విద్యచేతను, వయస్సుచేతను అర్హులగు పెద్దలనేకు లుండగా వారినెల్ల మాని యీస్థానమునకు నన్ను నియమింపదలచుట గొప్ప పొరపాటు కనుక ఈపదవికి మ-రా-రా-శ్రీ రావుబహద్దరు పిట్టి కుమారస్వామిశెట్టి బి. ఏ. గారినిగాని, రాయసాహెబు పిడికల హంపయ్య ఎం. ఎల్. సి. గారినిగాని ఆంధ్రవిశ్వవిద్యాపీఠరిజిష్ట్రారు శ్రీయుత సి. వి. సుబ్రహ్మణ్యముశెట్టి ఎం. ఏ. గారినిగాని లేదా పెద్దలు మరియెవరినిగాని నియమించుట సముచితమగు నుండెనని యెంచినను నా పలువాదు చాలింపక చివరకీబాధ్యతను స్వీకరించుటకు నన్నే ఆజ్ఞాపింప జేయునది లేక కీర్తికాయులు సర్ పిట్టి త్యాగరాయ శ్రేష్ఠిగారియెడ నాకు గల భక్తిభావమును బురస్కరించుకొని అసమర్థుడనని యెరిగియు, శ్రీవారి పేరిట స్థాపింపబడిన యీ భాండాగార ప్రథమ వార్షికోత్సవమున కగ్రాసనాధిపత్యమును వహింప నంగీకరించితినని మనవి జేయుచు నీ కార్యక్రమము జయప్రదముగా నిర్వహింపబడుటకు మీరెల్ల దోహదపడవలయునని వేడుకొనుచున్నాను.

ఆంధ్రమండలములందు బహుభిన్నదైవిషయముల మొదటి నుండియు కృష్ణామండలము ముందంజవేయుచుండె ననుటకు లెక్కలేనన్ని యుదాహరణముల జూపవచ్చును. దక్షిణ భారతవర్ష విద్యాసాగరులని వాసిగాంచిన కీ॥ శే॥ రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారి కన్న విషయములు కుతీభుజములోని చోవ్వదిన దీ॥ బ॥ సర్ రఘుపతి వేంకటరత్నము నాయుడుగారివంటి ప్రతిభావంతు మన్ననింప జేసిన చందములచేతనే, ఆధునికకాలమునందు నీమండలము విజ్ఞాన ప్రపంచము దాక్రమించియుండు స్థానము మాహించుకొనవచ్చును. ఆంధ్రదేశమునే గాక బ్రిటిషు హిందూదేశము నంతను గూడ కలవర పరచిన గ్రంథాలయోద్యమము కూడ కొంచె మించుమించు ఈ జిల్లాయందే జన్మించినదను టబద్ధము కాదు. మత, సాంఘిక, సారస్వత, రాజకీయములందే గాక గ్రామీణజీవన సంస్కారమువరకును యీ మండలము సోదర మండలములకు మార్గదర్శకత్వమును వహించుచుండుట విశేషము కాకపోదు. సర్వవిధముల వంగదేశమందలి నవద్వీపమంత్రో సరిపోలగల అంగలూరునందు బెటీవల సమావేశమయిన కమ్మమహాజనసభయు వాడపల్లిలో జరిగిన కాపు మహాజనసభయు నీ మండలమునందలి జనసామాన్యమునం దేర్పడిన నూతన సంచలనము లోకమునకు బాగుగ ప్రకటపరచినవి. ఆ కృష్ణామండలమునకు జెందిన యీ పెడనగ్రామమునందే బ్రాహ్మణేతరోద్యమ స్థాపనాచార్యులు సర్ త్యాగరాయ శ్రేష్ఠిగారి పేరిట నీ భాండాగారమును నెలకొల్పుట యెంతయు సముచితముగ నున్నది

సర్ త్యాగరాయ శ్రేష్ఠిగారు దేవాంగ సంఘమునం దుద్భవించినను దక్షిణ హిందూదేశమందలి యెల్ల బ్రాహ్మణేతర జాతులయభివృద్ధికై నాయన పాటుపడి భారతవర్షము బ్రిటీషు జెండాక్రింద పరిపూర్ణస్వరాజ్యసిద్ధిని బడయునట్లు తనజీవితమునంతను ధారవోసి ఆమరణము సోదరమానవుల సేవించి ధన్యతను గాంచియున్నారు గౌరవనీయ ధనిక జమీందారికుటుంబమునం దుద్భవించియు నాడంబరశూన్యమైన సాధువర్తనతో ప్రజాసామాన్యముతో పెనగి యెల్లయెడల కలసిమెలసి తిరుగాడిన యీకర్మయోగి జీవితవృత్తము నేటియువకుల కాదర్శనీయము మహటకేసరియగు మదరాసు తండియారుపేటలోని వారి కుటుంబముయొక్క రాజభవనము నిజకులమునందలి బీదల కెందరికో పరిణయములకొనర్చి యశోవిశాలతను బడసినది. ఆకుటుంబమునం దుద్భవమొందిన సర్ త్యాగరాయ శెట్టిగారి రాష్ట్రమందలి యనాయక ప్రజలపక్షమున నుద్యమమును లేవదీసి శాశ్వత లాభ్యుదయమార్గమునకు బునాదుల నిర్మించినారు అట్టివారి పవిత్రనామధేయమున సంస్థాపితమైనయీ భాండాగారపు ప్రథమ వార్షికోత్సవసందర్భమున శ్రీవారిజీవితచరిత్రము నామమాత్ర సంస్మరించుచుండుట ప్రస్తుతప్రసంగ కావని తలంచుచున్నాను ఆన 1852 సంవత్సరము ఏప్రియలు నెల 27వ తేదిని జన్మించిన శ్రీ త్యాగరాయ శెట్టిగారు ఆన 1876 సంవత్సరములో పట్టభద్రులైనను బహుని యెడ దొరతనమువారి సేవయం దుద్యోగింగ జేరక స్వతంత్రజీవనమున వ్యవహారము కొనసాగు వర్తకమందే ప్రవేశించ దీయును నిందు కొని నారు. మదరాసునగరపరిసరప్రాంతముల వీరి కమిషనుబాయము కొనసాగు మిక్కుటమిరీన భూవసతి యుండినను యీకుటుంబము మొదటినుండియు తోళ్ల నీలిమందుము విదేశములకు నెగుమతిచేయు వ్యాపారవిషయమున ఖండాంతరములయందు బ్రసిద్ధిగాంచియుండుట త్యాగరాయశెట్టిగారు నావ్యాపారమునందె తొలుదొలుత ప్రవేశింపవలసినవారై రారు. వాణిజ్యశాఖయందిట్లు శ్రామును బ్రదర్శించుచుండియు ప్రజోపయోగ విషయముల వారు విస్మరించినవారు కారు. విద్యాప్రచారముమీద తమకుగల యభిమానమునకు నిదర్శనముగా చాకలిపేటయందొక మాధ్యమికపాఠశాలను నెలకొల్పి మరణపర్యంతము దాని జమిందా యుప్రయోజనములపై నిర్వహించుచుండిరి. ఆన 1898 సంవత్సరమున వీరిని దొరతనమువారు మదరాసు విశ్వవిద్యాలయమునందొక సభ్యునిగ నియమించినారు. ఆటు తరువాతి పదియైదు సంవత్సరముల ధర్మకర్తగను వీరిన్ని కొనబడి ఆసంస్థ కెక్కుడుప్రశస్తిని చేకూర్చియుండిరి. వెంకటస్వామినాయక సాంకేతిక విద్యాలయము కార్యనిర్వాహకత్వమునందును వీరికి చాల సంవత్సరముల సంబంధముండెడిది. రాజకీయ విషయములందు సరాసరి సంబంధమును ప్రారంభమున వీరు కలిగించుకొని యుండకపోయినను పెక్కు సంవత్సరములు శ్రీ శెట్టిగారు మదరాసు మహాజనసభయందు సభ్యులుగ నుండిరి మదరాసునందు జరిగిన దేశీయమహాజనసభలన్నిటిని వీరు సందర్శించినారు జాతీయనిధి, పరిశ్రామిక సంఘములందును వీరు పెక్కు సంవత్సరము లుత్సాహముతో తదభివృద్ధికై పాటుపడినారు. మదరాసు కార్పొరేషనులోను వీరు పోటీ లేకుండ 44 సంవత్సరములు సభ్యులుగ బనిచేసినారు వీరికి మొదటినుండియు దేశమునందలి ఆర్థికసంపద యభివృద్ధియైనగాని ప్రజలకు స్వపరిపాలనార్హత యేర్పడజాలదను నమ్మకముండెడిది ఘనతవహించిన చక్రవర్తిని శ్రీ విక్టోరియా ప్రభ్వీని పవిత్రమైన స్మారకచిహ్నమును నెలకొల్పవలయునను నుద్దేశముతో ఆన 1901 సం॥ రమునందు అప్పటిగవర్నరు శ్రీ ఆంప్తిలు ప్రభువుగారి యాజమాన్యమున మదరాసునందు జరిగిన బహిరంగ సభయందెవరికి తోచిన విధమున వారు మాటలాడినను త్యాగరాయశెట్టిగారు మాత్రము వేయవిధమున నన గా దేశముయొక్క చేతిపనులలోని నేతపనులను పునరుద్ధరించు ప్రతిష్ఠాపనమె శ్రీసార్వభౌమి కుచితమైన స్మారకసంస్థయని భాషించ నదియె సరియని యంగీకరింపబడుటతో నిప్పటి విక్టోరియా టెక్నికల్ యిన్స్టిట్యూటు సంస్థాపితమయ్యెను. మొదట తండియారుపేటలోనిని జభవనమున వీరి విరివియైన పద్ధసులమీద నేతశాస్త్రాగారమును నెలకొల్పినారు. తిరువొత్తియూరు సంస్థానమున అగ్గిపెట్టెల కర్మాగారమొకటి స్థాపింపబడుటకును వీరెక్కుడు పాటుపడియున్నారు యోగిజన సంస్తుత్యపాత్రమైన ఆదర్శచరిత్రగల మహాత్మ గాంధిగారికంటె చాలకాలమునకు మునుపే త్యాగరాయశెట్టిగారు స్వదేశపరిశ్రమోద్ధరణముయొక్క అవసరమును గ్రహించియుండినను దేశదారిద్ర్యమును నివారించుటకు రాట్నమె గత్యంతరము లేని, కరణ్యమనుట వీరి భావము కాదు స్వాతంత్ర్యకర్తవ్యములమీద మరమగ్గముల వ్యాప్తికి గొనిదవ్వినగాని దేశమునకు వలయునంత గుడ్డ తయారు కాజాలదని వీరి యభిప్రాయవిశ్వాసము వీరి యాజమాన్యమున దయారుచేయబడిన మేలు దినుసులకు 1908 సంవత్సరము మార్చినెలలో మదరాసునందు జరిగిన పోటీయందు బహుమతి పతకములును యోగ్యతాపత్రములును లభించియుండెను అప్పుడే సమావేశ పరుపబడిన నేతపరిశ్రమ పునరుద్ధారక మహాసభ కధ్యక్షతవహించి శ్రీ త్యాగరాయశెట్టిగారు ప్రతి గ్రామపాఠశాలయందు మరమగ్గములమీద నేతపనిని నేర్పించుటతో విద్యావిధానము సంస్కరింపబడవలసిన యవసరము నొక్కి చాటియున్నారు అప్పటి ఆంగ్లేయ దేశభాషా పత్రికలన్నియు నీసూచనను బలపరచుచు ప్రధాన సంపాదకీయ వ్యాఖ్యానములుగూడ బ్రచురించినవి వీనినిబట్టియె గాంధిమహాత్మునకంటె చాలకాలమునకు మునుపే త్యాగరాయశెట్టిగారు నేతపరిశ్రమను పార్యజనీన మొనర్పవలసిన యావశ్యకత నెట్లు గ్రహించినదియు మీరు తెలిసికొనగలరని నమ్ముచున్నాము ఆన 1914 సంవత్సరములో దేశీయమహాజనసభతోపాటు జరిగిన పరిశ్రామిక మహాజనసభకు వీరాహ్వాన సంఘాధ్యక్షులుగ నెన్నుకొనబడి, తమకు వర్తక వాణిజ్యాదులపట్లగల ప్రత్యేకాసక్తిని మరల ప్రదర్శించి దేశము కీక కార్యకారియైన రాజ్యాంగవిధానమును సూచించి యెల్లరి హర్షమును జూరగొనినారు వీరు దక్షిణయిండియా వర్తక సంఘమునుగూడ నెలకొల్పిరి. ఆటు తరువాత మదరాసు దొరతనమువారిచే నంగీకరింపబడిన కారణమున యీ సంఘము మదరాసు కార్పొరేషనుకును స్థానిక చట్టనిర్మాణసభకును ప్రతినిధు లెన్నుకొనబడుచున్నారు ఇది యూరపియను వర్తకసంఘమువలె ప్రజలచేతను ప్రభుత్వమువారిచేతను గూడ సమానముగా నెంచబడుచుండుట మీరు గమనింప గోరెదను ఇట్లు నానాముఖముల ప్రజాసేవ నొనర్చిన శ్రీ త్యాగరాయశెట్టిగారికి దొరతనమువారు ఆన 1913 సంవత్సరములో "రావుబహద్దరు" బిరుదము నను గ్రహించినారు ఆన 1910-12 సంవత్సరములో వీరిని ప్రభుత్వమువారు ప్రదేశ చట్టనిర్మాణ సభయం దొక సభ్యునిగ నియమించియుండిరి మదరాసు కార్పొరేషనుకు సాధారణముగా పరుసగా అధ్యక్షులుగ నెన్నుకొనబడినారు. ఈసంస్థ కెన్నుకొనబడిన అనధికారాధ్యక్షులలో వీరే ప్రప్రథములు. ఈరాష్ట్రముయొక్క సాంఘిక ప్రతిష్ఠాపనములందు ప్రథమగణనీయమైన కాస్మాపాలిటన్ క్లబ్బునకును వీరు చాలకాల మధ్యక్షులుగ వ్యవహరించినారు. ప్రభుత్వమువారు వీరికి దివాన్ బహద్దరు, సర్ బిరుదములుగూడ నను గ్రహించియుండిరి. ఆన 1922 సంవత్సరము జనవరి నెలలో మదరాసునకు రాజకుటుంబజనుడు వేల్సు యువరాజుగారు దయచేసినప్పుడు సర్ త్యాగరాయ శెట్టిగారే నగర పాలక సభాపక్షమున స్వాగతపత్రిక సమర్పించినారు. మదరాసు భూస్వాములసంఘమునందును వీరు చాలకాలము సభ్యులుగ నుండి ఆ సంస్థ కెక్కుడుసేవ యొనర్చియుండుటయే గాక జమీందారులకు ననేకవిధములుగ సలహా నొసంగుచుండెడివారు గవర్నమెంటును, గవర్నరు అటుద్యోగులును విమర్శించుటయందు వీరు స్వాతంత్ర్య సమదీప్తియుండక పోయినను ఎల్లయెడలను వారితో సామరస్యభావమును నెరపుకొనుటయు దేశకల్యాణము కై యెన్నడును విశ్వసించినవారు కారు. డాక్టరు నాయరు గారితో వీరికిని మదరాసు కార్పొరేషను వ్యవహారములందు వివాదము లేర్పడియుండినను బ్రాహ్మణేతరోద్యమ స్థాపన విషయమున వారితో చేతులు కలిపి దక్షిణ హిందూదేశ ప్రజోద్ధరణ సంఘము (దిసౌత్ ఇండియా లిబరల్ ఫెడరేషన్)ను స్థాపించి దానికి నిర్మాతగా లోకమునకు యీయుద్యమ నాయకత్వమును వెల్లడించుచు విజ్ఞాపనమును ప్రచురించినారు. ఆపత్రికయే యిప్పటి బ్రాహ్మణేతర పక్షస్థాపనమునకు మూలభూతమైనది ఈ యుద్యమతత్త్వము దేశమునందు ప్రచారమగుటకు ఆంగ్లేయభాషయందు "జస్టిస్" పత్రికను, అరవభాషయందు "ద్రావిడన్" పత్రికను, ఆంధ్రమున "న్యాయదీపిక" (మొదట కొంతకాలము "ఆంధ్రప్రకాశిక") దినపత్రికలుగ ప్రచురింప, దిసౌత్ యిండియన్ పీపిల్సు ఆసోసియేషను స్థాపించి దాని కధ్యక్షులుగ నుండు పత్రికాభివృద్ధి కెంతయు పాటుపడియుండుటయే గాక స్వంత చొక్కమనుండియు ననేకవేల రూప్యములిందులకు వ్యయపరచినారు. సోమకూటుశాస్త్రి పితమును బునరుద్ధరింప సంపూర్ణ పాత్రులైరి ఆన 1910 సంవత్సరము మే నెల 17-18 తేదులందు జరిగిన ప్రథమ భారతీయ దేవాంగపరిషత్తున కధ్యక్షత వహించియు, మదరాసులో జరిగిన అఖిలభారతీయ దేవాంగ మహాజనసభా ప్రవర్తనము ప్రారంభించియు సర్ త్యాగరాయశెట్టిగారు నిజ సంఘము నుచితవిధమున నారాధించియుండుట నీ సందర్భమున స్మరింపదగియున్నది. ఆన 1920 సంవత్సరమున, క్రొత్తసంస్కరణ శాసనముననుసరించి జరిగిన స్థానిక చట్టనిర్మాణ సభ యెన్నికలయందు మదరాసు నగరముయొక్క మహమ్మదీయేతర స్థానములలో నొకదానికి పోటీచేసి అధికసంఖ్యాకులచే నెన్నుకొనబడిన వీరి కప్పటి గవర్నరు శ్రీ విల్లింగుడన్ ప్రభువు ముఖ్యమంత్రి పదవి నొసంగుచు నితరమంత్రుల నేర్పాటొనర్ప నాహ్వానించ తనకా పదవి వలదని సుమంత్రులను బ్రాహ్మణేతరోద్యమనాయకులను మరి మూర్ఖులను మహాశయుల కాపదవు లొసంగబడునట్లు సలహానొసంగి తన త్యాగబుద్ధిని లోకమునకు ప్రకటపరచినారు. ఇట్టి యుపయోగ్యోదంతము సాధారణముగ నితరుల జీవనచరిత్రములందు గానరాని విషయ మనుట సత్యదూరము కాదు.

వీరి ధారాపటుత్వము బహిరంగపరచుచు శ్రీ విల్లింగుడన్ ప్రభువు నుడివిన ప్రశంసావాక్యములె వీరి మహోత్తమ చరిత్ర నెక్కుడు ప్రాబల్యముతో విశదీకరించుచున్నవి. దొరతనమున కింత పలుకుబడియున్నను యీతని జీవితమందు స్వార్థముగాని, సంకుచిత ప్రత్యేక కులతత్వ దురభిమానము గాని మచ్చునకైన గోచరింపజాలదు. తన వ్యమవర్తనచేతను ఆడంబర రాహిత్య ప్రవర్తనచేతను, ప్రజోపకార పారీణతచేతను, స్వతంత్రాభిప్రాయములచేత నెల్లరి హర్షమును జూరగొనిన సర్ త్యాగరాయ శ్రేష్ఠిగారు, దేశ దౌర్భాగ్యకారణమున ఆన 1925 సంవత్సరములో తమ భౌతికదేహమును విడవలసినవారైరి. వీరి బాహ్యశరీర మిప్పు డగోచరమైనను అంతర్వాణి యిప్పటి యెట్ల వీరి యనుచరుల బ్రబోధించుచునేయున్నది. వీరివల్ల దేశమునకు గల గౌరవమును వ్యక్తీకరించుట కాయాచోట్ల నాయా స్మారకచిహ్నములు సంస్థాపితము లయ్యెను మదరాసునందు వీరిపేరిట నొకగొప్ప భవనము నెలకొల్పబడినది. ఆమధ్య వీరికీర్తిల శ్రీయుతులు పొన్నేరి రామకృష్ణయ్యగారొక తెలుగు పక్షపత్రికను నెలకొల్పియున్నారు వీరి రాజకీయమతమునందు నాకత్యంత భక్తివిశ్వాసములుండుట నిందుచంద్రుని కొక నూలుపోగను సామెతగా వీరి ఆదర్శమైన "సమదర్శిని" అనుపేరుగా ఆంధ్రమున నొక ద్వైవారపత్రికను స్థాపించి ప్రధాన వ్యాసోపరిభాగమున సమత్వచిహ్నమగు సూత్రములతో గూడిన వీరి ఛాయాచిత్రమును ప్రతిసంచికయందు ముద్రించుచుండుటయే గాక నేను ప్రచురించుచున్న వార్షిక సంచికలలో మొదటిదానిని కూడ వీరికంకితము నొసగి నాశక్తిని వెల్లడించుకొంటిని బ్రాహ్మణేతరోద్యమము జీవించియున్నంతవరకు వీరికి వేరు జ్ఞాపకసంపలతో నిమిత్తము లేకపోయినను, యీ భాండాగార పరిపాలక వర్గమువారును సర్ త్యాగరాయశెట్టిగారి పూజ్యనామమునవే యీ సంస్థను నెలకొల్పుట ప్రశంసార్హముగనున్నది.

ఇప్పుడు మనదేశమునం దెల్లెయెడల స్వరాజ్యసంపాదనోద్యమం తీవిగా వ్యాపించియుండుట శుభావహము. దీనిని బట

యుట కనేక లనేకమార్గములు సూచించుచున్నారు. మనము ధార్మికముగను, వయితికముగను, ఆధ్యాత్మికముగ నున్నతిగాంచినగాని మన నాగరకత పునరుజ్జీవింపబడజాలదనియు, అప్పుడుగాని మనము స్వరాజ్యమును బడయుట కర్హతను సంపాదింపజాలమనియు కొందరనుచున్నారు. మత సాంఘిక సంకుచిత విషయములు పరిష్కరింపబడినపుడే అది మనకు కరతలామలకమగునని మరికొందరనుచున్నారు. వ్యవసాయ పరిశ్రామిక కార్మిక వర్తకజాతుల పునరభ్యుదయము మీదనే అది యాధారపడి యున్నట్లు వేరొక కొందరు చెప్పుచున్నారు. యుక్తవయస్సువచ్చినవారి కందరకు ఓటు కొసంగు నధికారముతో రాజ్యాంగవిధానము ప్రజాపత్తాక మొనర్పబడుట కీదేశముయొక్క అయువుపట్టగు గ్రామముల స్థితిని సంస్కరించి గ్రామసంఘములకు న్యాయకార్యనిర్వాహకాధికారముల కల్పించుటయే స్వరాజ్యసోపానమునకు మొదటిమెట్టని ఎరికొందరు నుడువుచున్నారు. సహకారపరపతిపద్ధతుల గ్రామముల న్యాయింప్రుడను పిలుపున కీదినములయందు మంచి పలుకుబడి యేర్పడినదనుటకు గ్రామపునరుద్ధరణ ప్రతిధ్వనియే పరమనిదర్శనము. మన జనసంఖ్యయందు నూటికి 92 మంది విద్యావిహీనులై యుండగా ప్రకృత పరిస్థితులయందు యెట్టి స్వరాజ్యప్రణాళికయు విజయవంతముగా పనిచేయజాలునని యెవరును దృఢముగా పలుక సాహసింపజాలరు. విద్యావిహీనత మనదేశముయొక్క గొప్ప శత్రువుగనున్నది గనుక యెల్లరు దాని నిర్మూలింప బూనుకొనకున్న మన స్వరాజ్యసంపాదనాశయము సంపూర్ణముగ ఫలోన్ముఖమునకు రాజాలదేమో యని భయమగుచున్నది. ప్రభుత్వవా రింతదనుక ప్రాథమిక విద్యనయిన నిర్బంధోచిత విధానము ననుసరించి దేశమునందంతటను వ్యాప్తికి గొనిరాకుండుట శోచనీయమనక తప్పదు. సర్ ఆర్ స్టీల్ గారు చక్కగా వాకొనినట్లు గ్రంథపఠనము మనస్సున కుచిత వ్యాయామము కొసంగి యున్నతభావముల నుత్పత్తి చేయుట కెంతయో సక్కరకు వచ్చుచుండుట ప్రజాసామాన్యముయొక్క యిండ్లయందటికి విద్యను గొనిపోయి వారి నుద్ధరించు నుత్తమస్థానమైన యిప్పుడు దేశాభిమానబుద్ధిగలవా రెల్ల రొనర్పవలసిన పరమకర్తవ్యమనుట తథ్యము. కతిపయ సంవత్సరములకు మునుపు తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా జగ్గన్నపేట గ్రామమునందు జరిగిన గోదావరిమండల దేవాంగ మహాసభయొక్క ద్వితీయ సమావేశమున కధ్యక్షత వహించి శాస్త్రవారంభోపన్యాసమునం దీవిషయమునుగూర్చి యిట్లు భాషించియుంటిని:—

"మన సంఘమందలి పలుదురాచారముల ప్రాబల్యమునకును విద్యాలోపమే ప్రధానకారణము కనుక మనవారి యాయా ప్రదేశములయందు సంఘములస్థాపించి తమ్ముల మన కులమునందలి బాలబాలికలకు విద్యాదానము చేయునట్లు పాటుబడవలసియున్నది"

గ్రామ పునరుజ్జీవనమునకు విద్యాప్రచారమే ముఖ్యము. సార్వజనీన నియోజకవర్గ విధానము, మనదేశమందు నెహ్రూ నివేదికానుసారము ప్రవేశపెట్టబడినను యెన్నికదారులందు తగినంత విద్యాజ్ఞానముండినగాని వారలాళ్ముల సక్రమముగ వినియోగించుకొనజాలరుకదా! మత సాంఘిక స్వాస్థ్యమును నెలకొల్పుటకును నియోజకగణమునందు విజ్ఞానము వ్యాప్తికి గొనివచ్చుటకును జాతీయ పునర్వికాసమునకు దోహద మొనర్చుటకు రాజకీయార్థిక దుస్థితుల నివారించుటకు గ్రామములలోని శక్తుల నంతరింపజేయుటకు విద్యావ్యాపనమే శ్రీరామరక్ష. దైనను అజ్ఞానమును అవిద్యను నివారించుట పరిపాలకులకు సంబంధించిన విషయమేయని యుపేక్షించి ప్రజ లూరకొనుటకంటెను తెలివితక్కువ మరియొకటి యుండబోదు. ప్రజలు నిందులకు మార్గాన్వేషణ మొనర్చుట ధర్మమైనను దొరతనమువారివలె ప్రజ లీవిషయమును సంపూర్ణ నిర్వహణ బడయలేరనుటయు నాకు తెలిసియేయున్నది. దొరతనమువారివలె విశ్వవిద్యాలయములు, కళాశాలలు, ఉన్నత విద్యాబోధక సంస్థలు, మాధ్యమిక పాఠశాలలు ప్రజలచే నెలకొల్పబడలేక పోవచ్చునుగాని విద్యాప్రచారమున కివియే సాధనలు గావు. ప్రజాసామాన్యమునందు విద్యను సులభప్రచారమునకు దెచ్చు విధానము లింకను మరికొన్ని మిగిలియుండుటను మనము గమనింపవలసియున్నది. ఇంకను విద్యను వ్యాపక మొనర్చుటకును, జనులయందు విద్యాభిరుచిని కలిగించుటకును గ్రంథాలయవిధాన మెంతయో తోడ్పడగలదని యెల్లరు నంగీకరించుచుండుటచే నిప్పుడా విషయమున మీకు దీర్ఘ వ్యాఖ్యానమును వినిపింపవలసిన పనిలేదు. గ్రంథాలయము జాతీయజీవనమున కొక ముఖ్యాంగస్థలము. తన కాళ్లమీద తాను నిలువబడ నభిలషించు ప్రతిజాతికిని గ్రంథాలయములు శరణ్యములే. మన దేశమందును తొల్లి నలందా, తక్షశిల, అమరావతి, రామతీర్థములు, ద్రాక్షారామము, విక్రమశిల, ఉదంతిపురి మొదలగు ప్రదేశములందుండిన విద్యాపీఠముల కిట్టి గ్రంథాలయములు కేంద్రములైనట్టుల కొన్ని నిదర్శనములవలన తెలియుచున్నను మధ్యకాలమం దవి వాని వ్యాప్తి బొత్తుగా దిగ్గిపోయినమాట వాస్తవము. ఇప్పుడిపుడు మరల వీని వ్యాప్తికై జనులు కృషిచేయుచుండుట వాంఛింపదగిన విషయమే. సరస్వతీ ఆలయములని చెప్పదగిన వీని వ్యాపనశీలమువలననే దేశమునందలి అజ్ఞానాంధకారము తొలగింపబడగలదు. మనజాతీయోద్యమము దిగ్విజయముగా సాగుటకు గ్రంథాలయములకంటె వేరు సాధనములు లేవు. ప్రజ లెల్ల చదువను వ్రాయను నేర్చుటను మన మిప్పుడు వాంఛించుచున్నారము. అందరిని పట్టభద్రుల నొనర్చుట సాధ్యముకాదు. దేశముయొక్క ఆదర్శమును నదికాదు. విద్యావ్యాపనమున రష్యాదేశ మెంతయు దార్యాణమాగనున్నది. అజ్ఞానమునకు నివాసమని చెప్పదగు ఆదేశమునందు కొలది సంవత్సరముల స్వల్పకాలములో గ్రంథాలయములు జనమండలియందు సాధారణ జ్ఞానము నెంతయు నభివృద్ధికి దెచ్చి ఆదేశచరిత్రమున గొప్ప పరివర్తనమును గలిగించినవి. గనుక యీ విషయమున మనమును ఆ దేశమును ననుసరించి గ్రామగ్రామమున గ్రంథాలయముల నెలకొల్పవలసి యున్నది. ప్రపంచమున గల గ్రంథముల నన్నింటిని సనుకూర్చినగాని గ్రంథాలయములు సంపూర్ణ స్వరూపమును దాల్పవను దుర్భ్రమను వదలవలయును. ఆయా ప్రదేశములందలి జనుల యభిరుచి ననుసంధానమైన పరిమితిగ్రంథముల సంపాదించుటతో గ్రంథాలయ నిర్వాహకులు తృప్తినందవలయునని యీమధ్య లాహోరులో జరిగిన భాండాగార సభాధిపత్యమును వహించిన సుప్రసిద్ధ "మోడరన్ రివ్యూ" పత్రికా సంపాదకులు శ్రీయుత బాబూ రామానంద ఛటర్జీ మహాశయులవారు సెలవిచ్చినారు. ఈ విషయమును గూర్చియే మహాకవి డాక్టరు సర్ రవీంద్రనాథ టాగూరు మహాశయులు సెలవిచ్చిన మాటలగూడ యీ సందర్భమునందు మనము స్మరింపవలసి యున్నది —

"భాండాగారమును గూర్చిన నాభావమేమనగా ఆయా శాఖలయందు చక్కనిపుస్తకముల నొకచో సమావేశము చేయుటయేగాని, ప్రపంచమున గల యెల్ల పుస్తకముల నొకచోట గూలవేయుట గాజాలదు. విషయమును చక్కగా బోధచేయు గ్రంథముల పరిమిత సంఖ్యగనైనను ఆయా యంశములమీద సేకరించుటయు భాండాగార నిర్మాతలిపుడొనర్పవలసిన కర్తవ్యము."

మన తెలుగుసీమ భాండాగారముల నెలకొల్పుచున్న మహనీయు లీమాటల చక్కగా మననము చేయవలసియున్నది. ఎల్లగ్రంథముల నొక్కచో చేర్పవలయునను నుత్సాహముతో ద్రవ్యముకూడిన వెంబడి నానావిషయములకు సంబంధించిన గ్రంథముల నెల్ల గొనుచు వారు సభ్యుల వివిధవిషయములందలి అభిరుచుల నపేక్షించుచున్నారు. గ్రంథాలయముల జాబితాయే మహాభారతమువలె నుండిన పాఠకులందు తమకు వలయు గ్రంథముల నెంచుకొనుటయే కష్టసాధ్యముగ నుండగలదు. గనుక కొన్ని కూడలి ప్రదేశములందు ప్రఖ్యాతగ్రంథములుగల భాండాగారములుండుట వసరమేయయ్యు గ్రామ గ్రంథాలయములకు నిదియే అనుసరణీయ మార్గముగ నుండరాదని నామనవి. గ్రంథాలయములు కొంత గ్రంథముల వార్తాపత్రికల తెప్పించి గ్రంథాలయముల జేర్చుటతోడనె కృతార్థతను బడసినట్లు తలంచునంతకాలము మనదేశ దుస్థితి నివారింపబడజాలదు. గ్రంథాలయాధికారులు ప్రజల చిత్తవృత్తిని గనిపెట్టి విద్యావిహీనులైన జనులకు వార్తాపత్రికల, శాస్త్రీయ గ్రంథాదుల, పురాణపఠనమువోలె చదివి వినిపించుచో ప్రజలయందు లోకజ్ఞాన మస్కారఫణితిని రాణించగలదు. గమ్యముదేశభక్తు లొనర్చిన విద్యాప్రచార మార్గమిదియే. మనదేశమందలి గ్రంథాలయములు కవుల పత్రికాధిపతుల జమానల తమతమ గ్రంథములు బత్రికల సుచితముగ నొసంగుడని పీడించుచున్నవి. ఇదిమంచి యలవాటుగ నే నెంచజాలకున్నాను. మనదేశమందు గ్రంథకర్తలను వార్తాపత్రికాయజమానులును, మిక్కిలి ఆర్థిక దారిద్ర్యమున పీడింపబడుచున్నారు. పూర్వకాలమువోలె రాజపోషణ అంతరించిన యీదినములయందు గ్రంథకర్తల పత్రికాసంస్థల గ్రంథాలయములవారె పోషించుటకు పూనియుండుట ట్లభివృద్ధిపొందవలసియున్నది. గ్రంథాలయముల కుచితముగ కవులు తమ గ్రంథములను, వార్తాపత్రికాధిపతులు తమప్రచురణముల నంపినవారికి రావలసిన ఆదాయమంతయు చెడిపోవును. తెలుగుదేశమందలి పరిమితిసంఖ్యగల పాఠకులేయుండుటను గమనించిన యీవాద మబద్ధముకాదని యెల్లరు నంగీకరించవలసియున్నది. గనుక గ్రంథాలయముల పోషించుటకిది యొంతమాత్రమును సరియైన పద్ధతికాదు. యూనియను బోర్డులును, తాలూకా బోర్డులును, జిల్లాబోర్డులును గ్రంథాలయములకు విరివిగా విరాళముల నొసగి వీని యభివృద్ధికి తోడ్పడవలసియున్నది. ఆయా ప్రదేశమునందలి ధనికులు నాయా ప్రదేశములందుగల భాండాగారములకు పెద్దమొత్తములుగ ద్రవ్యమును దానము చేయవలయును. శివకేశవుల దేవళములవోలె గ్రంథాలయములను సరస్వతీ దేవళములుగ ప్రజలు భావించునాడు గ్రంథభాండాగారముల కార్థిక దరిద్ర మేర్పడజాలదు.

ప్రతిజాతికిని కొన్ని విలక్షణసాంప్రదాయము లుండును. లిపి యేర్పడని పూర్వకాలమున మన ఆర్యమహర్షులు వేదఘోషను చేయుచు తమ జ్ఞానమును శిష్యప్రశిష్యులకు వ్యాపింపజేయుచుండిరి. వారినొక సంచారగ్రంథాలయమని చెప్పకనను తప్పులేదు. నిద్రాణమైన ఆత్మను దీపింపజేసి పోయునికి గావలసిన సహ్యాగజీవన వృత్తిని వికసింపజేయుటయే విద్యయొక్క పరమార్థము. ఈ విషయమున ఆదిశంకరులు తమ వివేకచూడామణిలో,

శ్లో॥ పఠంతు శాస్త్రాణి యజంతు దేవాన్
కుర్వంతు కర్మాణి భజంతు దేవతాః
ఆత్మైకబోధేన వినా విముక్తి
ర్నసిద్ధ్యతి బ్రహ్మశతాంతరేపి

అని సెలవిచ్చియున్నారు. గ్రంథాలయములు దేశముపొడుగున స్థాపింపబడిన మన వివేకము సత్వరము జనమందరియందు వ్యాప్తికి రాగలదు. గనుకనే అక్బరు బాదుషా మొదలుగు యవన చక్రవర్తులుకూడ యిస్లాము ధర్మగ్రంథములతో బాటు మన మతగ్రంథములను సేకరించిరని చరిత్రజ్ఞులు చెప్పుచున్నారు. లండను మ్యూజియము భాండాగారమువంటి గొప్ప భాండాగారములె మనకు శరణ్యములుగ నుండనక్కరలేదు. భారతజాతియొక్క పరిజ్ఞానము, భారతీయుల జీవితప్రవాహము, భారత సంఘనాగరకత ఆర్యసాహిత్య విజ్ఞానముల వెల్లడించు పరిమిత గ్రంథసంఖ్యతోనైన గ్రామములన్నింటియందు నిట్టి ఆలయములు స్థాపింపబడుటకు మనము బరోడా కేంద్ర గ్రంథాలయమువారి నాదర్శముగా నిడుకొని పనిచేయవలసియున్నది. ఆ భాండాగారమున (1) బాల మహిళాశాఖ (2) మహిళాశాఖ (3) సంస్కృతశాఖ (4) గ్రామగ్రంథాలయశాఖ (5) పట్టా గ్రంథాలయశాఖ (6) సంచారగ్రంథశాఖ (7) ప్రదర్శనశాఖల క్రింద గ్రంథములు విభజింపబడియున్నవి. సర్ త్యాగరాయ గ్రంథాలయమువారు నీ విభాగ విధానమును దృష్టిపథమునం దుంచుకొనుటకై నేను సలహానొసగుచున్నాను.

Education will become real when all the chirdren and all the adults are beiug trained to play their parts as living members of a living universe అని ఎల్. వి. జాక్సుగారు నుడివిన యమూల్య హితము నాదర్శముగా నిడుకొని యీ భాండాగార నిర్వాహకులు పనిచేయుచో కొలది సంవత్సరముల స్వల్పకాలములోనె యీ పరిసర ప్రదేశమంతయు వేత్తలతో నిండిపోక మానదు. ధన నిధి సామాన్యముకాదు. అర్థబలమును అంగబలముకూడ గావలసియున్నవి. యువకులైన యీ భాండాగారాధ్యక్షులును సభ్యులును యిట్టి యమూల్య ప్రజాసేవకు వెనుకంజ వేయుదురని నేను తలంపజాలకున్నాను. ఇక ఆర్థికవిషయము మిగిలియున్నది. కృష్ణాజిల్లా బోర్డువారు యీ గ్రంథాలయమునకు హస్తావలంబన మొసంగెదరుగాక! పెదన గ్రామవాసులేగాక యీ తాలూకా మహాజనులెల్ల రీగ్రంథాలయము నభివృద్ధికి దీసికొనిరా దోడుపడుదురని శ్రీవారి ధర్మబుద్ధి నేను వేరుగా మనవిచేయవలసినయావశ్యకతలేదు. పరమేశ్వరానుగ్రహమున నీ భాండాగారము సుయానంతనిధితో, స్వంత భవనముతో ఆచంద్రతారార్కము వరలి యీ పరిసరగ్రామవాసులెల్లరి విజ్ఞానాభివృద్ధికిని దోడుపడి సోదరగ్రామముల కాదర్శప్రాయముగ నభివృద్ధిగాంచుగాకయని యభిలషించుచున్నాడను. దీర్ఘమని విసుగుకొనక యీ నా యుపన్యాసమును కడవరకు వినిన మీ యోపికనెంతయు ప్రశంసించుచు, యీసభా ప్రారంభమున నాకొసంగబడిన అభివందనపత్రికకు జవాబుగా నొకటిరెండు మాటలచెప్పి, అటుతరువాత దీనిని విరమింప మీయనుజ్ఞను వేడుచున్నాను.


ఈ భాండాగార పరిపాలక వర్గమువారికి నామీదగల యవ్యాజానురాగము నెంతయు నాకీవిగని శేషములకు నీకునకు చేవ కల్పించి త్యాగపత్రమున నన్నుగ్రహించి మాటలాడినను అందలి ప్రశంసకు నేనేమాత్రము నర్హుడను కానని మనవి చేయుచున్నాను. హిందూవర్గము నందలి యున్నత కులముల, సంఘ్య జాతుల చేరికతోను నభివృద్ధికి గొనివచ్చుట మూలమున యీభారత దేశమునందు నిజమైన స్వరాజ్యమును స్థాపించుట కవతరించిన సర్ త్యాగరాయశెట్టి గారి రాజకీయ భావములయెడ నాకు మొదటినుండియు పరమాభిమాన మేర్పడియున్న కారణమున శ్రీవారి బోధల ననుసరించి వారిచే నెలకొల్పబడిన బ్రాహ్మణేతరోద్యమ మింకను దేశమునందు బాగుగా వేరులు పాతుకొనుటకు నుడతాభక్తితో నాకు తోచినవిధమున పాటుబడుచున్నను యీనాయల్పసేవ కింతటి ప్రశంస యనావశ్యకమని మనవిచేయుచున్నాను. నిజముగా మీరు చెప్పినట్లు గావలసిన ఆంధ్రదేశ వాఙ్మయములకును బ్రాహ్మణేతర సంఘములకు సపకృతి జరుగుచుండుటయు నిజమైనట్లు వాదమున కొకింత నంగీకరించినను అందులకు స్తుతింపబడ దగినవారు సర్ త్యాగరాయశెట్టిగారే తప్ప నేనెంతమాత్రము నర్హుడను కానని విజ్ఞప్తిచేయుచున్నాను. తన జీవితమంతయు ప్రజాసేవక్రిందనే వినియోగించిన యీ యపరశాక్యసింహుని ధర్మసందేశము మీరుకూడ దేశమునందుగల మాలమాదిగలకును గొనిపోయి సాంఘిక సమత్వమును రాజకీయ స్వరాజ్యమును మనదేశమున కచిరకాలమున లభించునట్లు కృషిచేయునట్లు ప్రేరేపించుచు మీరు నాపట్ల కనపరచిన ఆదరమునకు మరియొకమారు మీకు నమస్కరించి యీప్రసంగమును ముగించుచున్నాను.

ఇతి శివమ్.

ధర్మపాలుడు (తృతీయభాగము)

గ్రంథకర్త శ్రీయుత వేదల సత్యనారాయణ శాస్త్రిగారు

ఇదియొక చరిత్రాత్మకమగు నవల ఆంధ్రప్రచారిణీ గ్రంథమాలవారిచే 61-వ గ్రంథముగా ప్రకటింపబడెను కృతజ్ఞతతో నందుకొంటిమి. ఇందు 228 పేజీలును 10 ప్రకరణములును కలవు ఈరెండవభాగముతో కథముగిసినది దీనివెల రు 1-8-0 ఇందు వీరరసప్రధానముగ క్షాత్రధర్మమే ముఖ్యవిషయము. గౌడేశ్వరుడగు ధర్మపాలదేవుడు కన్యాకుబ్జ యువరాజా కథను చెప్పుచు తరిమి రాజ్యమును మరల నిరనికి పశపరుచుటకు దాడివెడలినపుడు ఘూర్జరరాజు చేసిన యుక్తివలన బద్ధసంధుడువారు రి వివరకు ధర్మపాలుడ రోషించిన వాగ్దానము నతిక్రమించి ధనసహాయము చేయకపోవుటచే ధర్మపాల మహారాజు చాల కష్టములకు గురి గావలసివచ్చినది ఘూర్జరసేనలు గౌడసేనలను చిన్నంటెనవి. ఘూర్జరసేనలు గోకర్ణదుర్గమును ముట్టడింపనున్నవని తెలియవచ్చుటచే ధర్మపాలుడంటికేగ తను పెండ్లియాడదలచిన కళ్యాణీదేవి శత్రువుల బారి బడకుండ నామె నటనుండి గొనిపోవును దారిలో వారికి చాల కష్టములు తటస్థించుచు, కాని చివరకు రాష్ట్రకూటరాజు గౌడేశ్వరునకు తోడ్పడి ఘూర్జరులను పారదోలెను. పిమ్మట అతడు తన సోదరిని ధర్మపాలుడు వివాహము చేసుకొనవలెనని కోరుచు ధర్మపాలునికడ కొక దూతను పంపెను కళ్యాణీదేవి నతడు పరిణయమాడవలసి యుండుటచే రాష్ట్రకూట కన్యను పెండ్లియాడుట కతడంగీకరింపలేదు అందువలన రాష్ట్రకూటులు గౌడదేశముపై దాడివెడలిరి ఈలోపుననే ధర్మపాలుడు విధ్యుక్తముగా కళ్యాణీదేవిని వివాహము చేసికొనెను గాని తనవలననే మరల నొక దారుణసమరము జరుగనున్నదని తెలియుటచే కళ్యాణీదేవి సంతాపతప్తయై తను వ్యాధినొందినదో ధర్మపాలుడు రాష్ట్రకూట కన్యను పెండ్లి చేసికొనుమనియును అందువలన దేశమున శాంతి నెలకొనుననియును భావించెను ఇంతలో రాష్ట్రకూట గౌడసేనలకు సమరము తటస్థించుటచే ధర్మపాలుడు రణముఖమున కేగెను. తదాదిగా కళ్యాణీదేవి మానసికవ్యాధిచే మరణోన్ముఖ యయ్యెను చివరకు భీమ్మదేవుడను వృద్ధుని అసమానప్రతాపమున రాష్ట్రకూటులు పరాజితులైరి. భీమ్మసర్వసుడగు భీమ్మదేవుడు తన ప్రభుని కొరకాత్మసమర్పణ మొనరించి వీరస్వర్గమొందెను. మహారాజు దుఃఖాకులుడై యుండి కంత్యక్రియల నొనరింపనున్న సమయమున సంధినికోరి రాష్ట్రకూటరాజు అటకి వచ్చెను అంతలో కళ్యాణీదేవి ప్రాణాపాయస్థితిలో నున్నదను వార్తరాగా మహారాజును రాష్ట్రకూటప్రభుడగు గోవిందరాజును రాజధాని కేగిరి మీరు మరల పెండ్లి చేసుకొనుడని కల్యాణీదేవి కడమాటగా భర్తతో తెలిపెను. పిమ్మట ఆమె భర్తను బంధువులను ప్రజలను దుఃఖసంతప్తుల నొనరించి నిర్యాణమొందెను ఈ రెండవ భాగమున మూడవఖండము మొదలు ఐదవఖండము వరకును మూడుఖండములు కలవు. 29 ప్రకరణములు కలవు



శ్రీకృష్ణవిజయమను చిత్రపటము

ఎం. ఎస్. శర్మ అండు సన్సు 8 నీలి వీరాస్వామి సెట్టి వీధి, ట్రిప్లికేను, మదరాసు

ఇందు గోకులమున యశోదాదేవి శయన మందిరము చిత్రింపబడినది యశోదాదేవి గాఢనిద్రలో మునిగియున్నది ఆగదిలో గోడల వింధ్యాలక్ష్మి విగ్రహము లలంకరింపబడెను వాసుదేవుడు శ్రీకృష్ణుని యశోదప్రక్కలో పరుండబెట్టి బాలరూపిణియగు యోగమాయాదేవిని గొనిపోవుచుండెను శ్రీకృష్ణు వదనము దివ్యతేజోభరితముగా నుండెను, ఆశిశువదంమని విడిచిపోవుటకు సాహసింపజాలక వసుదేవుడు ప్రేమతో తిలకించుచుండెను సైజు 14 + 20 ఈచిత్రమును శ్రీకృష్ణపక్షమను చిత్రములు కలసి వెల రు 5-0-0 లు

శ్రీకృష్ణపక్షమను చిత్రపటము

ఎం. ఎస్. శర్మ అండు సన్సు 8, నీలి వీరాస్వామి సెట్టి వీధి-ట్రిప్లికేను-మదరాసు

నిశాసమయమున వసుదేవుడు. చెరసాలలో నావిర్భవించిన శ్రీకృష్ణునితో తన్నా విడుకొని ఆతొట్టెను తలపై నిడుకొని మధుర నగరమునుండి గోకులమునకు పోవుటకు దారిలో యమునానదిని దాటుట యిందు చిత్రింపబడెను గోకులలక్ష్మి శ్రీకృష్ణ నాహ్వానించుచున్నదా యనునట్లు గోకులద్వారములు ప్రకాశించుచుండెను గగనము మేఘావృతమై యున్నది తుపానవర్షము కురియుచున్నవి. సైజు 14 x 20 ఈ చిత్రమును శ్రీకృష్ణవిజయమును కలసి వెల 5 రూపాయలు

రోమహారి

డబ్బీ 1 కి రు. 0-8-0 వి. పి తో 0-13 0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన రోమములు రెండునిమిషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

అమృతాంజనం డిపో 7, తంబుచెట్టివీధి, మదరాసు

పశ్చిమ కృష్ణాజిల్లావాసులకు విజ్ఞప్తి

ప్రతిజాతికిని స్వతంత్రము ననుభవించుట జీవనదుద్దేశ్యమగు జన్మహక్కు అట్టి జన్మహక్కును గోల్పోయి లోకములోని జాతులలో కెల్ల నధోగతి నుండున్న భారతజాతి ఘనతల స్వతంత్రమును పొంది లోకములో తలయెత్తుకొనుటకు ప్రయత్నించుచున్నది భారతీయ స్వాతంత్ర్యోద్యమమును కాంగ్రెసు మహోన్నత పరిమైన పద్ధతులమీద నడుపుచున్నది పురుషోత్తముడగు గాంధీజీ నునకు సర్వసేనాధిపతియై యున్నాడు. మనకు దాస్యము కావలెనా? స్వతంత్రము కావలెనా? సందేహములకు తప్పులకు తావులేదు. దేశస్వాతంత్ర్యమే కావలెనన్నచో తక్షణము కాంగ్రెసు యొక్క ఆజ్ఞను శిరసావహించి పని చేయుడు. ఈ నెల 26 వ తేదీన రానున్న పూర్ణస్వరాజ్య దినమును జరిపి జాతీయ పతాకమును నిలకొలుపుడు గాంధి మహాత్ముని కాంగ్రెసు అధ్యక్షుని ఇతర నాయకులకు జైళ్లలో పడవేయవలెనను కేకలు వినబడుచున్నవి. 26 వ తేదీన పూర్ణస్వరాజ్యోత్సవమును ప్రతియూరిలోను జరిపి కాంగ్రెసు సంస్థలను స్థాపించి విరివిగా కాంగ్రెసు సభ్యులుగాచేరి కాంగ్రెసు తీర్మానముల ననుసరించి వర్తించుటకు నిశ్చయించుకొనుటయే ఆకేకలకు మనము ఇవ్వవలసిన జవాబు

బెజవాడ 19-1-30 }   అయ్యదేవర కాళేశ్వరరావు, పశ్చిమకృష్ణా కాంగ్రెసుసంఘ అధ్యక్షుడు.

వృత్తాంతలేఖలు

బెజవాడ పట్టణ కాంగ్రెసుసంఘము

బెజవాడ, జనవరి 20 — నిన్న సాయంత్రం ఈపట్టణ కాంగ్రెసు సంఘ సభ శ్రీయుత డాక్టరు ముల్లి కార్జునరావుగారి అధ్యక్షతక్రింద జరిగినది. 26 వ తేదీని స్వాతంత్ర్య దినము మహోత్సవమును జయప్రదముగ జరుపుటకును, ఆ మహోత్సవమునాడు సభాధిపత్యమును వహింప శ్రీయుత టి. ప్రకాశం పంతులుగారిని కోరుటకును తీర్మానింపబడెను. మరియు శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు బళ్లారి కారాగారమునుండి విడుదలయినతోడనే వారి నిమిత్తము అత్యంత ఘనమైన స్వాగత మొసంగుటకును తీర్మానింపబడినది.

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు

(ప్రత్యేకవిలేఖరి)

పండిత ఉమామహేశ్వరశాస్త్రిగారు

జనవరి 15 — వీరు ఇప్పటికి మూడుదినములుగా నెల్లూరు పర్మనెంటు ఫండాఫీసుహాలులో మహోపన్యాసముల నొసంగుచున్నారు. వీరి వాగ్ధోరణి అప్రతిమానము. వీరికిగల మత గ్రంథపరిచయమును ఎక్కువగా కొనియాడదగియున్నది. వీరు ఈవరకు 1920 అంత్యమునను, 1921 ప్రారంభమునను నెల్లూరికి వచ్చియుండి కొన్ని యుపన్యాసము లిచ్చి, అందుపై విద్యార్థులను, ఇతరులను ఒకేదినమున పందలుగాచేసి, తాము పెట్టియుండిన మందుగొట్లు (అనగా క్రాఫ్ అను పాశ్చాత్య నాగరకతాకేశఖండనవిధానము) తీయించి నీటిలో స్నానము గావించియుండి, ఇప్పటివరకు వారిలో అనేకులు ముందుగట్లు వారే అయియున్నారనుట చింతనీయము. వివరింపను చేయకయుండినను, ఆచరణమును చేయుటయందు దివ్యులై యుండరు. ఇప్పటి వీరి యుపన్యాసములును, జనాకర్షణమును విశేషించి చేయుచున్నవి. నెల్లూరు పర్మనెంటు ఫండాఫీసు హాలులో జరుగుచున్నవి వినవచ్చువారికి చోటు చాలకపోవుచున్నది.

ఇప్పటికైన ఉపన్యాసములలో, పాశ్చాత్య నాగరకత వలన కలిగిన కేర్పడిన అధోగతిని ఖండించుటయు, క్రైస్తవ మిషనరీల పద్ధతిని హిందూ మిషనరీలు కేర్పరచి హిందూ మత సంరక్షణము గావించికొనుట మొదలగు ఆవశ్యకతలను సూచించుటయు, చిన్న గ్రంథ సంచయమును చేకూర్చి, చినబిడ్డలకును, దమ్మిడికిని విస్తారముగా పంచిపెట్టునట్టి యుద్యమము చేకూరకున్న మతమునకు అధోగతి కలుగుననుటయు, విద్యాసంస్థలయందు నీతి విషయమును గ్రహించి బోధనము కలిగించుకొనక ఉపేక్షించుట చింతనీయమగు విషయమనుటయు, వీర్చెప్పినది.

ఈ ప్రయత్నమున, ప్రస్తుత పాశ్చాత్య నాగరకతా ధ్వతములను మనవారు గ్రహించుచ వచ్చియు యున్న దశాలము నుండి ఆదర్శంబు ఎరిగియే యుండిరనుటను వివరించుచు, ఏరోప్లేన్ ఎలెక్ట్రిక్ దీపములు, శస్త్రచికిత్స ఇత్యాదులను గురించి హిందూమత గ్రంథ సంచయము నుండి లిఖితములను సరించి చెప్పిరి. శృంగారనైషధమునందు దమయంతితో లీలాయుక్తుయమున చేరియున్నరతిని, తన్ను సమీపించు కాంతారమున కేగి విమానముపై నిలుచుండి నట్లు దీపదమయంతిని చేరదీయుటకై అప్పటి దీపసంచయమును ఒకమారుగా వెలుగునట్లును, ఒకమారు ఆరునట్లును, ఏదియో రెమొకె కెనప్పటి చేసినటు వివరింపబడియుండు పద్యములను చెప్పి, శ్రోతల కానందము కలిగించిరి.

వేదపాఠమును గురించి, అపాత్రమునందుండు విశేషము పాఠము చేయుటయందు గల కష్టములను విశేషించి చెప్పి, స్వరమే అర్థమును చేర్చునని, అదియే అర్థమును మార్చునని, స్వరము తప్పి చదువుట వలన ఒక్కొకమారు యజమానునుద్దేశించు కార్యమునకు భంగకరముగా, తనకే ప్రమాదంబును కలుగుటయు ఏర్పడుననియు; వేదము జోలికి పోవుటలో మిక్కిలి జాగరూకులై యుండవలయుననియు, అందువలనే అద్రిబ్రాహ్మణులకు మాత్రము సాధ్యమనియు, ఇంతసంపన్నులకు అందు నలుని కష్టనష్టముల భరించుట కాదనియు చెప్పిరి. తెలుగు తెలిసినవారికి సులభముగా స్వరము అర్థమును మార్చునటను గురించి, 'దేవునితోడుట అబద్ధము చెప్పను' అనుమాటలు చెప్పి, అదే మాటలను కపటప్రశ్నార్థకమైన రాగముతో అనగా, 'అబద్ధము చెప్పనా?' అనినచో ఎట్లు అర్థము మారుచున్నదో దానిని సూచించిరి. ఇట్టి వ్రాతలో స్వరముమార్పునే ఆధారపడి యుండుననే విశేషించి వేదములలో నున్నదనియు తెలియక చదివిన ప్రమాదములకు అవకాశముండదనియు చెప్పిరి.

తొలుదొలుత ఉపన్యాసము అయ్యంగారు ఎక్కడివారు అనుటను గురించి చెప్పుటలో లోకమాన్య తిలక్ గారి 'ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ వేదాస్' అను మహాగ్రంథమున, వారుపొరబడి చెప్పియుండు ప్రకారము ఆ ప్రాంత్యములో ఆర్యు లుండియుండుట కెటువ్వించియుండరనియు, అప్పటను కొద్దికాలముండి యుండురనుటకై వ్రాయబడినదేగాని వారు తొలుదొల్త అచ్చటనుండినవారనుట చెల్లదనియు ఇందుకుగా చెప్పు సమాధానములలో, ప్రాతఃకాలము అనగా, ఉషఃకాలమున స్నానము చేయువారు అట్టి శీతప్రదేశమున ఉండగలుగరనియు బోధింపబడినదియు, ఉపన్యాసకులు నుడివిరి. కాని, ఈభాగము, శ్రోతలకు నచ్చలేదు.

ఇక శివకేశవభేదము లేదనుటయందు వారు చెప్పినవిషయములు క్రొత్తవికావు. జగద్గురుయొక్క మిథ్యాత్వమును సాధించుటకు చెప్పిన, తాదుపామగా కలుగుట మొదలగునవి, వినియుండు విషయములే. ఇవి ప్రబలకారణములుగా చాల లేవని శ్రోతల అభిప్రాయము.

అంటరానివారినిగూర్చి చెప్పకపోవుటయొక్క కొరత కలదు. ఆ యొక్కటి, ఉపన్యాసకుల, మహాత్మ గాంధిగారియందలి గొప్ప అభిప్రాయమును, స్వరాజ్య సంపాదనావశ్యకతను చెప్పుటయు త్యాగము వలయుననుటయు, మిక్కిలి శ్లాఘింపదగినవి.

బెజవాడ

దక్షిణ ఇండియా ఛాంపియన్‌షిప్ టూర్నమెంట్సు

బెజవాడ

ఏ సంవత్సరములక్రిందట 1928 సంవత్సరమున ప్రారంభింపబడిన యీ పందెములు యీ సంవత్సరముకూడ జయప్రదముగ జరుపబడినవి. 10 వ తేదీని ప్రారంభింపబడి యీ నెల 18 వ తేదీతో యీ పందెములు పూర్తిచేయబడినవి. 18 వ తేదీతో టెన్నిసు సింగిల్సు ఫుట్‌బాల్ పందెములు తప్ప మిగిలినవన్నియు సంపూర్తి యగుటచే 18 వ తేదీ సాయంత్రము జిల్లా కలెక్టరు హెచ్. ఆర్. యం. జెల్లి గారి అధ్యక్షతక్రింద సభ జరిపి గెలిచినవారికి బహుమతులొసంగబడెను. బహుమతులనన్నియు, జెల్లి సతిగారు పంచిపెట్టిరి.

ఈ క్రింద నుదహరింపబడిన పెద్దమనుష్యులు బహుమతులకయిన ద్రవ్యము నొసంగిరి.

1 గూడూరు లక్ష్మీనారాయణ, 2. టి. ఎల్. ఆర్. చంద్రన్, 3 మైలవరం జమీందారు, 4 తెల్లప్రోలు జమీందారు, 5 డాక్టరు శివసుబ్రహ్మణ్యం, 6. యం జెల్లి 7, మిర్జాపురం జమీందారు గారలు, 8 శ్రీ కృష్ణా ఫౌన్టెయినుపెన్‌వారు. ఏ ఆటలయందు ఎవరు గెల్చి బహుమతుల పొందినదియు దిగువ నుదహరించుచున్నాము.

స్త్రీల టెన్నిసు సింగిల్సు—మిస్ ఫెన్నీ.

మిక్సెడ్ డబుల్సు—చార్ల్సు పతి సగైరా

పురుషుల టెన్నిసు సింగిల్సు—బ్రహ్మానందరావు (18 వ తేదీని ఆటగెల్చినారు)

టెన్నిసు డబుల్సు—రామలింగస్వామి సోదరులు.

బాడ్మింటన్—ఎస్సెటిక్ యూనియన్ బెజవాడ

ఫుట్‌బాల్—ఆర్ట్సుకాలేజి రాజమండ్రి (18వ తేదీనితో ఆటగెల్చినారు)

బిలియార్డ్సు—పి. వి. శాస్త్రి

పింగ్‌పాంగ్—వి. పట్నాయకు.

చివరవరకు ఆడి ఓడిపోయిన వారలకు కూడ బహుమతులొసంగబడినవి.

అనాథ శిశుశరణాలయము, నెల్లూరు

1 మహారాజశ్రీ కంఠు సుబ్రహ్మణ్యంశెట్టిగారు వారింట్లో జరుగబడిన వివాహమహోత్సవ సమయమందు శరణాలయంలో వుండు యావన్మంది బాలుర బాలికలకు తే 31-12-29 దిన అన్నమిడి సంతృప్తి చేసినారు.

2 సదరు శరణాలయములో వుండు Matron మిసెస్ జో సఫమ్మగారు జనవరిపండుగకు యావన్మంది బాలుర బాలికలకు తే 25-12-29 దిన ఆమె ఖర్చుమీదనే అన్నమిడి సంతృప్తి చేసినది.

3 మహారాజశ్రీ యల్. మంగపతినాయుడుగారు బి. ఏ. బి. ఎల్. వకీలు సదరు శరణాలయ కమిటీమెంబరు వీరు తే 1-1-30 దిన 4 గురు అనాథలకు (frocks) వుడుపులు వుచితముగా నొసంగినారు.

4. నెల్లూరు వాల్లి ఆసుపత్రి కాంపౌండరమ్మగారు తే 3-1-30 దిన పిల్లకాయలకు ఫలహారములు చేసి పెట్టుటకుగాను వుచితముగా ఒకరూపాయ ఒసంగినారు.

5 ఈ శరణాలయమునకు సంబంధించిన కుమారి 6 సంవత్సరముల వయస్సుగల బిడి అనే బాలిక జబ్బుగానుండినందున తే 20-10-29 ది నుంచి వాల్లి ఆసుపత్రి డాక్టరమ్మగారున్ను తే 11-11-29 ది నుండి అమెరికన్ ఆసుపత్రి డాక్టరమ్మగారున్ను, ఆసుపత్రిలోనే వుంచుకొని అనేకవిధములైన శుశ్రూషలు చేయుచూ ఔషధములిచ్చినను నెమ్మది కానందున నిమోనియావల్ల తే 13-12-29 దిన పరమపదము చెందినది—యీ బిడ్డనుగురించి డాక్టరమ్మగార్లున్ను - నేను Matron గారున్ను యెంతశ్రద్ధవహించి కష్టపడినను మా అందరికష్టము నెరవేరనందుకు చాలా చింతించుచున్నాము.

మహాశయులారా! యీశరణాలయమును గురించి తగు శ్రద్ధవహించి కార్యకరముగా జరుగుటకు సహాయముచేసి ఇహపర సుఖములు పొందవలసినదిగా కోరుచున్నాను

టి. సి. దండాయుధం పిళ్ల,

మదరాసు కేంద్ర సహకారబ్యాంకు కార్యనిర్వాహక సభ

18-1-30 తేదీ మధ్యాహ్నము 3-30 గంటలకు మదరాసు కోఆపరేటివు అర్బను బ్యాంకు కార్యనిర్వాహక సభ దివాన్ బహదూర్ శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారి అధిపత్యమున సమావేశమైనది

హాజరైన సభ్యులు:—1. వేమవరపు రామదాసు పంతులు, 2 పట్టాభిసీతారామయ్య, 3 ఆదినారాయణశెట్టి, 4 వి. సత్యనారాయణ, 5 అయ్యాశాస్త్రి అయ్యంగారు, 6. కృష్ణమాచార్, 7 టి. శ్రీనివాసరావుగార్లు.

బ్యాంకునకు యిదివరలో అధ్యక్షులుగ యుండిన శ్రీ తే డా. స్వామినాథంగారి అకాలమరణమునకు వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచు వారి ఛాయాపటము బ్యాంకులో తెరచుటకు తీర్మానించిరి.

2 బ్యాంకులో గ్రామసంఘముల బాండులు కొనుటలు సెక్యూరిటీగా సెంట్రలు బ్యాంకువారి వద్దనుంచి తీయునప్పుడు, రిజర్వుకు యైనవాటినే మంజూరు చేయవలెనుగాని, రిజర్వుకు కానివాటిని మంజూరు చేయకూడదనుటకు తీర్మానింపబడినది

3 ఇంపీరియలు బ్యాంకువారు రాష్ట్రములోని సెంట్రలు బ్యాంకులకు తగ్గించినట్టి ఓవర్‌డ్రాఫ్టును మదరాసు అర్బను బ్యాంకువారు భర్తీ చేయుటకు ఆమోదించుచు, వివిధ సెంట్రలు బ్యాంకులవారిని ఇంపీరియలు బ్యాంకులో అదనముగా గవర్నమెంటు నోట్లను యుంచుటనిమిత్తము చేయవద్దని తెలియజేయుచు యింపీరియలు బ్యాంకువారి చర్యను ప్రతిఘటించవలసినదిగా కోరిరి. తిరుమనాపల్లి బ్యాంకువారు బ్యాంకర్సు కాన్ఫరెన్సు తీర్మానమునకు వ్యతిరేకముగా గవర్నమెంటు నోట్లుకొని యింపీరియలు బ్యాంకులో తాకట్టుయుంచుట, న్యాయము కాదనియు, యితర బ్యాంకుల విరోధమునకు భంగమనియు, మదరాసులో వారి ఓవర్‌డ్రాఫ్టు తిరిగి యీయకుండుటకును వారుకూడ అందరితో పాటు కలసి నిరోధించవలసినదనియు సలహాయిచ్చిరి.

(4) మదరాసు జిల్లా సహకార సభకు నూరు రూపాయల విరాళ మొసగిరి.

(5) బ్యాంకింగు ఎంక్వైరీ కమిటీవద్ద బ్యాంకు తరపున సాక్ష్యమొసగుటకు కృష్ణమాచార్ గారిని నియోగించిరి

సెంట్రలు బ్యాంకింగు ఎంక్వైరీ కమిటీవారి ప్రశ్నలకు జవాబువ్రాయుటకు సభ మరునాడుకూడ సమావేశమగుటకు నిశ్చయింపబడినది.

గుడివాడ
(స్వకీయవిలేఖరి)

పంచములు - దేవాలయ ప్రవేశము

సభలో అల్లరి

గత మంగళవారము సాయంకాలము 6 గంటలకు గాంధి చౌకులో, పై విషయమును గూర్చి ఉపన్యాసములు జరుగునని యు, తత్సభకు మిస్టర్ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహించెదరనియు, ప్రకటింపబడెను. ఈ ప్రకటన ప్రజలలో నపూర్వ సంచలనము గలిగించుటచే, పండితోత్తములు, నిర్దిష్టసమయమునకు పూర్వమె సభాస్థలమున జేరిరి. పైనింత పెద్దదిగ నోయున, పంచములు మస్తకరక్తము వగర సంకీర్తన మిచ్చున్నము, దేవాలయముల అపురూప నిలుపుదల [illegible] ధర్మశాస్త్రములను గాపాడుటచే వాటివిధిలో తప్పక దేవాలయ ప్రవేశము నిర్ణయింపబడు ననియు, వెంటనే దేవాలయములందు ప్రవేశించెదరనియు కొందరూహించిరి. సభ జరుగుటకు పూర్వమే అల్లరి జరుగు సూచనలు గోచరించి, క్రమక్రమముగ అల్లరి హెచ్చెను. ఈ సందడిలో రెండు లాంతర్లు పగిలి పోయెను. పరది ఉన్న బాపలు తీసివేయబడెను. అయ్యదేవరగారు కారణాంతరములచే సభకు రాలేక పోయిరి. శ్రీయుత గూడూరి రామచంద్రుడుగారు మాత్రము ప్రశాంతచిత్తముతో సభను జరుప కృతనిశ్చయులై యుండిరి. సభ్యులలో కొందరు అధ్యక్షునిగా నెన్నుకొనుటకు ప్రయత్నించుచుండుటచే పోలీసు సహాయము కోరవలసిన దయ్యెను. పోలీసువారు వచ్చి శాంతిభద్రతలు కల్పించిరి. అంత రామచంద్రుడుగారు సభను ప్రారంభించుచు గుడివాడ వారలు పరమశాంతస్వభావులని తమకు నమ్మకముండుటచేతనే ప్రారంభించినను పోలీసు సహాయము నపేక్షింపవలసి వచ్చెనని, [illegible] ప్రవర్తనము అందులకు బలవత్తరమైనదనియు, యింతలో [illegible] సమాధానము చెప్పుకొనిన పెద్దలు సమ్మతించి శాంతముగ నుండుటకు సమ్మతించిరి. [illegible]

[illegible] పంచములకు గల [illegible] కలుగునట్లు [illegible] పంచము లు విద్యాధికులు కనుక [illegible] ఎక్కువ [illegible] నిరూపించిరి. తరువాత శ్రీయుత రామచంద్రుడుగారు సభ్యుల ప్రశ్నలకు ప్రత్యుత్తరముల నొసంగుచు, వికారణములచే పంచములు బహిష్కరింపబడిరో, వికారణములచే పంచములు అస్పృశ్యులని నిర్ణయింపబడిరో, ఆ కారణములను గల్పించిన వారు అగ్రవర్ణములవారే యనియు, సాంఘిక దురాచారములు [illegible] సమానముగ ఆచరించవలె ననియు, [illegible] వారు దేవాలయములందు [illegible] తెలియజేసిరి. [illegible] పంచముల ఆరోగ్య, పారిశుద్ధ్య, ఆర్థిక, జ్ఞానాభివృద్ధులకు ఎట్టి కృషియు చేయక [illegible] వారు అస్పృశ్యులనియు, హిందూసంఘమున [illegible] మెట్లు కలుగునని పంచమోద్ధరణము [illegible]. పంచములు హిందూ సంఘములోని వారలనియు, వారికి ప్రత్యేక దేవాలయములు నిర్మించవలెనని చెప్పుచు [illegible] ఆ ప్రత్యేక దేవాలయములు [illegible] తమ ప్రసంగము ముగించిరి. మరల సభలో అల్లరి ప్రారంభమగుటచే సభ ముగింపబడెను.

తిరువాన్కూరు రాజ్య సహకార సెంట్రలు
బ్యాంకు పాలకవర్గసభ

13-వ తేదీ 11 గంటలకు తిరువాన్కూరు సెంట్రలు బ్యాంకు పాలకవర్గసమావేశము జరిగెను. బ్యాంకు వ్యక్తి భాగస్వాములు, సంఘ ప్రతినిధులు సభకు హాజరైరి. తిరువాన్కూరు సంస్థానములో భూమి తనఖా బ్యాంకు ఏర్పాటు చేయుట విషయమై యీ బ్యాంకు సభ్యులు సుదరాజు సహకార నాయకులతో సంప్రతించుటకు యీ సభ ఏర్పాటు చేయబడినది. మ-రా-రా-శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు, దివాన్ బహద్దూరు ఆర్. రామచంద్ర రావుగారు, [illegible] రామానందగారు, కోఆపరేటివ్ రిజిస్ట్రారుగారు ప్రొఫెసర్ యజ్ఞనారాయణ అయ్యరుగారు ల్యాండుమార్గేజి బ్యాంకు ఎటుల స్థాపించిన సంస్థాన ప్రజలు అందుబాటులో యుండగలదో సభలో బాగుగా ప్రసంగించిరి. ఈ క్రిందినిర్ధారణలు డైరక్టరులు ఆమోదించిరి. తిరువాన్కూరు సంస్థానప్రదేశముల ఎక్కువ విస్తీర్ణమైన ప్రదేశము కాదు గాన, ప్రస్తుతము సంస్థానములోని సహకారుల కన్నింటికిని కేంద్రబ్యాంకుగా పనిచేయుచున్న, తిరువాన్కూరు సహకార బ్యాంకుతో ప్రత్యేక ల్యాండు మార్గేజి శాఖ నేర్పాటు చేసి 25 సంవత్సరములు దీర్ఘ వాయిదా అప్పులు మంజూరుచేయుటకు అంగీకరింపబడినది. ప్రత్యేక ల్యాండు మార్గేజి బ్యాంకు [illegible] అవసరమని నిర్ణయింపబడినది. (3) ప్రస్తుతము త్రివేండ్రము పట్టణములో వ్యక్తి సభ్యులకూడ బ్యాంకువారు వేరుగా అప్పు లిచ్చుచున్నారు. గావున, యీ పద్ధతి వెంటనే ఆపుటలో తీసివేసి, త్రివేండ్రముపట్టణ బ్యాంకులే పనిచేసి, సెంట్రలు బ్యాంకు [illegible] వ్యక్తిసభ్యులకు అప్పు మంజూరు చేయకుండుటకు అంగీకరింపబడినది. (4) భూమి తనఖా బ్యాంకులు స్వల్పకాలిక ప్రదేశములలో స్థాపించిన అనుభవములు వ్యవహారజ్ఞానము కలవారు బ్యాంకు నిర్వహించుటకు లభించుట కష్టసాధ్యమగుటవలన ప్రస్తుతము [illegible] బ్యాంకు స్థాపన ఆవశ్యకము లేకుండగ, ప్రస్తుతము తాలూకా పైకి సహకారసంఘములు పనిచేయుచున్న తాలూకా సెంట్రలు బ్యాంకులే [illegible] ల్యాండు మార్గేజి వ్యాపారము నిర్వహించుచున్న, ఆ బ్యాంకులో నే త్రివేండ్రం బ్యాంకులు వలె దీర్ఘవాయిదా అప్పులకొరకు ప్రత్యేకముగ నేర్పాటుచేసి కేంద్రబ్యాంకు వ్యవహారములను అవలంబించుగా తీర్మానించిరి. (4) భూమి తనఖా బ్యాంకులో అప్పులివ్వదగిన [illegible] సహకారసంఘముల కే చెందవలెను. అనవసరమైన [illegible] తెం కోరు ధనము మీద 20 లక్షలు అప్పు మంజూరు చేయుటకు ప్రభుత్వము 8 రూపాయలు వడ్డీ యిచ్చుటకు అంగీకరింపబడినది. గౌరవనీయ తిరువాన్కూరు దివానుగారు కమిటీవారు చర్చించుటకు రిపోర్టు చేయుటకు తీర్మానించిరి. సభానంతరము బ్యాంకు అధ్యక్షులు, సభయందు పాల్గొని తోడ్పడిన మహనీయుల సహాయమునకు వందనము లర్పించి బ్యాంకు పరిపాలనమును చూపించిరి. సంస్థానములో ల్యాండుమార్గేజిబ్యాంకు వ్యాపారమునకు వృద్ధి పొందుటకు మంచి అవకాశములు గలవు.

(స్వకీయవిలేఖరి)

మహర్షిదేవేంద్రనాథ ఠాకూర్‌గారి స్వీయచరిత్రము

(గ్రంథకర్త — మొక్కపాటి రామమూర్తి గారు)

ప్రతివ్యక్తియు ముఖ్యముగా చదువ దగినది 214 పేజీలు ధర రు 2 8
వందుక్యాలికోబైండు నకరు పైని కాగితములు పోస్టు ఖర్చులు ప్రత్యేకము.
పోస్టు ఖర్చులు ప్రత్యేకము ఆంధ్రపత్రికాకార్యాలయము, 7, తంబుచెట్టివీధి, మద్రాసు.



ఆంధ్రపత్రిక - భారతి

నిజాంరాష్ట్రమునందలి ఆంధ్రజిల్లాలలో నుండువారికి వీ. పీ లు పంపుట సొమ్ము వసూలు చేయుట మొదలగు సౌకర్యములు లేనందున దక్షిణ హైదరాబాదు 566 రెసిడెన్సి బజారులో నుండు నామపల్లి గౌరీశంకరవర్మ అండ్ కో., ఆంధ్రబుక్‌డిపో వారిని మా ఏజంట్లుగా నేర్పరిచినాము. అంగ్రేజీ పోస్టు సౌకర్యములు లేనివారు మా ఏజెంట్లకు వ్రాసి పత్రికలు వగైరాలు తెప్పించుకొనవచ్చును.

చందాలవివరము

ఆంధ్రదినపత్రిక సంవత్సరచందా	(ఉస్మానియా)	28-8-0	కల్దారు	24-0-0
,, ఆరుమాసములకు	,,	11-4-0	,,	12-0-0
,, మూడుమాసములకు	,,	7-7-0	,,	6 4-0
,, మాసమునకు	,,	2-9-0	,,	2-2-0
ఆంధ్రవారపత్రిక సంవత్సరచందా	ఉస్మానియా	4 12-0	,,	4-0-0

క్రొత్తసంవత్సరాదిసంచికలు

దినపత్రిక చందాదారులకు	1-0-0	చందాదారులు కానివారికి	2-0-0
వారపత్రిక ,,	1-4-0	పాతసంచికలు సంచిక 1 కి	1-0-0

సంచికల నంపుటకు తపాలఖర్చులు ప్రత్యేకము

భారతి (సచిత్రమాసపత్రిక)

రంగుల చిత్రపటములు, విద్వాంసులచే వ్రాయబడిన గద్య, పద్య, చారిత్రక, గాన, చిత్రకళాది విషయములను చర్చించు వ్యాసములు, కథలు కలిగి అతిసుందరముగ ప్రకటిత మగుచున్నది.

సంవత్సరచందా	ఉస్మానియా	7-2 0	కల్దారు	6-0-0
అర్ధసంవత్సరచందా	,,	3-9-0	,,	3-0-0
విడిప్రతిక	,,	0-12-0	,,	0-10-0

భారతి వెనుకటి నాలుగు సంపుటములు (1924 సం మొదలు 1927 సం. వరకు) క్యాలికో బైండు విక్రయమునకు సిద్ధముగ నున్నవి ఒక్కొక్క సంపుటము (రెండుభాగములు) వెల రు. 9-(రూ). వి. పి. చార్జీలు వగైరాలు ప్రత్యేకము.

మేనేజరు, "ఆంధ్రపత్రికాకార్యాలయము" 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

నిజాంరాష్ట్రప్రతినిధి—నామపల్లి గౌరీశంకరవర్మ అండ్ కో., 566, రెసిడెన్సిబజారు, హైదరాబాదు, దక్కన్.

ఆంధ్రపత్రికాకార్యాలయమున దొరకు గ్రంథములు

—

[illegible] శాస్త్రిగారు అయిదాశ్వాసముల రసవత్ప్రబంధము అద్భుతకల్పములతో నిండియున్నది 1 0-0

గురులోభామృతము (వేదసారగ్రంథము)—శ్రీమతి కట్టమంచి తిరుమలమ్మగారు భక్తిరసపరిపూరితములగు పాటలు 0 4

తిలక మహాశయుని, సంపూర్ణము జీవితము ౧౨—మానికొండ సత్యనారాయణశాస్త్రిగారు డిమ్మి 480 పుటలు. 3-4 0

తత్వమువందరికా (ప్రథమభాగము)—సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు 1 0-0

సంగీత కీర్తనలు [illegible] 0 8-0

మహర్షి దేవేంద్రనాథ ఠాకూరుగారి స్వీయచరిత్రము—మొక్కపాటి రామమూర్తి గారు ప్రతివ్యక్తియు ముఖ్యముగ చదువదగినది పైనశ్యాటు కాగితము పుటలు 214 క్యాలికోబైండు (కొన్ని ప్రతులు మాత్రమే కలవు) 2 8-0

[illegible] చింతామణి (పద్యము) —పారనంది రామశాస్త్రిగారు 0-12 0

పోస్టుఖర్చులు ప్రత్యేకము.

రాష్ట్రభాషాహిందీప్రథమ పుస్తకము— రామానంద శర్మగారు 0 8-

శ్రీరామవిజయము (నాటకము)—కే వెంకటరమణరావుగారు. 0-8 0

శారదాంబ, (స్త్రీ ధర్మబోధిని) నాటకము—టి శ్రీనివాసరాఘవాచార్యులుగారు. 0 4 0

శబ్దకౌముది (నిఘంటువు)—శిరోభూషణము, వేంకటరంగాచార్యులుగారు బాలుర ఉపయోగకరము చేయబడినది 1-4 0

ఆంధ్రోద్యమము— మొదటి అయిదు ఆంధ్రమహాజనసభల అధ్యక్షుల ఉపన్యాసములు, తీర్మానములు చిత్రములు గలవు. 1 8 0

ఆత్మనిష్ఠాసంపుటము—పారనంది [illegible] స్వామిగారు [illegible] విడిచినతరువాత ఆత్మస్థితినిగూర్చి చెప్పినది 0 8 0

సత్యాసత్యవివరణము— మల్లంపల్లి మల్లికార్జున

ఆంధ్రపత్రికాకార్యాలయము,
7 తంబుచెట్టి వీధి, మద్రాసు

శ్రీమదాంధ్రలింగపురాణము

లింగపురాణమున కాంధ్రీకరణము విద్వాన్, ములుగు చంద్రమౌళిశాస్త్రిచే వ్రాయబడినది

పద్యములు వ్యాఖ్యలు కథాంశములు [illegible] సాధనోపాసనలు రసమయము సహృదయరంజకములు. అభిప్రాయములు వ్యాసనవీనశైలి సులభము. గ్రంథము పండితపామరమనోహరము. పండితులు సదభిప్రాయము నిచ్చియున్నారు

మంచికాగితములు 288 పుటలు [illegible] కలవు పూర్వభాగము రు 1-4 0

వ్యాపారస్థులకు మంచికమీషన్ ఇవ్వబడును.

ములుగు చంద్రమౌళిశాస్త్రి,
తెనాలి, [illegible] గ్రంథాలయము.

ఆంధ్రదినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పరదేశీయులకు			చెన్నపట్నమువారికి		
సంవత్సరమునకు	24	0	0	20	0	0
ఆరుమాసములకు	12	0	0	10	0	0
మూడుమాసములకు	6	4	0	5	4	0
మాసమునకు	2	2	0	1	12	0

వారపత్రిక

వారపత్రికకు సంవత్సర చందా రు 4 10

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ చందా పంపబడదు

ఆంధ్రపత్రికా కార్యాలయము,
7, తంబుచెట్టివీధి, మదరాసు.

Printed and published by K. Nageswara Rao, Editor, Andhrapatrika Power Press, 6 & 7, Tambu Chetty Street, Madras.